www.ninadam.in
తెలుగు దినపత్రిక
# నినాదం
శనివారం 19- 7 - 2025 | సంపుటి : 21 | సంచిక : 304 | పేజీలు : 12 + 8 వెల : రూ. 7/-
నిఖార్సైన జర్నలిజం
Published from Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## ఛత్తీస్‌ఘడ్ మద్యం కుంభకోణం కేసు



### మాజీ సిఎం బఘేల్ నివాసలో ఇడి సోదాలు
సిఎం తనయుడు చైతన్య బఘేల్ అరెస్ట్

**రాయ్‌పుర్,(నినాదం):** ఛత్తీస్‌గఢ్‌లో మద్యం కుంభకోణం ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ కేసులో ఇడి దూకుడు పెంచింది. ఈ క్రమంలో మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నేత భూపేశ్ బఘేల్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈడీ గట్టి షాకిచ్చింది. మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఆయన కుమారుడు చైతన్య బఘేల్‌ను ఈడీ శుక్రవారం అరెస్టు చేసింది. ఉదయం బఘేల్ నివాసంలో సోదాలు నిర్వహించిన అధికారులు.. అనంతరం చైతన్యను కస్టడీలోకి తీసుకున్నారు. ఛత్తీస్‌గఢ్ మద్యం కుంభకోణం తో రాష్ట్ర ఖజానాకు భారీ నష్టం వాటిల్లిందనే ఆరోపణలు ఉన్నాయి. ఇందులో చైతన్య బఘేల్ పాత్ర ఉందని అభియోగాలు వచ్చాయి. దీనిపై కేసు నమోదు చేసిన ఈడీ.. మద్యం సిండికేట్‌కు రూ.రెండు వేల కోట్ల మేర లబ్ధి చేకూరిందని పేర్కొంది.

ఇండస్ట్రీలో మరో తీవ్ర విషాదం..
### నటుడు ఫిష్ వెంకట్ కన్నుమూత



**హైదరాబాద్, (నినాదం):** తెలుగు చిత్ర పరిశ్రమ లో మరో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. నటుడు ఫిష్ వెంకట్(53) కన్నుమూశారు. కిడ్నీ సంబంధిత వ్యాధితో హైదరాబాద్ చందానగర్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన.. పరిస్థితి విషమించి శుక్రవారం సాయంత్రం కన్నుమూశారు. ఆయన మరణవార్త తెలిసి ఇండస్ట్రీ ప్రముఖులు దిగ్భ్రాంతికి గురయ్యారు. ఫిష్ వెంకట్ కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తున్నారు. కాగా, ముషీరాబాద్ మార్కెట్‌లో చాపల వ్యాపారంతో ఫేమస్ అయిన ఫిష్ వెంకట్ అసలు పేరు మంగలంపల్లి వెంకటేష్. ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చి వందకు పైగా చిత్రాల్లో నటించారు. గబ్బర్ సింగ్, అత్తారింటికి దారేది, డీజే టిల్లు, దిల్, ఆది, ఢీ, కింగ్ వంటి హిట్ చిత్రాల్లో నటించి గుర్తింపు తెచ్చుకున్నారు.

ఉప్పాడ తీరప్రాంత కోతకు
### పరిష్కారం
కేంద్రం సానుకూలంగా ఉందని పవన్ ఆశాభావం





**కాకినాడ, (నినాదం):** కాకినాడ జిల్లా ఉప్పాడలో తీరప్రాంత కోత సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. దీని కోసం ఇప్పటికే కేంద్ర హోంశాఖకు సీఎం ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. రూ.323 కోట్లతో రక్షణ నిర్మాణాల విషయాన్ని ఎన్‌డీఆర్ఎఫ్ పరిశీలిస్తోంద న్నారు. కాకినాడ ప్రజల ఆకాంక్షలను కేంద్ర హోం మంత్రి అమిత్ షా గుర్తిస్తారని విశ్వసిస్తున్నా. ఏటా కోత వల్ల 12 మీటర్ల వరకు నష్టం వాటిల్లుతోంది. తీరప్రాంత గ్రామాలు, మత్స్యకారుల ఇళ్లు తీవ్రంగా ప్రభావితమయ్యాయని పవన్ పేర్కొన్నారు.

ఏపీ లిక్కర్ స్కామ్ కేసు..
### మిథున్‌రెడ్డికి భారీ ఊరట



ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి కి భారీ ఊరట లభించింది. ఆయన్ను అరెస్ట్ చేసేందుకు పర్మిషన్ ఇవ్వాలని సిట్ దాఖలు చేసిన పిటిషన్ ను ఏసీబీ కోర్టు విచారిం చింది. ఎంపి అరెస్టుకు అనుమతి ఇవ్వాలని కోరింది సిట్.

ఎంపీని అరెస్ట్ చేసేందుకు పర్మిషన్ ఇవ్వలేమని కోర్టు తేల్చి చెప్పింది. కోర్టు అరెస్ట్ వారెంట్ జారీ చేసేందుకు నిరాకరించడంతో మిథున్ రెడ్డికి ఊరట లభించినట్ల యింది. కాగా.. ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ మిథున్ రెడ్డి సుప్రీంకోర్టు ను ఆశ్రయించగా.. ఆ పిటిషన్ ను కోర్టు కొట్టివేసింది. ఇటు ఏపీ హైకోర్టు సైతం ఆయన బెయిల్ పిటిషన్ను రద్దు చేయడంతో ఇక అరెస్టే అనివార్యమనుకున్న తరుణంలో ఏసీబీ కోర్టుసిట్ పిటిషన్ను తిరస్కరిం చింది. దీంతో ఎంపీకి భారీ ఊరట లభించింది. ఇప్పటివరకూ ఆయన పరారీలో ఉన్నారని వార్తలు రాగా.. ఇప్పుడైనా దీనిపై స్పందిస్తారేమో చూడాలి.


### ఐఏఎస్ శ్రీలక్ష్మి పిటిషన్‌పై తీర్పు రిజర్వ్



ఓఎంసీ కేసులో ఐఏఎస్ శ్రీలక్ష్మి పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. సీబీఐ తో పాటు శ్రీలక్ష్మి తరపున కూడా వాదనలు ముగిశాయి. దీంతో తీర్పును ధర్మాసనం రిజర్వ్‌లో ఉంచింది. అయితే తీర్పు ఎలా ఉంటుందోనని శ్రీలక్ష్మి తరపు న్యాయవాదుల్లో ఉత్కంఠ నెలకొంది.

2

ఆగస్టు 15 నుంచి మహిళలకు
### ఉచిత బస్సు ప్రయాణం:
మంత్రి నారాయణ



అనంతపురం: ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ లన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నా మని ఏపీ పురపాలక శాఖమంత్రి నారాయణ తెలిపారు. అనంతపురంలో నిర్వహిం చిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం లో నారాయణ పాల్గొ న్నారు. "ఇచ్చిన మాట ప్రకారం ఏ ఒక్క హామీ నుంచి వెనక్కి తగ్గట్లేదు. సీఎం చంద్రబాబుకు ఉన్న అపార అనుభవంతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పిస్తున్నాం. రాష్ట్రాభివృద్ధి జరిగితేనే యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. గత వైకాపా ప్రభుత్వం చెత్తపై పన్ను వేసింది.. కానీ, చెత్త తొలగించలేదు. కూటమి ప్రభుత్వం రాగానే చెత్తపై పన్ను తొలగించాం" అని మంత్రి తెలిపారు.

### గోవా గవర్నర్‌గా నియామకం..
తెదేపాకు రాజీనామా చేస్తూ అశోక్ గజపతి భావోద్వేగం



విజయనగరం రూరల్, సింహాచలం : గోవా గవర్నర్‌గా నియమితులైన పూసపాటి అశోక్ గజపతి రాజు తెదేపా శాశ్వత సభ్యత్వానికి, పార్టీ పొలిట్ బ్యూరో పదవికి రాజీనామా చేశారు. తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకి, పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకి లేఖ పంపించారు.



పదేళ్లుగా మా బావను
### వెంటాడుతున్నారు
రాబర్ట్ వాద్రాపై కేసులో రాహుల్ విమర్శలు

గత పదేళ్లుగా కేంద్రం తన బావ రాబర్ట్ వాద్రాను మోడీ ప్రభుత్వం వెంటాడుతూనే ఉందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. రాజకీయ కక్షతో పెట్టిన ఈ కేసును ఎదుర్కొనేందుకు రాబర్ట్ వాద్రా కుటుంబానికి అండగా ఉంటానని రాహుల్ హామీ ఇచ్చారు.

02

భూముల కుంభకోణంలో
### లాలూకు చుక్కెదురు
విచారణ నిలిపివేయాలన్న పిటిషన్ కొట్టివేసిన సుప్రీం

భూములకు ఉద్యోగాల కుంభ కోణంలో బిహార్ మాజీ ముఖ్యమంత్రి, ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్ కు చుక్కెదురైంది. ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు శుక్రవారం కొట్టివేసింది.



02



### పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోకి మసూద్ అజార్?

పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో జైషే మహమ్మద్ ఉగ్ర సంస్థ చీఫ్ మసూద్ అజార్ కదలికలను ఇంటెలిజెన్స్ వర్గాలు గుర్తించాయి. అతడి అడ్డా అయిన బహవల్పూర్ నుంచి 1,000 కిలోమీటర్ల దూరంలోని గిల్గిత్ బల్టిస్థాన్ ప్రాంతంలో ఉన్నట్లు తెలుస్తోంది.

06

నిమిష ప్రియ కేసులో
### యెమెన్‌కు వెళతాం
అనుమతి ఇవ్వాలని సుప్రీంకు మొర
కేంద్రం వద్దకే వెళ్లాలని సుప్రీం సూచన



గ్లోబల్ వార్మింగ్ నేపథ్యంలో...
## గ్రీన్ హైడ్రోజన్‌కు పెరిగిన ప్రాధాన్యం
ఉత్పత్తి...స్టోరేజీ వంటి అంశాలపై పరిశోధనలు
గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు సూచనలు

Green Hydrogen


– అమరావతి,(నినాదం)

గ్లోబల్ వార్మింగ్ నేపథ్యంలో గ్రీన్ హైడ్రోజన్‌కు ప్రాధాన్యం పెరిగిందని, విద్యుత్ తయారీ సంస్థలు ఈ విషయంపై పరిశోధనలు చేయాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఏపీ ఇలాంటి పరిశోధనలు, ఆవిష్కరణలకు కేంద్ర బిందువు కావాలని చంద్రబాబు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కూడా గ్రీన్ హైడ్రోజన్ కు అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది.. 500 గిగావాట్ల హరిత విద్యుత్ తయారీ చేయాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ లక్ష్యంగా నిర్దేశిరచుకున్నారు.. నీతి అయోగ్ కూడా దీనిపై దృష్టి సారించింది.. ఎనర్జీ తయారీకి ఖర్చును ఎలా తగ్గించాలి అని ఆలోచిస్తున్నాం అని అన్నారు.

అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్‌లో సీఎం పాల్గొని ఎనర్జీ కంపెనీల ఎండీ, సీఈవోలతో ప్రత్యేకంగా సమావేశమ య్యారు. చంద్రబాబు మాట్లాడుతూ.. మీఆలోచనలు విన డానికి,ఆవిష్కరణలు తెలుసుకోవడానికే ఇక్కడకు వచ్చాను. విద్యుత్ సంస్కరణలు మొదట ప్రారంభించింది నేనే. సంస్కరణలు అమలు చేసిన కారంణంగా అప్పట్లో అధికారం కోల్పోయాం. తక్కువ ఖర్చుతో హరిత విద్యుత్ తయారీ, స్టోరేజీపై దృష్టి సారిం చాలి. ఏపీఇలాంటి పరిశోధనలు, ఆవిష్కరణలకు కేంద్రబిందువు కావాలని అభిలషించారు సంస్కర ణలు అమలు చేసిన కారణంగా నేను అప్పట్లో అధికారం కోల్పో యాను.. తక్కువ ఖర్చుతో హరిత విద్యుత్‌తయారీ,స్టోరేజీపై ప్రధానంగా దృష్టిపెట్టాలని సూచించారు. 2రోజులుపాటు మీరు ఇక్కడ ఉంటారు.. మన ప్రధాని కూడా 500 గిగావాట్ తో డౌన్ స్ట్రీమ్ ఇండస్ట్రీగ్రా గ్రీన్ ఎనర్జీపై కృషి చేస్తున్నారు.. ఏపీ హైడ్రోజన్ వ్యాలీగా మారాలని నిర్ణయించాం.. దానికి అవసరం అయినా టెక్నాలజీ మీరు తీసుకురావాలని సూచించారు. గ్లోబల్ వార్మింగ్ నేపథ్యంలో గ్రీన్ హైడ్రోజన్‌కు ప్రాధాన్యం పెరిగిం దని, విద్యుత్ తయారీ సంస్థలు దీనిపై పరిశోధనలు చేయాలని ముఖ్యమంత్రి అన్నారు. సమావే శంలో నీతి ఆయోగ్ సభ్యుడు సారస్వత్ కూడా పాల్గొన్నారు.

02



### భారీ ఎన్‌కౌంటర్
ఆరుగురు మావోలు మృతి
సామగ్రి స్వాధీనం

**ఛత్తీస్‌ఘడ్:** ఆపరేషన్ కగార్‌లో భాగంగా మరోసారి భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. శుక్రవారం ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం నారాయణ్‌పూర్ జిల్లాలో భద్రతా దళాలు, మావోయిస్టులకు మధ్య భీకర ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు మావోలు మృతిచెందారు. అబుజ్మడ్ అటవీ ప్రాంతంలో ఇవాళ మధ్యాహ్నం భద్రతా దళాలపై మావోయిస్టులు కాల్పులు జరిపారని సీనియర్ పోలీసు అధికారి ఒకరు చెప్పుకొచ్చారు. దీంతో ఇరువర్గాల మధ్య ఎదురుకాల్పులు జరిగినట్లు వెల్లడించారు. ఈ మేరకు ఆరుగురు మావోలు మృతిచెందారని, వారి నుంచి పెద్దమొత్తంలో ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

02

### ఒక్కో ఎమ్మెల్యేకు రూ.50 కోట్లు..
సీఎం సిద్ధూ కీలక నిర్ణయం



కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కీలక నిర్ణయం తీసుకున్నారు. అభివృద్ధి పనుల నిమిత్తం ఒక్కో ఎమ్మెల్యేకు రూ.50 కోట్ల గ్రాంట్ విడుదల చేసేందుకు ఆమోదం తెలిపారు. పార్టీలో అంతర్గతంగా జరిగిన సుదీర్ఘ చర్చల అనంతరం ఈ మొత్తాన్ని ఇచ్చేందుకు సీఎం అంగీకరించారు.

02

Cyber Crime

## సైబర్ క్రైమ్స్‌పై ఉక్కుపాదం
వచ్చే అసెంబ్లీలో చట్ట సవరణ బిల్లు
డిప్యూటీ స్పీకర్ కె. రఘురామకృష్ణ రాజు
చట్టాలకు మరింత పదను



**అమరావతి,(నినాదం):** సైబర్ క్రైమ్స్‌పై ఉక్కుపాదం మోపే విధంగా ప్రస్తుతం ఉన్న చట్టానికి మరింత పదును పెట్టే విధంగా వచ్చే శాసన సభా సమావేశాల్లో చట్ట సవరణ బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభ పిటిషన్ల కమిటీ అభిప్రాయ పడుతున్నట్లు ఆ కమిటీ చైర్మన్ మరియు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ- స్పీకర్ కె. రఘురామకృష్ణ రాజు తెలిపారు. పటిష్టమైన చట్ట రూపకల్పనకు హోం,ఐటిశాఖ కార్యదర్శులతో నేడు జరిగిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ పిటిషన్ల కమిటీ సమావేశంలో సమగ్రంగా చర్చించడం జరిగిదని ఆయన తెలిపారు. శుక్రవారం రాష్ట్ర శాసనసభ భవనంలోని తమ ఛాంబరులో కమిటీ సభ్యులు అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, విశాఖపట్నం ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, చిత్తూరు శాసన సభ్యులు గురజాల జగన్మోహన్‌తో కలసి ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడిచేశారు.

02



## జలవివాదాలపై విషం చిమ్ముతున్న బిఆర్ఎస్

**జనగామ, (నినాదం):** జలవివాదాలు పరిష్కరించాలని కేంద్రం చొరవ తీసుకుంటే బిఆర్ఎస్ విషం చిమ్ముతోందని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ జలవివాదంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఏపీ, తెలంగాణ జల వివాదం పరిష్కంచాలని ప్రయత్నిస్తే తప్పుపడుతున్నారని మండిపడ్డారు. నీటి విషయంలో రెండు రాష్ట్రాల ప్రయోజనాలు కాపాడతామని స్పష్టం చేశారు. ఈ సమస్యను జల వివాదం కమిటీ పరిష్కరిస్తుందని చెప్పుకొచ్చారు.

02

సమస్య పరిష్కారానికి కేంద్రం కట్టుబడి ఉంది
ఫోన్ ట్యాపింగ్‌తో జల్సాలు చేసిన కెసిఆర్
విరుచుకుపడ్డ కేంద్రమంత్రి బండి

### బిగ్ అలర్ట్..

**అమరావతి,(నినాదం):** రాష్ట్ర ప్రజలకు వాతావరణశాఖ బిగ్ అలర్ట్ ప్రకటించింది. 3రోజులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీచేశారు. రాష్ట్రంలో 3రోజులపాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. ఈరోజు చాలా ప్రాంతాల్లోనూ వర్షం కురిపింది. మోస్తరు నుంచి మొదలైన వర్షం కొద్దిసేపటికే దంచికొట్టింది. సీమ జిల్లాలతో పాటు శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం, మన్యం, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరులోనూ శనివారం సైతం వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు. విశాఖ, అనకాపల్లి, కాకినాడ, ఏలూరు, కృష్ణా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారి ప్రఖర్ జైన్ పేర్కొన్నారు.


3రోజులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు

## ఉమ్మడి ఎపికన్నా.. కెసిఆర్ హయాంలోనే దోపిడీ
పాలమూరు ప్రాజెక్టులను పండబెట్టిన ఘనుడు

అక్కున చేర్చుకుని ఎంపిగా గెలిపిస్తే మోసం చేసిండు
కెసిఆర్ మోసపూరిత విధానాల వల్లనే పాలమూరు వెనకబాటు
శ్రీశైలం నిర్వాసితులను పట్టించుకోకుండా నిర్లక్ష్యం
కాళేశ్వరం మూడేళ్లకే కూలడం నిర్లక్ష్యం కాదా
యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన
కెసిఆర్పదేళ్ల పాలనపై ఘాటు విమర్శలు చేసిన సిఎం రేవంత్



**కొల్లాపూర్, (నినాదం):** తెలంగాణలోని ప్రాజెక్టులకు ఉమ్మడి రాష్ట్రంలో కంటే కేసీఆర్ సీఎం అయ్యాక ఎక్కువ అన్యాయం జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు. పాలమూరు ప్రజలు ఆయన్ను అక్కున చేర్చుకుని ఎంపీగా గెలిపిస్తే ఈ ప్రాంతానికి ద్రోహం చేశారని మండిపడ్డారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం జటప్రోలులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అత్యంత వెనుకబడిన కొల్లాపూర్ ప్రాంతానికి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు.

02

ఒక్క కేసులోనూ
### ఆధారం లేదు
లేనిపోని ఆరోపణలతో డైవర్షన్ పాలిటిక్స్
సిఎం రేవంత్‌పై కెటిఆర్ మరోమారు విమర్శలు



**ఖమ్మం,(నినాదం):** తనపై టన్నుల కొద్దీ కేసులు పెట్టారని.. చివ రికి గుండు సూదంత ఆధారం చూపలేదని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ఖమ్మం లో ఏర్పాటు-చేసిన మీడియా సమావేశంలో ఆయన పార్టీ నేతలతో కలిసి మాట్లాడారు. ధైర్యం ఉంటే ఏం ఆధారాలు ఉన్నాయో బయట పెట్టాలని డిమాండ్ చేశారు. దుబాయ్‌లో ఎవరో చనిపోతే నాకేం సంబంధం. దురలవాట్లకు ప్రజలు దూరంగా ఉండాలి. నేను జీవితంలో ఏనాడూ సిగరెట్ కూడా తాగలేదు. సీఎం రేవంత్‌రెడ్డి నాపై ఎన్నో ఆరోపణలు చేశారు.

02

# సైబర్ క్రైమ్స్‌పై ఉక్కుపాదం

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుచున్న సైబర్ క్రైమ్స్ నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇప్పటికే పలు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, వారి ఆదేశాల మేరకు ఈ అంశంపై ఆంధ్రప్రదేశ్ శాసనసభ పిటిషన్ల కమిటీ కూడా ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. బెట్టింగ్ యాప్స్, లోన్ యాప్స్ వల్ల రాష్ట్రంలోని ఎంతోమంది అమాయకులు మోసపోతున్నారని, వీటికి సంబంధించి కేవలం 4శాతం కేసులు మాత్రమే రికవరీ అవ్వడం అయ్యని, మొత్తం రూ.960 కోట్లు- మేర మోసం జరిగిందని, ఇందులో రూ.300 కోట్ల వరకూ రికవరీ చేయడం జరిగిందని గత ఏడాది నివేదికలు వెల్లడిచేస్తున్నట్లు- ఆయన తెలిపారు. ఈ లెక్కన ఏడాది దాదాపు రూ.30 వేల కోట్ల వరకూ సైబర్ క్రైమ్ మోసాలు జరుగుచున్నట్లు- ఆయన తెలిపారు. మోస పూరిత యాప్స్‌ను రూపొందించే వారిపై సిస్టమ్స్‌లోవాటినిలోడ్ చేసేవారిపై కేసులు పెట్టే అవకాశం ప్రస్తుతం ఉన్న చట్టం ప్రకారం లేదని, అయితే ఆ చట్టానికి సవరణ చేయడం ద్వారా గ్రాస్‌రూట్ లెవిల్‌లో క్రైమ్ సిండికేట్ మొత్తాన్ని నియంత్రించే విధంగా నూతన చట్టాన్ని తీసుకురానున్నామన్నారు. ఇందుకు సంబంధించి సమగ్రమైన నివేదికను తమ కమిటీ- త్వరలో శాసన సభ స్పీకర్ కు నివేదించనున్నట్లు- ఆయన తెలిపారు. డిజిటల్ అరెస్టు చేసేనట్లు మోసపూరితమైన కాల్స్, సందేశాలు రావడం వల్ల ఎంతో మంది అమాయకులు భయభ్రాంతులకు గురై ఆత్మహత్యలు కూడా చేసుకుంటున్న సంఘటనలు సమాజంలో చోటు చేసుకుంటున్నాయన్నారు. అసలు డిజిటల్ అరెస్టు అనే విధానమే లేదని, ఇటువంటి మోసపూరితమైన కాల్స్, సందేశాలకు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదన్నారు. ఇటు- వంటి మోసాలకు సంబంధించిన సమాచారాన్ని 1930 కు వెంటనే ఫిర్యాదు చేసిన-ట్లైతే తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. 40 మంది ఆపరేటర్లు మూడు షిఫ్టుల్లో పనిచేసే విధంగా సి.ఐ.డి. శాఖ కాల్ సెంటర్‌ను నిర్వహించడం జరుగుచున్నదని ఆయన తెలిపారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సినీ ప్రముఖులతో పలు మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేయించే అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లనున్నామని, ఏడాది కాలంలో ఈ సైబర్ -క్రై-మ్స్ ను పూర్తి గా అరికట్టే విధంగా పటిష్టమైన చర్యలు తీసుకోవాలనేది తమ కమిటీ- యొక్క ప్రధాన ఉద్దేశమని ఆయన తెలిపారు. వాట్సాప్ గవర్నెన్సు కూడా ఎంతో పారదర్శకంగా పనిచేస్తున్నదని, లక్ష్యానికి మించి దాదాపు 10 లక్షల ట్రాన్సాక్షన్స్ ఈ వాట్సాప్ గవర్నెన్సు ద్వారా జరిగాయని, ఈ ఎ-లాట్ ఫార్మ్ ద్వారా కూడా సైబర్ -క్రై-మ్ నేరాల నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపడతామని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ పిటిషన్ల కమిటీ- సభ్యులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యంగా నాలుగు రకాలైన సైబర్ క్రైమ్స్ ద్వారా ప్రజలను మోసగించడం జరుగుచున్నదన్నారు. తక్కువ వడ్డీ బుుణాల యాప్స్, బెట్టింగ్ యాప్స్, కాల్ సెంటర్ల ద్వారా పోర్న్ వీడియోలు, లింకులు పంపించడం మరియు బ్యాంక్ ఓటీపీలను అడగడం ద్వారా సైబర్ మోసాలు జరుగుచున్నాయన్నారు. ఇటువంటి నేరాలను నియంత్రించేందుకు ప్రభుత్వం తన వంతు కృషి చేస్తున్నదని, అయితే ప్రజలు కూడా వీటి పట్ల ఎంతో అప్రమత్తంగా ఉంటూ సైబర్ నేరస్తుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. అంతకు ముందుకు శాసన సభ కమిటీ హాల్లో చైర్మన్ మరియు ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ-స్పీకర్ కె. రఘు రామకృష్ణ రాజు అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ పిటిషన్ల కమిటీ- సమావేశంలో శాసన సభ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవర, డిప్యూటీ సెక్రటరీ కె.రాజ కుమార్, కమిటీ సభ్యులు శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ, పల్లా శ్రీనివాసరావు, పి విష్ణు కుమార్ రాజు, గురజాల జగన్మోహన్, హోం శాఖ ప్రిన్సిఫల్ సెక్రటరీ కుమార్ విశ్వజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఛత్తీస్‌ఘఢ్ మద్యం కుంభకోణం కేసు

### మాజీ సిఎం బఘేల్ నివాసలో ఇడి సోదాలు

**సిఎం తనయుడు చైతన్య బఘేల్ అరెస్ట్**

**రాయ్‌పూర్,(నినాదం):** ఛత్తీస్‌గఢ్‌లో మద్యం కుంభకోణం ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ కేసులో ఇడి దూకుడు పెంచింది. ఈ క్రమంలో మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నేత భూపేశ్ బఘేల్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈడీ గట్టి షాకిచ్చింది. మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఆయన కుమారుడు చైతన్య బఘేల్‌ను ఈడీ శుక్రవారం అరెస్టు చేసింది. ఉదయం బఘేల్ నివాసంలో సోదాలు నిర్వహించిన అధికారులు.. అనంతరం చైతన్యను కస్టడీలోకి తీసుకున్నారు. ఛత్తీస్‌గఢ్ మద్యం కుంభకోణంతో రాష్ట్ర ఖజానాకు భారీ నష్టం వాటిల్లిందని ఆరోపణలు ఉన్నాయి. ఇందులో చైతన్య బఘేల్ పాత్ర ఉందని అభియోగాలు వచ్చాయి. దీనిపై కేసు నమోదు చేసిన ఈడీ.. మద్యం సిండికేట్‌కు రూ.రెండు వేల కోట్ల మేర లబ్ధి చేకూరిందని పేర్కొంది. ఈ కేసుకు సంబంధించి గతంలో బఘేల్ నివాసంలో సోదాలు నిర్వహించిన దర్యాప్తు సంస్థ.. శుక్రవారం మరోసారి తనిఖీలు చేపట్టింది. ఈ ఉదయం దుర్గ్ జిల్లాలోని భిలాయ్ ప్రాంతంలో గల బఘేల్ నివాసానికి ఈడీ అధికారులు చేరుకున్నారు. కేసుకు సంబంధించి కొత్త ఆధారాలు లభించడంతో మాజీ సీఎం నివాసంలో సోదాలు చేపట్టారు. అయితే, ఈ సమయంలో చైతన్య బఘేల్ అధికారులకు సహకరించకపోవడంతో ఆయనను అరెస్టు చేసినట్లు ఈడీ అధికారులు వెల్లడించారు. శుక్రవారం ఉదయం నుంచి బఘేల్ నివాసం వద్ద పెద్దఎత్తున పోలీసులను మోహరించారు. పార్టీ కార్యకర్తలు భారీగా చేరుకొని ఈడీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాగా.. పుట్టిన రోజు నాడే చైతన్యను ఈడీ అధికారులు అరెస్టు చేయడం గమనార్హం. దీనిపై ఆయన తండ్రి భూపేశ్ స్పందించారు. 'రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలకు నేడు చివరి రోజు. అదానీ సంస్థ కోసంచెట్లు కూలుస్తున్న అంశాన్ని నేను లేవనెత్తాను. వెంటనే మా ఇంటికి ఈడీని పంపించారు. కుమారుడి పుట్టిన రోజున మంచి బహుమతి ఇచ్చారని మాజీ సీఎం మండిపడ్డారు.

## భూముల కుంభకోణంలో లాలూకు చుక్కెదురు

**విచారణ నిలిపివేయాలన్న పిటిషన్ కొట్టివేసిన సుప్రీం**

**న్యూఢిల్లీ,(నినాదం):** భూములకు ఉద్యోగాల కుంభకోణం కేసులో బీహార్ మాజీ ముఖ్యమంత్రి, ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్ కు చుక్కెదురైంది. ఈకేసులో ట్రయల్ కోర్టు విచారణను నిలిపివేసేలా ఢిల్లీ హైకోర్టుకు ఆదేశాలివ్వాలని ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీం కోర్టు శుక్రవారం కొట్టివేసింది. ఈ కేసులో జోక్యం చేసుకునేందుకు నిరాకరించింది. దీంతో ఈ కేసు విచారణ యథాతథంగా కొనసాగనుంది. ఇండియన్ రైల్వేస్ వెస్ట్ సెంట్రల్ జోన్ జబల్‌పూర్ (గ్రూప్-డి నియామకాల్లో అవకతవకలకు సంబంధించిన కేసు ఇది. 2004-2009 మధ్య లాలూ ప్రసాద్ రైల్వేశాఖ మంత్రిగా ఉన్నారు. ఉద్యోగాలకు ప్రతిగా అభ్యర్థుల లాలూ కుటుంబసభ్యులు, సన్నిహితులకు భూములు బదలాయించారని ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీలు ఆరోపణ ఉంది. ఈ క్రమంలో సీబీఐ దాఖలు చేసిన ఎఫ్‌ఐఆర్‌ను కొట్టివేయాల్సిందిగా లాలూ ప్రసాద్ అత్యున్నత న్యాయస్థానాన్ని కోరారు. అయితే అత్యున్నత న్యాయస్థానం ఇందుకు నిరాకరించింది. విచారణను తదుపరి పూర్తి చేయాల్సిందిగా ఢిల్లీ హైకోర్టును న్యాయమూర్తులు ఎంఎం సుంద్రేష్, ఎన్.కోటీశ్వర్‌సింగ్‌తో కూడిన సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. హైకోర్టు ముందు జరుగుతున్న విచారణలో జోక్యం చేసుకోబోమని పిటిషనర్‌కు స్పష్టం చేసింది. ప్రస్తుతానికి విచారణ కోర్టుకు లాలూ ప్రసాద్ వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇచ్చింది. దీనికి ముందు, ఈ కేసులో ప్రత్యేక కోర్టు ముందున్న విచారణపై స్టే ఇవ్వడంతో మే 29న ఢిల్లీ హైకోర్టు నిరాకరించింది. తదుపరి విచారణను ఆగస్టు 12కు వాయిదా వేసింది.

## ఎస్సి,ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్ల వ్యవహారం

**రూల్ ఆఫ్ రిజర్వేషన్లపై మంత్రుల కమిటీ సమావేశం**

**అమరావతి:** ఎస్సి,ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పై మంత్రుల కమిటీ సమావేశమైంది. శుక్రవారం నాడు వెలగపూడి సచివాలయంలో మంత్రులు డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, గుమ్మడి సంధ్యారాణి, నాదెండ్ల మనోహర్, అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్ యాదవ్, పలువురు ఉన్నతాధికారులు సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇతర రాష్ట్రాల్లో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు తీరు, పలు కేసుల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పై న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పులపైనా సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఈ అంశంపై మరోసారి సమావేశం కావాలని మంత్రుల కమిటీ- నిర్ణయించింది. ఈ అంశంపై మరింత అధ్యయనం చేసి ఎవరికి ఇబ్బందులు లేకుండా నిర్ణయం తీసుకుంటామని మంత్రుల కమిటీ తెలిపింది.

## ఐఏఎస్ శ్రీలక్ష్మిపిటిషన్‌పై తీర్పు రిజర్వ్

కాగా ఓఎంసీ కేసులో శ్రీలక్ష్మిపై ఆరోపణలు ఉన్నాయి. దీంతో ఆమెపై సీబీఐ కేసు నమోదు చేసింది. ఓఎంసీకి లీజు కేటాయించేలా శ్రీలక్ష్మి చర్యలు తీసుకున్నారని సీబీఐ తరఫు పీపీ శ్రీనివాస్ కపాడియా వాదనలు వినిపించారు. పలు దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నా ఓఎంసీకి లీజు వచ్చేలా శ్రీలక్ష్మి చూశారని, అందుకు సంబంధించిన ఆధారాలున్నాయని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ రోజు ఇరు వర్గాల వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది.

## టిడిపి ఎంపిలతో చంద్రబాబు సమీక్ష


**పార్లమెంట్‌లో సమావేశాలపై దిశానిర్దేశం**



**అమరావతి,(నినాదం):** రాష్ట్రానికి రావాల్సిన నిధులపై పార్లమెంటులో పోరాటం చేయాలని, అలాగే రాష్ట్రప్రయోజనాలకు సంబంధించి ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఎంపిలకు చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. ఈ నెల 21 నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభకానున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రయోజనాల కోసం అనుసరించాల్సిన వ్యూహంపై ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో టీడీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం నిర్వహించారు. రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, పెండింగ్ ప్రాజెక్టుల పరిష్కారం వంటి అంశాలపై చర్చించారు. 9 ప్రధాన అంశాలు అజెండాగా పార్లమెంటరీ పార్టీ సమావేశం నిర్వహించారు. వివిధ కేంద్ర పథకాల ద్వారా రావాల మంజూరులో జాప్యం, మహిళా ప్రజా ప్రతినిధులపై సోషల్ మీడియాలో వికృత అసభ్య ప్రచారం వంటి అంశాలపై చర్చించారు. సమావేశం అనంతరం టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు మీడియాతో మాట్లాడుతూ.. కూటమి పాలనలో అమరావతికి రూ.15 వేల కోట్ల నిధులు తెచ్చుకున్నామని అన్నారు. అమరావతి సింగిల్ విండోగా ప్రపంచించబోతున్నాం. ఎమర్జెన్సీ పాలనకు 50 ఏళ్ల పూర్తయిన సందర్భంగా దానిపై చర్చిస్తాం. క్వాంటం వ్యాలీపై చర్చిస్తాం. భారత్ గౌరవ్ రైళ్లు, ఏరోస్పేస్ పాలసీపై పార్లమెంట్‌లో చర్చిస్తాం. పెండింగ్ ప్రాజెక్టుల గురించి కేంద్రం దృష్టికి తీసుకెళ్తాం. ప్రాజెక్టులు త్వరగా పూర్తి చేయాలని కోరతామని అన్నారు.

## రప్పా రప్పా నరుకుతామన్న

### జగన్‌ను ప్రజలంతా ఛీకొట్టాలి: మంత్రి అనిత



**పెదకూరపాడు:** అధికారంలోకి వస్తే 'రప్పా రప్పా' నరుకుతామని చెబుతున్న జగన్‌ను ప్రజలు ఛీ కొట్టాలని హోం మంత్రి అనిత పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం, అభివృద్ధిని చూసి ఓర్వలేక హింసా రాజకీయాలు చేయాలని జగన్ బరితెగించి మాట్లాడుతున్నారు. పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గం కంభంపాడులో నిర్వహించిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్‌తో కలిసి అనిత పాల్గొన్నారు. కంభంపాడులో రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం నూతనంగా నిర్మించిన కంభంపాడు- జలాలపురం రహదారిని ప్రారంభించారు.

## గోవా గవర్నర్‌గా నియామకం..

విజయనగరం రూరల్, సింహాచలం : గోవా గవర్నర్‌గా నియమితులైన పూసపాటి అశోక్ గజపతి రాజు తెదేపా శాశ్వత సభ్యత్వానికి, పార్టీ పోలిట్ బ్యూరో పదవికి రాజీనామా చేశారు. తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకి, పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకి లేఖ పంపించారు. కుటుంబ సమేతంగా సింహాచలం అప్పన్నస్వామిని దర్శించుకున్న అనంతరం ఆలయ ప్రాంగణంలో రాజీనామా పత్రాలపై అశోక్ గజపతిరాజు సంతకాలు చేశారు. తన రాజీనామాను ఆమోదించాలని తెదేపా అధినేత చంద్రబాబును కోరారు. తెదేపా సభ్యుడిగా, నాయకుడిగా ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించిన చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. రాజీనామా పత్రాలపై సంతకాలు చేసిన సందర్భంగా అశోక్‌గజపతిరాజు మీడియాతో మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు. 1978లో తొలిసారి శాసనసభ్యుడిగా ఎన్నికైనప్పుడు అప్పన్నస్వామిని దర్శించుకున్నా అనంతరం అసెంబ్లీకి వెళ్లినట్లు ఆయన గుర్తు చేసుకున్నారు. గవర్నర్‌గా ఎంపికైన నేపథ్యంలో స్వామి దర్శనం అనంతరం పదవి చేపట్టనున్నట్లు తెలిపారు. తాను సుదీర్ఘకాలం కొనసాగిన పార్టీకి రాజీనామా చేయడం బాధాకరంగా ఉందని భావోద్వేగానికి గురై కన్నీరు పెట్టుకున్నారు. పసుపు రంగు పవిత్రతకు ప్రతిరూపమని ఆ పవిత్రతను కాపాడాలని పేర్కొన్నారు. రాజీనామా పత్రం ఇప్పటికే పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుకు ఫోన్‌లో మాట్లాడి ఆమోదం తీసుకున్నట్లు అశోక్ గజపతిరాజు తెలిపారు.

## జలవివాదాలపై విషం చిమ్ముతున్న బిఆర్ఎస్

### సమస్య పరిష్కారానికి కేంద్రం కట్టుబడి ఉంది

**ఫోన్ ట్యాపింగ్‌తో జల్సాలు చేసిన కెసిఆర్: కేంద్రమంత్రి బండి**

**జనగామ,(నినాదం):** జలవివాదాలు పరిష్కరించాలని కేంద్రం చొరవ తీసుకుంటే బిఆర్ఎస్ విషం చిమ్ముతోందని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ జలవివాదంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఏపీ, తెలంగాణ జల వివాదం పరిష్కంచాలని ప్రయత్నిస్తే తప్పుపడుతున్నారని మండిపడ్డారు. నీటి విషయంలో రెండు రాష్ట్రాల ప్రయోజనాలు కాపాడతామని స్పష్టం చేశారు. ఈసమస్యను జలవివాదం కమిటీ పరిష్కరిస్తుందని చెప్పుకొచ్చారు. నీటికి సంబంధించి తెలంగాణకు అన్యాయం జరగనివ్వ మని వెల్లడించారు. బీఆర్ఎస్ వాళ్లు మళ్లీ తెలంగాణ వాదాన్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. అప్పుడు కిషన్ రెడ్డి ఫోన్ ట్యాప్ చేశారని.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నట్లు- అనుమానం వస్తోందని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్‌తో కేసీఆర్ జల్సాలు చేశారని విరుచుకుపడ్డారు బండి సంజయ్. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటే అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో ఏ గ్రామానికైనా వస్తాం చర్చిద్దామా అంటూ బండి సవాల్ విసిరారు.

## ఉమ్మడి ఎపికన్నా.. కెసిఆర్ హయాంలోనే దోపిడీ

కేసీఆర్ మోసపూరిత పాలన వల్లే పాలమూరు ప్రాంతం వెనుకబడింది. 98వ జీవోలో నిర్వాసితుల సమస్యను ఆయన పట్టించుకోలేదు. శ్రీశైలం ప్రాజెక్టు కారణంగా ఇళ్లు కోల్పోయిన ప్రజలకు సాయం చేస్తానని చెప్పి మోసం చేశాడని అన్నారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చుతామని హామీ ఇచ్చి, దానిని కూడా విస్మరించారని ఆరోపించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై కేసీఆర్ సరైన చర్యలు తీసుకోలేదని, 2019లో కాళేశ్వరం నిర్మించి 2023లో కూలిపోవడం ఆయన నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. జూరాల రిపేర్లను పట్టించుకోకపోవడాన్ని కూడా విమర్శించారు. పాలమూరులోని దళిత, ఆదివాసీ పిల్లల విద్య కోసం యంగ్ ఇండియా స్కూల్‌ను నిర్మిస్తున్నాం. ఈ ప్రాంత అభివృద్ధి మా ప్రాధాన్యం అని సిఎం అన్నారు. కాంగ్రెస్ 14 సీట్లు గెలిచి ఉంటే మరిన్ని మంత్రిత్వ స్థానాలు వచ్చేవని చెప్పారు. కేసీఆర్ పాలనలో పాలమూరుకు అన్యాయం జరిగిందని ఆయన మరోసారి స్పష్టం చేశారు. 20 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే పాలమూరు పచ్చబడేది, కానీ ఆయన 10 ఏళ్లు అధికారంలో ఉండి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. పాలమూరు బిడ్డలు కేసీఆర్‌ను అక్కున చేర్చుకుని పార్లమెంట్‌కు పంపారు. సీఎం అయిన తర్వాత ఈ గడ్డకు ఆయన చేసిందేమిటి.. శ్రీశైలం ప్రాజెక్టు ముంపు గ్రామాల నిర్వాసితులకు ఎందుకు న్యాయం చేయలేదు. జీవో 98 ద్వారా ఇవ్వాల్సిన పరిహారం ఎందుకు ఇవ్వలేదు. వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేర్పిస్తామని చెప్పి కేసీఆర్ ఎందుకు మాట తప్పారు. అలంపూర్, అచ్చంపేట, కొల్లాపూర్ ప్రాంతాల్లో ఉన్న ఈ వర్గాలకు ఎందుకు న్యాయం చేయలేదు. కరీంనగర్ నుంచి పారిపోయి పాలమూరు వస్తే అండగా నిలబడ్డాం. పదేళ్ల పాలనలో ఈ ప్రాంతానికి సున్నం పెట్టింది మీరు కాదా? ఇప్పుడు దుఃఖం వస్తోందని కేసీఆర్ అంటున్నారు. మాదిగల పిల్లలకు వైద్య విద్య సీట్లు- వస్తుంటే దుఃఖం వస్తోందా? పాలమూరు బిడ్డ 20 ఏళ్లు సీఎంగా ఉండాలని ఈ జిల్లా కంకణం కట్టుకున్నందుకు దుఃఖమొచ్చిందా? పాలమూరు వాసులు చేపలు పట్టుకోవాలి.. చెప్పులు కుట్టుకోవాలా? మీ పిల్లలు రాజ్యాలు ఏలాలా? పాలమూరు పచ్చగా మారుతుంటే ఎందుకంత విషం చిమ్ముతున్నావు? ఈ జిల్లా అంటే ఎందుకింత చిన్నచూపు? కేసీఆర్‌కి మద్దతిస్తున్న ఆ పార్టీ జిల్లా నేతలు శ్రీనివాస్‌గౌడ్, నిరంజన్‌రెడ్డికి సిగ్గుండాలి. భారత రాష్ట్ర సమితి పదేళ్ల పాలనలో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ఎందుకు పూర్తిచేయలేదు? కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా, కోయిల్‌సాగర్, జూరాల ప్రాజెక్టుల పరిస్థితి ఏమైంది? ఒక్క కాళేశ్వరం కోసం రూ.లక్ష కోట్లు- ఖర్చు చేశారు. 2019లో కడితే.. 2023లో అది కూలింది. చిన్నగుడిసె వేసుకునేవాడు అయినా పదేళ్లు ఉండేట్లు నిర్మించుకుంటాడని అంటూ ఘాటు విమర్శలుచేశారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణకు ఎన్ని వందలకోట్లు ఖర్చు అయినా.. ఈ ఏడాది డిసెంబర్ 9లోపు నిర్వాసితులకు నష్టపరిహారం ఇచ్చి భూమి సేకరిస్తాం. రానున్న రెండేళ్లలో ఆ ప్రాజెక్టులు పూర్తిచేయాలని నిర్ణయించాం అని రేవంత్‌రెడ్డి అన్నారు.

## పదేళ్లుగా మా బావను వెంటాడుతున్నారు

**న్యూఢిల్లీ,(నినాదం):** :గత పదేళ్లుగా ఈ కేంద్ర ప్రభుత్వం తన బావ రాబర్ట్ వాద్రాను మోడీ ప్రభుత్వం వెంటాడుతూనే ఉందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. దురుద్దేశంతో, రాజకీయ కక్షతో పెట్టిన ఈ కేసును ఎదుర్కొనేందుకు రాబర్ట్ వాద్రా, ప్రియాంకల కుటుంబానికి తాను అండగా ఉంటానని రాహుల్ హామీ ఇచ్చారు. ఈసందర్భంగా వీటిని తట్టుకునే ధైర్యం వారందరికీ ఉందని, నిజం ఎప్పటికైనా బయటపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఓ భూ ఒప్పందానికి సంబంధించి అక్రమాలకు పాల్పడిన కేసులో రాబర్ట్ వాద్రా పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఛార్జిషీటు దాఖలు చేసింది. తెలిసిందే. దీనిపైనే శుక్రవారం రాహుల్ ఎక్స్ వేదికగా స్పందించారు. గత పదేళ్లుగా ఈ ప్రభుత్వం తన బావను వెంటాడుతూనే ఉందని రాహుల్ మండిపడ్డారు. ఈ తాజా ఛార్జిషీటు కూడా ఆ కోవకు చెందినదేనని విమర్శించారు. హరియాణాలోని శికోహ్‌పుర్‌లో భూ ఒప్పందానికి సంబంధించి అక్రమాలకు పాల్పడినట్లు రాబర్ట్ వాద్రాపై ఆరోపణలు ఉన్నాయి. దీనిపై ఈడీ ఇప్పటికే పలుమార్లు ఆయనను విచారించింది. ఈ క్రమంలో గురువారం ఆయనపై అభియోగ పత్రాన్ని దాఖలు చేసింది. వాద్రా సంస్థ స్కైలైట్ హాస్పిటాలిటీ- ప్రైవేట్ లిమిటెడ్, ఆయనతో సంబంధం ఉన్న సత్యానంద్ యాజీ, కేవల్ సింగ్‌లను, వారి సంస్థ ఓంకారేశ్వర్ ప్రాపర్టీస్ సహా మొత్తం 11 సంస్థల పేర్లను ఛార్జిషీట్‌లో ఈడీ చేర్చింది. వాద్రాకు చెందిన రూ.37.64 కోట్ల విలువైన 43 స్థిరాస్తులను దర్యాప్తు సంస్థ జప్తు చేసినట్లు- సంబంధిత వర్గాలు తెలిపాయి.ఇక, ఈడీ ప్రకారం.. వాద్రా కంపెనీ 2008 ఫిబ్రవరిలో శికోహ్‌పూర్‌లో 3.5 ఎకరాల స్థలాన్ని ఓంకారేశ్వర్ ప్రాపర్టీ నుంచి కొనుగోలు చేసింది. దీని విలువ రూ.7.5 కోట్లుగా పేర్కొంది. నాలుగేళ్ల తర్వాత వాద్రా కంపెనీ ఆ భూమిని రియల్ ఎస్టేట్ సంస్థ అయిన డీఎల్‌ఎఫ్‌కు రూ.58 కోట్లకు విక్రయించింది. ఈ లావాదేవీలపై మనీలాండరింగ్ ఆరోపణలొచ్చాయి. ఈ నేపథ్యంలో 2018లో వాద్రా పేరును ఈడీ ఎఫ్‌ఐఆర్‌లో చేర్చింది. ఆయనతో పాటు- నాటి హరియాణా ముఖ్యమంత్రి భూపిందర్ సింగ్ హుడా, రియల్ ఎస్టేట్ సంస్థ డీఎల్‌ఎఫ్, ఓ ప్రాపర్టీ డీలర్ పేరును ప్రస్తావించింది.

## హై స్కూల్ హెచ్‌ఎంను సత్కరించిన మంత్రి నారా లోకేష్

**కృష్ణా, (నినాదం):** కృష్ణా జిల్లాలోని పెనమలూరు హైస్కూల్ హెచ్‌ఎం దుర్గాభవానిని మంత్రి నారా లోకేష్ శుక్రవారం సత్కరించారు. షైనింగ్ టీచర్ పేరుతో ఆమెను గౌరవంగా సత్కరించినట్లు మంత్రి తెలిపారు. ఒక స్కూల్ కి ప్రధాన ఉపాధ్యాయురాలిగా అద్భుతమైన పనితీరుతో అందరికీ ఆదర్శంగా నిలిచారని మంత్రి ప్రశ్నంసించారు. దుర్గా భవానికి వృత్తిపట్ల ఉన్న నిబద్ధతతో విద్యార్థుల్ని ఉన్నతంగా తీర్చిదిద్దారని కొనియాడారు. ఆమెలాంటి హెచ్‌ఎంలు ఉంటే ప్రభుత్వ బడుల్లో అడ్మిషన్స్ క్లోజ్ అనే బోర్డులు వస్తాయని ఆశించారు. అలాంటి రోజు వచ్చినపుడు ప్రభుత్వ స్కూల్స్ లోనూ మంచి విద్య అందుతోందన్న విషయాన్ని తల్లిదండ్రులు నమ్ముతారన్నారు.

## ఒక్కో ఎమ్మెల్యేకు రూ.50 కోట్లు..

కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కీలక నిర్ణయం తీసుకున్నారు. అభివృద్ధి పనుల నిమిత్తం ఒక్కో ఎమ్మెల్యేకు రూ.50 కోట్ల గ్రాంట్ విడుదల చేసేందుకు ఆమోదం తెలిపారు. పార్టీలో అంతర్గతంగా జరిగిన సుదీర్ఘ చర్చల అనంతరం ఈ మొత్తాన్ని ఇచ్చేందుకు సీఎం అంగీకరించారు.తమ నియోజవర్గాల్లో అభివృద్ధి పనుల కోసం నిధులు సరిపోవడం లేదని కర్ణాటక పార్టీ ఇంఛార్జి రణదీప్ సూర్జేవాలా వద్ద ఇటీవల ఎమ్మెల్యేలు మొరపెట్టుకున్నారు. బెంగళూరులోని పార్టీ ఆఫీస్‌లో విడివిడిగా ఒక్కో ఎమ్మెల్యే ఆయనతో మాట్లాడారు. నిధుల జాప్యంతో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో కీలకమైన ప్రాజెక్టులు కుంటుపడుతున్నాయని చెప్పారు. ఈ విషయాన్ని సూర్జేవాలా సీఎం, డిప్యూటీ సీఎం డికే శివకుమార్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. దీనిపై అంతర్గతంగా జరిగిన చర్చ అనంతరం.. చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న కేటాయింపుల విడుదలకు ముఖ్యమంత్రి అంగీకరించారు. దీంతో ప్రతి ఎమ్మెల్యే రూ.50 కోట్ల గ్రాంట్‌ను పొందనున్నారు.10 ఏళ్లుగా ఈ ప్రభుత్వం మా బావను వెంటాడుతోంది: రాహుల్ గాంధీ ఇదిలా ఉంటే.. నిధుల విడుదలలో జాప్యంపై ఎమ్మెల్యేల్లో కొద్దికాలంగా తీవ్ర అసహనం నెలకొంది. ఈ విషయమై గత నెల కాగ్వాడ్ ఎమ్మెల్యే రాజు కగే.. సొంత ప్రభుత్వంపై బహిరంగంగా అసహనం వ్యక్తంచేశారు. రాష్ట్రంలో అభివృద్ధి పనులు ముందుకు సాగడంలేదని, ఈ వైఫల్యంపై తాను నిరాశ చెందానని విమర్శలు చేశారు. అలాగే రాజీనామాకు సిద్ధపడ్డారు. ఈ క్రమంలోనే తాజా నిర్ణయం వెలువడింది.ఇదిలా ఉంటే.. కొద్దిరోజులుగా కర్ణాటక రాజకీయాలు చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు ఉంటుందని ప్రచారం జరుగుతుండటం, అగ్రనాయకులు వాటిని తోసిపుచ్చుతున్న పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. మరోపక్క, కాంగ్రెస్ ఎమ్మెల్యేల మద్దతు కోసం ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎంలు బేరసారాలు మొదలుపెట్టారని భాజపా ఆరోపిస్తోంది. ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు వాళ్లిద్దరూ సిద్ధంగా ఉన్నారని విమర్శలు చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు భాజపా ప్రయత్నాలు చేస్తోందని ఓ కాంగ్రెస్ ఎమ్మెల్యే చేసిన వాదనను తోసిపుచ్చుతూ.. ఈ విధంగా స్పందించింది.

## స్థానిక సంస్థల బలోపేతానికి కృషి

### వాటి నిధులను వాటికే ఖర్చుచేస్తాం: ఆనం

**నెల్లూరు,(నినాదం):** కేంద్రం నుంచి రావల్సిన నిధులు వస్తున్నాయని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. స్థానిక సంస్థల నిధులను వారికే కేటాయిస్తామని.. గత ప్రభుత్వం లాగా ఆ నిధులను కూటమి ప్రభుత్వం వాడుకోదని స్పష్టం చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... సర్పంచ్‌లు జెడ్పీటీసీ, ఎంపీటీసీలు వారి ప్రాంతాల అభివృద్ధికి ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని వెల్లడించారు. గతంలో సచివాలయాలు ప్రారంభించి పూర్తి చేయకుండా వదిలి వేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఈ వ్యవస్థను గాడిలో పెట్టడానికి చర్యలు చేపట్టిందన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ను ఇంటింటికీ వెళ్లి అధికారులు పంపిణీ చేశారని.. వాలెంటరీ వ్యవస్థ లేకుండానే అమలు చేశారని చెప్పుకొచ్చారు. కేంద్రం ప్రవేశపెట్టిన జలజీవన్ మిషన్‌లో 28 వేల కోట్లు- రూపాయలు ఇస్తామంటే, 2 వేల కోట్లు- కూడా గత ప్రభుత్వం వినియోగించు కోలేదని విమర్శించారు. తల్లికి వందనం కార్యక్రమంలో నిధులను తల్లి అకౌంట్‌లో జమ చేశారని తెలిపారు. మంత్రి లోకేష్ చిత్తశుద్ధిగా అమలు చేసిన తీరును అందరూ అభినందిస్తూ జెడ్పీ మీటింగ్‌లో అందరం తీర్మానం చేశామన్నారు. నాడు నేడులో భాగంగా జిల్లాలో అసంపూర్తిగా నిలిచిన పాఠశాల భవనాలను పూర్తి చేస్తామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు.

## పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోకి మసూద్ అజార్..?

పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో జైషే మహమ్మద్ ఉగ్ర సంస్థ చీఫ్ మసూద్ అజార్ కదలికలను ఇంటెలిజెన్స్ వర్గాలు గుర్తించాయి. అతడి అడ్డా అయిన బహవల్పూర్ నుంచి 1,000 కిలోమీటర్ల దూరంలోని గిల్గిత్ బల్టిస్థాన్ ప్రాంతంలో ఉన్నట్లు తెలుస్తోంది. కొన్నాళ్ల కిందటే స్కర్దూలోని సద్‌పర రోడ్ ప్రాంతంలో అతడిని గుర్తించారు. ఆ ప్రదేశంలో రెండు మసీదులతోపాటు.. మదర్సాలు, చాలా ప్రైవేటు, ప్రభుత్వ అతిథి గృహాలున్నాయి. బాహ్య ప్రపంచం నుంచి దూరంగా ఉండాలంటే.. జైషే చీఫ్‌నకు పీవోకేకు మించిన ప్రదేశం లేదు. సహజసిద్ధమైన పార్కులు, సరస్సులతో ప్రశాంతంగా ఉంటుంది. ఇటీవల పాక్ పీపుల్స్ పార్టీ అధినేత బిలావల్ భుట్టో జర్దారీ మాట్లాడుతూ మసూద్ అఫ్గానిస్థాన్‌లో ఉండే అవకాశం ఉందని పేర్కొన్నారు. అవసరమైతే అతడిని భారత్‌కు అప్పగించేందుకు పాక్ సిద్ధంగా ఉందన్నారు. అల్‌జజీరా న్యూస్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ జైషే మహమ్మద్ సంస్థ నేత మసూద్ అజార్ తమ దేశంలో లేడని, ఒక వేళ ఉన్నట్లు భారత్ కచ్చితమైన సాక్ష్యాలు సమర్పిస్తే అతణ్ని అరెస్టు చేస్తామని పేర్కొన్నారు. లష్కరే తయ్యిబా అధిపతి హాఫీజ్ సయీద్, జైషే మహమ్మద్ (జేఎం) చీఫ్ మసూద్ అజార్‌లను భారత్‌కు అప్పగించడం గురించి అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిస్తూ.. "హాఫీజ్ సయీద్ పాకిస్థాన్‌లో స్వేచ్ఛగా తిరుగుతున్నాడంటూ వస్తున్న వార్తలు అవాస్తవం. అతను కస్టడీలోనే ఉన్నాడు. మసూద్ అజార్ ఎక్కడున్నాడో మాకు తెలియదు. అఫ్గానిస్థాన్‌లో ఉన్నాడేమో. ఒకవేళ అతడు పాక్ గడ్డ పైనే ఉన్నట్లు భారత ప్రభుత్వం మాకు కచ్చితమైన సమాచారం ఇస్తే అతడిని అప్పగించడానికి ఎటువంటి అభ్యంతరం లేదు" అని భుట్టో పేర్కొన్నారు.జైషే సంస్థ ఆన్‌లైన్ ఖాతాలు ఇంటెలిజెన్స్ వర్గాలను తప్పుదోవ పట్టించేలా పలు పోస్టులు చేస్తున్నాయి. ఈ క్రమంలో పాత ఆడియోక్లిప్‌ను రీసైకిల్ చేసి ఆన్‌లైన్‌లో పబ్లిష్ చేయడం వంటి వాటికి పాల్పడుతున్నాయి. అయినా నిఘా వర్గాలు మాత్రం జాగ్రత్తగా అతడి కదలికలపై దృష్టి సారించాయి. భారత్‌లో పలు ఉగ్రదాడుల వెనుక మసూద్ హస్తం ఉంది. 2016లో పఠాన్ కోట్ ఎయిర్ బేస్, 2019 పుల్వామా దాడికి జైషే పాల్పడింది.

## మచిలీపట్నంలో సంచలనం..

### పేర్ని నాని కుమారుడితో సహా 19 మందిపై కేసు

**మచిలీపట్నం:** కృష్ణా జిల్లా మచిలీపట్నంలో పెను సంచలనం నమోదు అయింది. 19 మంది వైసీపీ నేతలపై పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే ఈ కేసులో నిందితుడిగా మాజీ మంత్రి పేర్ని నాని కుమారుడు కిట్టు ఉన్నారు. ఇప్పటివరకూ ఏడుగుర్ని అరెస్ట్ చేశారు. టీడీపీ నేత బొడ్డు శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు చర్యలు చేపట్టారు. కాగా గురువారం మచిలీపట్నంలో హెూంమంత్రి వంగలపూడి అనిత పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర ఇంటికి వెళ్లేందుకు ప్రయత్నం చేశారు. అయితే హెూంమంత్రి వెళ్లకముందే ఈ రూట్ లో కొంతమంది వైసీపీ నేతలు ఆందోళనలు నిర్వహించారు. భారీగా చేరుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో ఉద్రిక్తతలు చోటు చేసుకునే అవకాశంతో హెూంమంత్రి పర్యటన రద్దు చేసుకున్నారు. అయితే వైసీపీ నేతలు అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నించినట్లు టీడీపీ నేత బొడ్డు శ్రీనివాస్ ఫిర్యాదు చేయడంతో వారిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# తప్పులను కప్పి పుచ్చుకునేందుకే విమర్శలు

**అబద్ధాలే పునాదిగా పబ్బం గడుపుకునే యత్నం**
**జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి పార్థసారథి**



**విశాఖపట్నం,(నినాదం):** గత ఐదేళ్లలో జరిగిన విధ్వంసం, పోలవరం, నీటిపారుదల ప్రాజెక్టుల అంశంలో తప్పిదాలపై ప్రజల దృష్టి మరల్చడానికి వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి విషం చిమ్ముతున్నారని మంత్రి పార్థసారథి విమర్శించారు. ఏపీలోని కూటమి ప్రభుత్వం మీద విమర్శలు చేస్తూ.. అబద్ధాలే పునాదిగా చేసుకొని పబ్బం గడుపుకునేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారని మంత్రి పార్థసారథి అన్నారు. కేవలం రాజకీయలబ్ధి కోసమే ఇదంతా చేస్తున్నారని ఆయన విమర్శించారు. తమిళనాడులో పార్టీలు రాజకీయంగా విభేదించినా.. రాష్ట్ర ప్రయోజనాల కోసం కలిసి పని చేస్తాయని ఏపీ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఇక్కడ మాత్రం స్వార్థ పూరిత ప్రతిపక్ష ఉండటం దురదృష్టకరమని ఆయన వ్యాఖ్యానించారు. గత టీ-డీపీ ప్రభుత్వ హయాంలో 70 శాతం పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసినా.. గత జగన్ సర్కారు ప్రాజెక్ట్ పూర్తి చేయలేకపోయిందని ఎద్దేవా చేశారు.జగన్.. ప్రజల్లో గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తున్నాడు.. దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారు.. అని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి.. ఆ ప్రయోజనాలు రైతన్నలు పొందేలా చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. వైఎస్ జగన్ బాధ్యత గల రాజకీయ నాయకుడిగా పనిచేయాలని ఆయన హితవు పలికారు. రప్పా.. రప్పా నరికేస్తు.. పొడి చేస్తాం అంటు-న్నారు.. పోలీసులు సక్రమంగా పనిచేయకూడదని, విద్వేష పూరిత ప్రసంగాలు చేస్తున్నారు, పోలీసులుపై కించపరిచేలా మాట్లాడుతున్నారని మంత్రి విమర్శించారు. జగన్.. మీడియాను టిష్యూ పేపర్తో పోల్చారంటే.. మీడియాపై ఆయనకి ఎలాంటి గౌరవం ఉందో చూడండని మంత్రి అన్నారు. జగన్ కి ఏ వ్యవస్థ మీద గౌరవం లేదు.. ఈ రాష్ట్రానికి నిధులు, పెట్టు-బడుదారులు ఎవరూ రాకూడదని ఇలా చేస్తున్నారని మంత్రి చెప్పారు. ఈ విద్వేషాల్ని ప్రజలు గమనిస్తున్నారని, కూటమి ప్రభుత్వం వచ్చాక విశాఖలో అభివృద్ధి పరుగులు పెడుతోందని మంత్రి చెప్పుకొచ్చారు.

# ఒక్క కేసులోనూ ఆధారం చూపలడం లేదు

**లేనిపోని ఆరోపణలతో డైవర్షన్ పాలిటిక్స్**

### సిఎం రేవంత్‌పై కెటిఆర్ మరోమారు విమర్శలు

**ఖమ్మం,(నినాదం):** తనపై టన్నుల కొద్దీ కేసులు పెట్టారని.. చివరికి గుండు సూదంత ఆధారం చూపలేదని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ఖమ్మంలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన పార్టీ నేతలతో కలిసి మాట్లాడారు. ధైర్యం ఉంటే ఏం ఆధారాలు ఉన్నాయో బయట పెట్టాలని డిమాండ్ చేశారు. దుబాయ్‌లో ఎవరో చనిపోతే నాకేం సంబంధం. దురలవాట్లకు ప్రజలు దూరంగా ఉండాలి. నేను జీవితంలో ఏనాడూ సిగరెట్ కూడా తాగలేదు. సీఎం రేవంత్‌రెడ్డి నాపై ఎన్నో ఆరోపణలు చేశారు. నేను ఏం చేసినా.. బాజాప్త చేస్తా. నేను ఏపీ మంత్రి లోకేశ్‌ను కలవలేదు.. ఒక వేళ కలిసినా తప్పేంటి? నారా లోకేశ్ నాకు మంచి మిత్రుడు.. ఆయనతో సత్సంబంధాలు ఉన్నాయి. ఆయన పక్క రాష్ట్రం మంత్రి.. నాకు తమ్ముడి లాంటి వారు. డైవర్షన్ పాలిటిక్స్ తప్ప.. రేవంత్‌రెడ్డి 20 నెలల్లో చేసింది శూన్యం. నా విషయంలో ఓసారి డ్రగ్స్ అంటారు, ఓ సారి కార్ రేసింగ్ అంటున్నారు. రేవంత్‌రెడ్డి వల్ల యూట్యూబర్లకు మినహా ఎవరికీ లాభం చేకూరలేదు. గాసిప్‌ల మాయలో పడి.. ఆరు గ్యారంటీలను మర్చిపోదామా? బనకచర్ల విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి అడ్డంగా దొరికిపోయారు. ఢిల్లీ భేటీ అజెండాలో బనకచర్ల అంశమే లేదన్నారు. ఢిల్లీ కేంద్రంగా రాష్ట్రానికి మరోసారి ద్రోహం చేశారు. చంద్రబాబుతో చీకటి ఒప్పందం చేసుకున్నారు. 420 హామీల విషయంలో కాంగ్రెస్‌తో ఫుట్‌బాల్ ఆడటం ఖాయం అని కేటీఆర్ అన్నారు. శుక్రవారం కెటిఆర్ ఖమ్మం జిల్లాలో పర్యటించారు బీఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యే పువ్వాడ అజయ్ కుమార్ కార్యకర్తలతో ఏర్పాటు- చేసిన సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి మంత్రుల ఫోన్లు ట్యాప్ చేయిస్తున్నారని ఆరోపించారు. తన ముఖ్యమంత్రి సీటుకు ఎసరు పెడుతున్నారనే భయంతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిల ఫోన్లు ట్యాప్ చేయించడం లేదా? అని ప్రశ్నించారు. దమ్ముంటే రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. త్వరలోనే ఆధారాలతో సహా అన్నీ బయటపెడతా అని అన్నారు. రేవంత్ ప్రెస్‌మీట్‌కు యువత దూరంగా ఉండాలను సూచించారు. రేవంత్ పిరికి సన్నాసాని.. చర్చకు రమ్మంటే పారిపోతున్నాడని ఫైరయ్యారు. రేవంత్‌రెడ్డి మానసిక రుగ్మతతో బాధపడుతున్నారని... చిట్‌చాట్‌లో చిల్లర మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. రేవంత్‌లా తాను దొంగను కాదని.. సంచులు మోయలేదని అన్నారు. బనకచర్లపై చంద్రబాబును కలవబోనని చెప్పి.. ఢిల్లీలో కలిసి దొరికారని అన్నారు. గోదావరి జలాలను చంద్రబాబుకు అప్పజెప్పి తెలంగాణకు ద్రోహం చేశారని మండిపడ్డారు. ఢిల్లీలో దొరికిన దొంగ అ-టె-న్షన్ డైవర్షన్ కోసమే పిచ్చివాగుడు వాగుతున్నదని సీఎంపై నిప్పులు చెరిగారు. రేవంత్‌రెడ్డి తప్పు చేస్తే మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు.

## చిన్నపాటి వర్షానికే
# కుంగుతున్న కార్పొరేషన్ రోడ్లు

**కెవిఆర్ కాలనీ కమాన్ వద్ద నిలిచిన మురుగు వర్షపునీరు**

**నోబుల్ స్కూల్ నుండి గబ్బిలాల పేటకు వెళ్లే రహదారి జలమయం**

**మరమ్మత్తులు చేపట్టాలని ప్రజల వేడుకోలు**



**జవహర్ నగర్ జూలై 18 (నినాదం) :**
చిన్నపాటి వర్షానికి జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గల్లి రోడ్లు, ప్రధాన రోడ్లు పొంగిపొర్లుతున్నాయి. అసలే వానాకాలం అప్పై గల్లి రోడ్లు ఇరుకు మయం. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ సమీపంలో ఉన్న నోబుల్ స్కూల్ నుండి గబ్బిలాల పేట కు వెళ్లే ప్రధాన రహదారి కుంగిపోయి రాకపోకలకు అంతరాయం కలుగుతుందని ప్రజలు వాపోతున్నారు. గత రాత్రి కురిసిన భారీ వర్షానికి సిసి రోడ్డు మొత్తం కృంగి పోయి రాకపోకలకు ఇబ్బందిగా మారిందని వాహనదారులు, ప్రజలు వాపోతు న్నారు. నగరంలోని చుట్టుపక్కల ప్రాంతాల్లో పని కోసం వెళ్లే గబ్బిలాలపేట వాసులు తిరిగి సాయంత్రం తమ ఇండ్లకు వచ్చే టైంలో ఈ రహదారి సరిగా లేకపోవడం వల్ల నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని వీధిదీపాల సౌకర్యం సరిగా లేక భయభ్రాంతులకు గురవుతున్నామని ప్రజలు వాపోతున్నారు. ఇక కెవిఆర్ కాలనీ ప్రధాన రహదారికి పక్కనే ఉన్న కాలనీ. వర్షాకాలంలో వర్షం వస్తే కాలనీ మొత్తం జలమయం అవుతుందని కెవిఆర్ కాలనీ ప్రజలు వాపో తున్నారు. కెవిఆర్ కాలనీ కమాన్ ముందర ఉన్న గుంత చిన్నపాటి మురుగు నీటి కొలను ను తలపిస్తుందని కాలనీ ప్రజలు తన బాధను మీడియా ముందు వెళ్లబోసుకున్నారు. ఇకనైనా మున్సిపల్ అధికారులు వెంట నే స్పందించి మర మ్మత్తులు చేపట్టాలని ముఖ్యంగా గబ్బిలాల పేట, కెవిఆర్ కాలనీ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పేరుకే పెద్ద కార్పొరేషన్ అయినా సౌకర్యాల లేమితో కొట్టుమిట్టాడుతుందని కనీస సౌకర్యాలు నోచుకోవడం లేదని ప్రజలు వాపో తున్నారు. ఎన్నికల టైం లో వీధి వీధి నా తిరిగి ఓట్లు అడిగే నాయకులు కనీసం ఈ సమస్యలను చూసి స్పందించే వారే కరువయ్యారని ప్రజలు బాధపడుతు న్నారు. ఇకనైనా కమిషనర్, మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రోడ్డు సమస్యను మురుగునీటి సమస్యను శాశ్వతంగా నిర్మూలన అయ్యేటట్టు కృషి చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.






**IN THE COURT OF THE HON'BLE I-ADDL. JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT L.B.NAGAR.**
O.S.No. 534 of 2025

**Between:**
1. Muthyala Dharmapal S/o Late M. Narsimha, Aged 51 years, Occ: Labour, R/o H.No.3-1-654/241, Kakatiya colony, L.B.Nagar, Saroornagar Mandal, R.R.Dist.
2. Smt. Muthyala Kumari W/o Late M. Subash, D/o Late M. Narsimha, Aged 53 years, Occ: Household, R/o H.No.3-1-654/241, Plot No. 7-B, L.B.Nagar, Sroornagar Mandal, Ranga Reddy District.
3. Smt. Sandupatla Nagamani W/o S. Srinivas,D/o Muthyala Narsimha, Aged 47 years, Occ: Household, R/o H.No.8-16-50/1, Kakatiya colony, Road No.7, L.B. Nagar, Saroornagar Mandal, Ranga Reddy District.

...Plaintiffs.

and

1. The Tahsildar, Saroornagar, Mandal, Ranga Reddy District.
2. All concerned.. ..Defendants.

**NOTICE**

To
Whom so-ever-it may concern.
The General Public are hereby informed that the above named plaintiffs filed the above suit for declaration of legal heirs of late Smt. Muthytala Sharadha, W /o Late Muthyala. Narsimha, died on 26.4.2022, and the same is posted to 12-8-2025 for appearance/objectors. If anybody any objection in the above case make it convenient to appear before the above Hon'ble court at 10.30 a.m. on 12-8-2025 either in person or through an advocate duly instructed by you. If you failed to appear before the Hon'ble court in the above said date, the matter will be decided on merits in your absence.

**/BY ORDER OF THE COURT/**
**K. CHANDRA REDDY**
**K. SHIVA LREDDY**
Advocates
H.No.8-2-94/1/C, Plot. No.11, RoadNo.4, Shakthinagar, L.B.Nagar, Hyderabad-74.
PH.No.9441253336



**కెనరా బ్యాంక్** (భారత ప్రభుత్వ రంగ సంస్థ) Syndicate
స్ట్రెస్డ్ అస్సెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, డి. నం. 1-7-1, టిఎస్ఆర్ కాంప్లెక్స్, ఎస్.పి. రోడ్, సికింద్రాబాద్, తెలంగాణ - 500 003.
ఇమెయిల్: cb7619@canarabank.com

**టెండరు ప్రకటన**

గృహోపకరణ వస్తువులు అనగా సోఫా, ప్లాస్టిక్ కుర్చీలు, డైనింగ్ టేబుల్, ఫ్యాన్లు, లైట్లు, ఏసి, కిచెన్ ఐటంలు మొదలైన వాటికి సంబంధించి **"ఎక్కడ ఎలా ఉన్నదో అక్కడ అలాగే" అక్కడ ఏమున్నదో అదే" ఉన్నది ఉన్నట్లుగా** మరియు **అక్కడ ఏమి ఉంటే అవే"** ప్రాతిపదికపై కొనుగోలు చేయుటకు కాగోరు కొనుగోలుదారుల నుండి కెనరా బ్యాంక్ వారు సీల్డ్ కొటేషన్లు కోరుతున్నారు.
ఆసక్తి గల బిడ్డర్లు వెబ్ నోటీసు కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ యాక్సెస్ చేయవలెను మరియు టెండర్లపై కృషి చేయడం ద్వారా **www.canarabank.com** పై తదుపరి వివరాలను పొందవచ్చును. ఆసక్తి గల పార్టీలు దిగువ సంతకందారును సంప్రదించవలెను.

| సంప్రదించు వ్యక్తి | సంప్రదించు వివరాలు | ఇ-మెయిల్ ఐడి |
|---|---|---|
| శ్రీ.కె వి రామకృష్ణ | 9963737045 | cb7619@canarabank.com |
| బి వీరేంద్ర బాబు | 8919404509 | |

ప్రదేశము : సికింద్రాబాద్
తేది : 18.07.2025
జారీచేయు వారు
కెనరా బ్యాంక్, ఎస్ఏఎం బ్రాంచ్, సికింద్రాబాద్



MANAPPURAM HOME FINANCE LTD.
**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN: U65923KL2010PLC039179
యూనిట్ నెం. 301 -315, 3వ అంతస్తు, ఎ వింగ్, 'కనకియా వాల్ స్ట్రీట్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400093. సంప్రదించు నెం. 022-68194000/022-66211000

**స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

అది అలావుండగా, **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** ("MAHOFIN") వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ *(యాక్ట్), 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోపుగా నోటీసు నందు తెలియజేయబడిన మొత్తం మరియు దానిపై వడ్డీతో తిరిగి చెల్లించవలసిందిగా **రుణగ్రహీతలను మరియు సహ-రుణగ్రహీతలను** కోరుతూ **డిమాండ్ నోటీసు** జారీ చేసినారు. రుణగ్రహీత బకాయి మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 9తో చదువబడు సదరు *(యాక్ట్) యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని క్రింద వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు వాస్తవ స్వాధీనము చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేస్తూ నోటీసు జారీచేయడమైనది. సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైననూ సంబంధిత ఆస్తుల ఒక్కొక్కటి కొరకు దిగువ తెలిపిన విధముగా మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి ఛార్జికి లోబడి యుండునని ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత పేరు / రుణ ఖాతా నెంబర్/బ్రాంచ్ | కల్పించబడిన ఇంటరెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డ్ ఆస్తుల వివరణ | డిమాండ్ నోటీస్ పంపిన తేది & రావలసిన బకాయి మొత్తం | వాస్తవ స్వాధీనత తేది |
|---|---|---|---|---|
| 1 | అసం లక్ష్మణ్, అసం అమల & చిదురాల సతీష్/ NLAP0109004763/ కరీంనగర్ | తెలంగాణ, పిన్-505209, కరీంనగర్, గోదావరిఖని పిట, మారేడుపాక, అరబిందో డిగ్రీ కాలేజ్ దగ్గర, పెద్దపల్లి జిల్లా, రామగుండం మండలం, గోదావరిఖని టౌన్, గణేష్ నగర్ సర్వే నెం. 666, 18-3- 69 గల ఆస్తి యావత్తు. | 21-08-2024 & Rs.6,30,518/- | 14-07-2025 |

తేది: 19.07.2025/ ప్రదేశము: కరీంనగర్ సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్



ADITYA BIRLA CAPITAL — PROTECTING INVESTING FINANCING ADVISING
**ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయం : ఇండియన్ రేయాన్ కాంపౌండ్, వేరవాల్, గుజరాత్- 362266.
కార్పొరేట్ కార్యాలయం: 12వ అంతస్తు, ఆర్ టెక్ పార్క్, నిర్లాన్ కాంప్లెక్స్, హబ్ మాల్ సమీపాన, గొరెగావ్ (ఈస్ట్) ముంబయి-400063, మహారాష్ట్ర.

**డిమాండ్ నోటీస్**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002 ("ది యాక్ట్") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("ది రూల్స్")లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద.
**జాతీయ కంపెనీ లా ట్రిబ్యూనల్-అహ్మదాబాద్ వారి తేది 24.03.2025న జారీచేసిన ఉత్తర్వులను రికార్డు చేసి తేది 11.03.2024 నాటి విలీన పథకం ప్రకారం, ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్** మరియు **ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్** వారితో విలీనమైనారు అనంతరం SARFAESI చర్యల క్రింద తెలిపిన తనఖా ఆస్తికి సంబంధించిన **ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్** వారు విలీన కంపెనీ అయిన **ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్** వారికి బదిలీ చేసినారు.
**తదనుగుణముగా ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ (ABCL)** వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు చట్టం క్రింద మరియు రూల్ 3తో చదువబడుతూ చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకొని సదరు నోటీసు స్వీకరణ తేది నుండి **60 రోజులలోగా** సంబంధిత నోటీసు(లు)లో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించమని దిగువ రుణగ్రహీత(ల)ను కోరుతూ చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు(లు)ను జారీ చేసినారు. డిమాండ్ నోటీసు(ల)ను స్వీకరించకుండా రుణగ్రహీత(లు) తప్పించుకుంటున్నారని క్రింది సంతకందారు సహేతుకంగా విశ్వసిస్తున్నారు. అందు వలన నోటీసు రూల్స్ ప్రకారం అతికించబడింది మరియు ప్రచురణ ద్వారా అందజేయబడింది. డిమాండ్ నోటీసు(ల)లోని విషయాలు దిగువ తెలుపబడినవి:
పై వాటికి సంబంధించి సదరు రుణగ్రహీతలచే అమలు చేయబడిన ఏవేని వ్రాతపూర్వక/ఇతర పత్రములు మరియు రుణ ఒప్పందంతో చదవబడు చెల్లింపు మరియు/లేదా విడిపించుకునే తేదీ వరకు దిగువ కాలం (డి)లో తెలుపబడిన సంబంధిత తేదీల నుండి దిగువ వివరించిన విధముగా తదుపరి వడ్డీతో పాటు వారి సంబంధిత పేర్లకు ఎదురుగా దిగువ సూచించిన మొత్తాన్ని సంబంధిత నోటీసు/ల తేదీ నుండి 60 రోజులలోగా **(ABCL)** చెల్లించవల్సిందిగా సదరు రుణగ్రహీతలు/చట్టబద్ధ వారసు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి(లు)కు మరొకసారి ఈ నోటీసు ద్వారా కోరడమైనది. రుణం యొక్క తిరిగి చెల్లింపు కొరకు సెక్యూరిటీగా దిగువ సెక్యూర్డ్ ఆస్తి(లు) సదరు రుణగ్రహీత ద్వారా **ABCL**కు తనఖాపెట్టబడినవి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)ల పేరు & చిరునామా | డిమాండ్ నోటీసు తేది & ఎన్‌పిఏ తేది / రావల్సిన బకాయి మొత్తం | స్థిరాస్తి వివరణ |
|---|---|---|---|
| 1. | **1. శ్రీ చవ్వ నవీన్ కుమార్,** తండ్రి వీరస్వామి చవ్వ, ఎట్ ఇంటి నం.8-78/1, జె.పి. కాలనీ, రోడ్ నెం. 5, పటాన్‌చెరు, వీరభద్ర ఫంక్షన్ హాల్ దగ్గర, జిల్లా. మెదక్, హైదరాబాద్, పిన్ కోడ్-502319. **మరియు** శ్రీ చావ్వ నవీన్ కుమార్, శ్రీ లక్ష్మి యజమాని, నరసింహ స్టీల్ సెంటర్, ఎట్ ఇంటి నం.9-92/3, మార్కెట్ రోడ్, పటాన్ చెరు, వెజిటబుల్ మార్కెట్ దగ్గర, హైదరాబాద్, పిన్ కోడ్-502319 సంప్ర : **9032596096.** **2. శ్రీ చెవ్వ వీరస్వామి** తండ్రి శ్రీ చెవ్వ విట్టల్, ఎట్ ఇం.నెం.8-78/1, జె.పి. కాలనీ, రోడ్ నెం. 5, పటాన్‌చెరు, వీరభద్ర ఫంక్షన్ హాల్ దగ్గర, జిల్లా మెదక్, హైదరాబాద్, పిన్‌కోడ్-502319. సంప్ర : **9346254645.** **3. శ్రీమతి చెవ్వ పద్మ** భర్త శ్రీ చెవ్వ వీరస్వామి, ఎట్ ఇం.నెం.8-78/1, జె.పి. కాలనీ, రోడ్ నంబర్ 5, పటాన్‌చెరు, వీరభద్ర ఫంక్షన్ హాల్ దగ్గర, జిల్లా మెదక్, హైదరాబాద్, పిన్‌కోడ్-502319. సంప్ర : **9160202454** రుణ ఖాతా నెం. **ABFLHYDDSB0000105894** | 11.07.2025 & 04.07.2025 / తేది 08.07.2025 నాటికి రూ. 35,65,423.52/- | రిజిస్ట్రేషన్ జిల్లా, మెదక్ ఎట్ సంగారెడ్డి, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా సంగారెడ్డి, జెడ్‌పిపి మెదక్ ఎట్ సంగారెడ్డి, పటాన్ చెరువు రెవెన్యూ మండలం, రామచంద్రాపురం సర్కిల్ -13, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, పటాన్‌చెరువు క్రింద తెలంగాణ రాష్ట్రం, మెదక్ జిల్లా, పటాన్‌చెరువు పట్టణం మరియు మండలం, జెపి కాలనీ వద్ద గల ఆర్‌సిసితో కవర్ చేసిన రూఫ్ 1134 చ.అ.ల ప్లింత్ ఏరియా 209.10 చ.మీ.లకు సమానమైన 520 చ.గ.ల మొత్తం విస్తీర్ణంతో సర్వే నెం.570లో 250 చ.గ.ల విస్తీర్ణంలోని ప్లాట్ నెం.227 మరియు సర్వే నెం.570లో 50 చ.గ.ల విస్తీర్ణం ప్లాట్ నెం.226/ఎ/ భాగములో నిర్మించిన ఇం.నెం.8-78/1 యావత్తు. సరిహద్దులు : ఉత్తరం : 30' వెడల్పు రోడ్, దక్షిణం : ప్లాట్ నెం.231 మరియు ప్లాట్ నెం.230, తూర్పు : ప్లాట్ నెం.226/ఎ/భాగము చవ్వ శ్రీనివాస్‌కు చెందినది, పడమర : ప్లాట్ నెం.228. |

చెల్లింపు మరియు/లేదా విడిపించుకునే తేది వరకు వెచ్చించిన అనుషంగీక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు వగైరాతో పైన తెలిపిన తేదీగల సంబంధిత డిమాండ్ నోటీసులలో మరింత స్పష్టముగా తెలుపబడిన విధముగా రేటు వంతున తదుపరి వడ్డీ, అదనపు వడ్డీతో సదరు రుణగ్రహీత పైన తెలిపిన విధముగా **(ABCL)**కు చెల్లించుటలో విఫలమైనట్లయితే, వ్యయాలు మరియు పరిణామాల మేరకు సదరు రుణగ్రహీత/చట్టబద్ధ వారసు(లు)/చట్టబద్ధ ప్రతినిధి(ల) నష్టపూచీలపై సదరు చట్టము మరియు వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ ఆస్తి(లు)/స్థిరాస్తి(లు) పై **(ABCL)**కు వారు ముందుకు సాగుతారు.
**(ABCL)**కు వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా అమ్మకం, లీజు లేదా ఇతరత్ర ద్వారా పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి(లు)/ స్థిరాస్తి(లు) బదిలీ చేయుటకు సదరు చట్టము క్రింద సదరు రుణగ్రహీత/ చట్టబద్ధ వారసు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి(లు) నిషేధించబడినారు. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (2002 లోని 54)లోని సెక్షన్ 13(2) క్రింద దీనిని ఆఖరి నోటీసుగా కూడా గమనించగలరు. వారి పూర్తి నష్టపూచీలు, బాధ్యత & వ్యయాల మేరకు రుణగ్రహీత(ల)కు వ్యతిరేఖముగా పైన తెలుపబడిన హక్కులలో అన్నిటిని లేదా ఏదేనిని **(ABCL)**కు వినియోగించుకుంటుందని తెలియజేయాల్సిన అవసరం లేదు.

ప్రదేశం: సంగారెడ్డి, తెలంగాణ
తేది: 19.07.2025
సం/- అధీకృత అధికారి, ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్



**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్** BAJAJ FINSERV
నమోదిత కార్యాలయం: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, C/o. బజాజ్ ఆటో లిమిటెడ్ కాంప్లెక్స్ ముంబై పూణే రోడ్ అకుర్ది పూణే 411035
బ్రాంచ్ ఆఫీస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ 6 3 891 892 4వ అంతస్తు, ది బెల్వెడెరె రాజ్‌భవన్ రోడ్ దగ్గర సోమాజిగూడ సర్కిల్ హైదరాబాద్
బ్రాంచ్ ఆఫీస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, 2వ అంతస్తు డోర్ నెం 32 9 17 మధు మహాలక్ష్మి చెంబర్స్ జమ్మిచెట్టు సెంటర్ దగ్గర మొగల్‌రాజపురం విజయవాడ 520010

**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1) తో చదువబడుతూ అనుబంధం-4 ప్రకారం)
ఇందుమూలంగా తెలియజేయడమేమనగా, **బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ (బిఎఫ్ఎల్)** వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 3తో చదవబడే సెక్షన్ 13(12) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని సదరు చట్టం లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల లోపుగా నోటీసులో తెలియజేయబడిన మొత్తమును తిరిగి చెల్లించవలసిందిగా క్రింద తెలిపిన రుణగ్రహీత(లు)/సహరుణగ్రహీతలు కోరుతూ రిజిస్టర్డ్ పోస్ట్ ("నోటీస్") ద్వారా డిమాండ్ నోటీస్ జారీ చేయడమైనది.సదరు రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులు రుణబకాయి తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్-8తో చదవబడే సదరు యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) క్రింద నాకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని క్రింద తెలిపిన ఆస్తిని దిగువ సంతకందారు **స్వాధీనము** చేసుకున్నారని రుణగ్రహీతలు/ తనఖాదారులు/ హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీతలు/ మరియు సాధారణ ప్రజానీకమునకు హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినట్లయితే **బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారి ఛార్జికి లోబడి క్రింద తెలిపిన మొత్తము మరియు అంగీకరించిన రేటు వంతున దానిపై తదుపరి వడ్డీ క్రింద వర్తించును. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవల్సిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణ ఖాతా నెం./ రుణగ్రహీత(లు)/ తనఖాదారు(లు) /హామీదారు(ల) పేరు | ఆస్తి వివరణ ఆస్తి షెడ్యూల్ | 13(2) క్రింద నోటీసు తేది మరియు 13(2) క్రింద నోటీసు మొత్తం మరియు స్వాధీనత తేది |
|---|---|---|
| **LAN: P400PBS8900157** 1. మొహమ్మద్ అబ్దుల్ రెహమాన్ కోల్ అండ్ కోలాష్ ట్రేడర్స్ దాని ప్రొప్రైటర్ - మొహమ్మద్ అబ్దుల్ రెహమాన్ నివాసం- ఫ్లాట్. నెం. 342 గగన్‌పహాడ్ న్యూ డిస్టిల్లు హైదరాబాద్ రాజేంద్ర నగర్ రంగారెడ్డి హైదరాబాద్ 500052 తెలంగాణ మరియు ఆర్/ఓ. 17-3-27/1/1 న్యూ డిస్టిల్స్ హైదరాబాద్ రంగారెడ్డి తెలంగాణ 500052. 2. సయ్యదా సనా సుల్తానా కేరాఫ్ మహమ్మద్ జీలానీ 3. మహమ్మద్ జీలానీ తండ్రి మొహమ్మద్ అబ్దుల్ రెహమాన్ 4. మహమ్మద్ అబ్దుల్ రెహమాన్ కేరాఫ్ మహమ్మద్ సాహెబ్ మరియు నివాసం-4-18-152 మహమూద్ నగర్ హసన్ నగర్ రాజేంద్రనగర్ ఎస్‌విపిఎన్‌పి కెవి రంగారెడ్డి హైదరాబాద్ 500052 తెలంగాణ. | రంగారెడ్డి - 500052 రాజేంద్రనగర్ మున్సిపాలిటి, అత్తాపూర్ గ్రామం, మహ్మూద్ నగర్ హసన్ నగర్, సర్వే నం. 302/1 లో మున్సిపల్ నం. 4-18-152 గల గృహము యావదాస్తి. కామన్ ఏరియాలలో దామాషా వాటాతో పాటు (విస్తీర్ణం 1080 చ.అ.లు) సరిహద్దులు: : తూర్పు: ఎం.డి సర్దార్‌కు చెందిన ఇం.నం. 4-18-154, పడమర: ఇం.నం. 4-18-152 యొక్క భాగము, ఉత్తరం: 16' వెడల్పు రోడ్డు, దక్షిణం: పొరుగు వారి ఇల్లు. | 08.08.2024 రూ.76,69,493/- (రూపాయలు డెబ్బై ఆరు లక్షల అరవై తొమ్మిది వేల నాలుగు వందల తొంభై మూడు మాత్రమే) స్వాధీనత తేదీ 14.07.2025 భౌతిక స్వాధీనత |
| **LAN: P409PBT9951349** 1. ఆనంది బ్లాక్ గ్రామ్స్ దాని ప్రొప్రైటర్- చించిలి రాజేష్ 2. చించిలి భాను కేరాఫ్ చించిలి రాజేష్ 3. చించిలి రాజేష్ తండ్రి చించిలి శ్రీనివాసరావు అందరి నివాసం - డోర్ నెం 5-48 పొలసనపల్లి పొలసనపల్లె గ్రామం నూజివీడు మండలం ఏలూరు జిల్లా కృష్ణా ఆంధ్రప్రదేశ్ 521111, **మరియు నివాసం** నెం. 5-50 కొత్త డోర్. నెం. 5-12 ఆర్ ఎస్ నెం. 57/2 పోలసానిపల్లి గ్రామం మరియు గ్రామ పంచాయతీ ప్రాంతం నూజ్విడ్ మండలం ఎస్ఆర్ఓ. నూజివీడు ఏలూరు జిల్లా 521111. | ఏలూరు జిల్లా - 521111, ఎస్ఆర్ఓ నూజివీడు మరియు నూజివీడు మండలం, పోలసానిపల్లి గ్రామం మరియు గ్రామ పంచాయతి ఏరియా ఆర్ఎస్ నం. 57/2, కొత్త డోర్ నం. 5-12, డి.నం. 5-50 గల గృహము యావదాస్తి.కామన్ ఏరియాలలో దామాషా వాటాతో పాటు (విస్తీర్ణం 435.6 చ.గ.లు) సరిహద్దులు: తూర్పు: తాత కృష్ణ యొక్క స్థలం, పడమర: చించిలి నాగేశ్వర్ రావు స్థలం, ఉత్తరం: ఆర్ & బి రోడ్డు, దక్షిణం: చించిలి ఆంజనేయులు స్థలం. | 20.03.2025 రూ. 23,87,161/- (రూపాయలు ఇరవై మూడు లక్షల ఎనభై ఏడు వేల నూట అరవై ఒకటి మాత్రమే) స్వాధీనత తేదీ 17.07.2025 లాంఛనప్రాయ స్వాధీనత |

తేది: 17.07.2025
ప్రదేశం: ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ
సం/- అధీకృత అధికారి
బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్



**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్** BAJAJ FINSERV
నమోదిత కార్యాలయం: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, కేరాఫ్ బజాజ్ ఆటో లిమిటెడ్ కాంప్లెక్స్, ముంబై పూణే రోడ్ అకుర్ది పూణే 411035
విజయవాడ బ్రాంచ్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, 2వ అంతస్తు, డోర్ నెం 32 9 17, జమ్మిచెట్టు సెంటర్ దగ్గర, మధు మహాలక్ష్మి ఛాంబర్స్, మొగల్‌రాజ్‌పురం, విజయవాడ 520010
మాచర్ల బ్రాంచ్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, 2వ అంతస్తు, మెయిన్ రోడ్ మాచర్ల.
నరసరావుపేట బ్రాంచ్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం 9 12 1 1వ అంతస్తు ఎస్ఆర్ ప్లాజా కోర్టు బిల్డింగ్ స్టేషన్ రోడ్డు నరసరావుపేట 522601

**సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు**

మెస్సర్స్ బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ ద్వారా ఆస్తిపై చెల్లించిన గృహ రుణం/రుణాలకు సంబంధించి అసలు, వడ్డీ మరియు ఇతర ఛార్జీలను చెల్లించడంలో విఫలమైన రుణగ్రహీతలు సహ-రుణగ్రహీతలకు ఈ క్రింది నోటీసును ఇవ్వడమైనది. ఫలితంగా, రుణం/రుణాలు నిరర్థక ఆస్తులు (ఎన్‌పిఎ)గా మారాయి. దీని ప్రకారం, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని నిబంధనల యొక్క సెక్షన్ 13(2) కింద వారి చివరి చిరునామాలకు నోటీసులు జారీ చేయబడ్డాయి, అయితే అవి అందించబడకుండా/బట్వాడా చేయబడకుండా తిరిగి ఇవ్వబడ్డాయి, కాబట్టి రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు కాలానుగతముగా పొందిన రుణ సౌకర్యాల కింద వారి బకాయిలను క్లియర్ చేయాలని ఈ ప్రచురణ నోటీసు ద్వారా వారికి తెలియజేయబడింది/తెలియజేయబడింది.


| లోన్ ఖాతా నెం./ రుణగ్రహీత(లు) తనఖాదారు(లు) హామీదారు(ల) పేరు | సెక్యూర్డ్ స్థిరాస్తి వివరణ | డిమాండ్ నోటీస్ తేది & మొత్తం |
|---|---|---|
| **LAN: P409PBL3996665** 1. సాయి జనరల్ స్టోర్స్ మరియు ప్రొప్రైటర్: వీర వెంకట శివ నాగ ప్రసాద్ కొల్లా మరియు అతని చట్టపరమైన వారసులు కె.పుష్పలత, నివాసం: 3-125 మెయిన్ రోడ్ ఎ సీతారాంపురం కృష్ణా ఆం.ప్ర., 521105 సంప్రదించండి-9177079548, ఇ-మెయిల్: kollasnprasad@gmail.com మరియు డోర్ నెం.1-179 అసెస్‌మెంట్ నెం.179 ఇందుపల్లి గ్రామం ఉంగుటూరు మండలం, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆం.ప్ర. 521311. 2. వీర వెంకట శివ నాగ ప్రసాద్ కొల్లా కేరాఫ్ కొల్లా హరినాథ్ బాబు 3. కొల్లా పుష్పలత కేరాఫ్ కెవివి ఎస్ఎన్ ప్రసాద్, 4. వి ఎన్ చీ% శ్యామలాంబ కొల్లా అలియాస్ కొల్లా వెంకట నాగ శ్యామల భర్త హరనాథ్ బాబు, అందరి నివాసం: 4-30 పులసుబ్బయ్య వీధి తెలప్రోలు ఎస్‌బిఐ ఎటిఎం పక్కన, వీధి తెలప్రోలు కృష్ణ ఆం.ప్ర. 521109 సంప్రదించండి-9177075948 ఇమెయిల్ ఐడి- kollasnprasad@gmail.com. మరియు నివాసం: 4-138 కలవపముల కృష్ణ ఆం.ప్ర. 521164. | ఆంధ్ర ప్రదేశ్- 521311, కృష్ణా జిల్లా, విజయవాడ, ఉంగుటూరు మండలం, ఇందుపల్లి గ్రామం, అసెస్‌మెంట్ నెం. 179, డోర్ నెం. 1-179 మరియు ఉమ్మడి ఏరియాలలో (ఏరియా 186 చ.గ.ల విస్తీర్ణము) దామాషా వాటాతో పాటు (సేల్ డీడ్ రెఫరెన్స్ నెం. 3015/1995 ప్రకారం ఆస్తి వివరణ: ఆర్‌సిసి రూఫ్ భవనము, గుడివాడ ఎస్ఆర్ఓ. ఉంగుటూరు మండలం ఇందుపల్లి గ్రామ పంచాయతీ పరిధి ఇందుపల్లి గ్రామం ఆర్.ఎస్.నెం. 591/3 2వ వార్డు 2/91) యావదాస్తి. సరిహద్దులు: చట్టపరమైన డాక్యుమెంట్స్ ప్రకారం: తూర్పు- రోడ్డు, పశ్చిమం- కోగంటి శశి రేకమ్మ గారు, ఉత్తరం- ముసునూరు కన్నయ్య గారు, దక్షిణం- పంచాయత్ బజార్. సైట్ సందర్శన ప్రకారం: తూర్పు: రోడ్డు, పశ్చిమం: ఖాళీ భూమి, ఉత్తరం: రెసిడెన్షియల్, దక్షిణం: రోడ్డు. | 12.06.2025 & 12.06.2025 నాటికి రూ. 26,00,618.54/- (రూపాయలు ఇరవై ఆరు లక్షలు ఆరు వందల పద్దెనిమిది మరియు పైసలు యాభై నాలుగు మాత్రమే) |
| **LAN: PT35PBL9413374** 1. శివ పాలిమర్స్ ప్రొప్రైటర్: అలవాల శివ శంకర్‌రెడ్డి, నివాసం: 560 ఆర్చి టెంపుల్ సెంటర్ సమీపంలో సిరిగిరిపాడు గుంటూరు ఆం.ప్ర. 522613 సంప్రదించండి-9866470211 ఇ-మెయిల్ ఐడి: ssreddy.alavala@gmail.com. మరియు నివాసం: డోర్ నెం. 6-157, డి.నెం.560 సిరిగిరిపాడు గ్రామం సిరిగిరిపాడు గ్రామపంచాయతీ, వెల్దుర్తి మండలం, ఎస్ఆర్ఓ మాచర్ల, పల్నాడు జిల్లా- 522613 2. అలవాల నాగ మల్లేశ్వరి భర్త శివశంకర్ రెడ్డి 3. అలవాల శివ శంకర్ రెడ్డి తండ్రి లచ్చి రెడ్డి అలవాల, నివాసం: 3-69, మెయిన్‌రోడ్, రామాలయం సమీపాన, సిరిగిరిపాడు గుంటూరు ఆం.ప్ర. 522613 సంప్రదించండి- 9866470211 ఇమెయిల్ ఐడి: ssreddy.alavala@gmail.com. | పల్నాడు జిల్లా- 522613, ఎస్ఆర్ఓ మాచర్ల, వెల్దుర్తి మండలం, సిరిగిరిపాడు గ్రామ పంచాయతీ, సిరిగిరిపాడు గ్రామం డోర్ నెం. 6-157 డి.నెం.560 (సర్వే నం.560) మరియు కామన్ ఏరియాలలో దామాషా వాటాతో (ఏరియా 8712 చ.అ.ల విస్తీర్ణము) యావదాస్తి. సరిహద్దులు: చట్టపరమైన పత్రాల ప్రకారం: తూర్పు- జి వీరేర బ్రహ్మ రెడ్డి ఆస్తి, పడమర- లెల్ల నరసయ్య భూమి, ఉత్తరం- 16 అడుగుల వెడల్పు బజార్, దక్షిణం- తోట శ్రీరాములు భూమి. సైట్ సందర్శన ప్రకారం: తూర్పు- ఖాళీ భూమి, పడమర- ఖాళీ భూమి, ఉత్తరం- ఇంకొవేయని రోడ్, దక్షిణం- ఖాళీ భూమి. | 20.06.2025 & 20.06.2025 నాటికి రూ.31,39,250/- (రూపాయలు ముప్పై ఒక లక్షల ముప్పై తొమ్మిది వేల రెండు వందల యాభై మాత్రమే) |
| **LAN: P6W7PIB15772856** 1. శ్రీ గాయత్రి సిల్వర్ షో రూమ్ ప్రొప్రైటర్: కనమర్లపూడి ప్రవీణ్, నివాసం: 7-317 మెయిన్ రోడ్ దాచేపల్లి గుంటూరు 522414 ఆం.ప్ర. సంప్రదించండి-9441213281 ఇ-మెయిల్ ఐడి: kpra9441@gmail.com, మరియు పాత డోర్ నెం. 6/211 7-304 కొత్త డోర్ నెం.7/305 7-316 సర్వే నెం. 995/15/1, 995/15-1, పాత అస్సెస్‌మెంట్ నెం.909 కొత్త అస్సెస్‌మెంట్ నెం.2347, 2346, పాత వార్డు నెం.6 కొత్త వార్డు నెం. 7, దాచేపల్లి గ్రామం మరియు పంచాయతీ ఏరియా, దాచేపల్లి మండలం, గురజాల సబ్ రిజిస్ట్రీ, నరసరావుపేట గుంటూరు జిల్లా, ఆం.ప్ర. -522414. 2. కనమర్లపూడి ఆదిపుల్లారావు తండ్రి ఆదినారాయణ, నివాసం: 7-221 పంచాయితీ ఆఫీస్ దగ్గర, దాచేపల్లి, దాచేపల్లె, గుంటూరు, ఆం.ప్ర. 522414 సంప్రదించండి-7416978500. ఇ-మెయిల్ ఐడి: kpra9441@gmail.com. 3. కనమర్లపూడి శిల్ప భర్త ప్రవీణ్, 4. కనమర్లపూడి ప్రవీణ్ తండ్రి ఆదిపుల్లారావు, ఇరువురి నివాసం: 7-317, కెపి టెంపుల్ స్ట్రీట్ దగ్గర, దాచేపల్లి, దాచేపల్లె, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ 522414 సంప్రదించండి-9492470610, 9441213281 ఇమెయిల్ ఐడి: kpra9441@gmail.com. | ఆంధ్ర ప్రదేశ్- 522414, గుంటూరు జిల్లా, నర్సరావుపేట్, గురజాల సబ్ రిజిస్ట్రీ, దాచేపల్లి గ్రామం మరియు పంచాయతీ ఏరియా, దాచేపల్లి మండలం, సర్వే నెం.995/15/1, 995/15-1, ఓల్డ్ అస్సెస్‌మెంట్ నెం.909 న్యూ అస్సెస్‌మెంట్ నెం.2347, 2346, ఓల్డ్ వార్డ్ నెం.6 న్యూ వార్డ్ నెం. 7, పాత డోర్ నెం.6/211 7-304 కొత్త డోర్ నెం.7/305 7-316 మరియు కామన్ ఏరియాలలో దామాషా వాటాతో (ఏరియా 49.22 చదరపు గజాల విస్తీర్ణము) యావదాస్తి. సరిహద్దులు: సైట్ సందర్శన ప్రకారం: తూర్పు- ఆంజనేయులు ఇల్లు, పడమర- రోడ్డు 30 అడుగులు, ఉత్తరం- ఆంజనేయులు ఇల్లు, దక్షిణం- రామిరెడ్డి ఇల్లు, డాక్యుమెంట్ నం. 1064/2011 ప్రకారం: తూర్పు- గుండ్ ఆంజనేయులు ఆస్తి, పడమర- దాచేపల్లి నుండి ముథినేపల్లి రోడ్, ఉత్తరం: గుండా ఆంజనేయులు ఆస్తి, దక్షిణం- కోలా రామిరెడ్డి ఆస్తి, డాక్యుమెంట్ నం. 1019/2011 ప్రకారం: తూర్పు- శ్రీరామ్ దాసు నాసరమ్మ ఆస్తి, పశ్చిమం- కొనుగోలుదారు ఆస్తి, ఉత్తరం: కొనుగోలుదారు ఆస్తి, దక్షిణం- కోలా రామిరెడ్డి ఆస్తి. | 20.06.2025 & 20.06.2025 నాటికి రూ.40,67,975/- (రూపాయలు నలభై లక్షల అరవై ఏడు వేల తొమ్మిది వందల డెబ్బై ఐదు మాత్రమే) |

ప్రత్యామ్నాయ నోటీసు సర్వీస్ కోసం ఈ చర్య తీసుకోబడింది. పైన పేర్కొన్న రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు, హామీదారులు ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 60 రోజులలోపు భవిష్యత్ వడ్డీతో సహా బకాయిలను చెల్లించాలని సూచించడమైనది, విఫలమైనచో (బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ వద్ద అందుబాటులో ఉన్న ఏదైనా ఇతర హక్కు పరిష్కారానికి భంగం కలిగించకుండా) సెక్యూర్డ్ ఆస్తులు/తనఖా ఆస్తిని స్వాధీనం చేసుకోవడానికి తదుపరి చర్యలు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(4)లోని నిబంధనల ప్రకారం ప్రారంభించబడతాయి. పైన పేర్కొన్న పేర్లు గల పార్టీలు పైన పేర్కొన్న ఆస్తులను అన్యాక్రాంతం చేయవద్దని, వాటిలో థర్డ్ పార్టీ ఇంటరెస్ట్‌ను సృష్టించవద్దని కూడా సూచించడమైనది. వాటిపై బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు చార్జ్ కలదు.
తేది: 17.07.2025
ప్రదేశం: ఆంధ్ర ప్రదేశ్
సం/- అధీకృత అధికారి
బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్



## స్పేస్ కాంటెస్టు...
# శ్రీ చైతన్య విద్యార్థులే ఫస్టు

**అమెరికా స్పేస్ సెటిల్‌మెంట్ కాంటెస్ట్ లో సరికొత్త రికార్డు**

**విజేతలు, విజయకారకులందరికీ డైరెక్టర్ సీమ అభినందనలు**




**హైదరాబాద్,జూలై 18(నినాదం):**
అమెరికాలోని ఒర్లాండో,ఫ్లోరిడా లో నిర్వహించిన ఐఎస్ డిసి (స్పేస్ సెటిల్మెంట్) కాంటెస్టులో ఇండియాకు చెందిన ప్రముఖ విద్యాసంస్థ శ్రీచైతన్యకు చెందిన విద్యార్థులు మరోసారి సరికొత్త రికార్డు సృష్టించారు. గత 14 ఏళ్లుగా క్రమం తప్పకుండా అమెరికా నిర్వహిస్తున్న నాసా,ఎన్ ఎస్ ఎస్,ఐఎస్ డి సి కాన్ఫరెన్సుకు శ్రీ చైతన్య స్కూల్ గ్రూప్ మాత్రమే హాజరవుతోంది.కాగా ఇండియాలోని శ్రీచైతన్య మినహా ప్రపంచంలోని మరే ఇతర విద్యా సంస్థకు ఈ ఘనత సాధ్యపడలేదు. శ్రీచైతన్య బృందం కెనెడీ స్పేస్ సెంటర్, నాసా ను సందర్శించి, రాకెట్ లాంచింగ్ ని వీక్షించారు.ఐఎస్ డిసి ఎస్ టి ఇ ఎమ్ వర్క్ షాపుకు హాజరై అనేక ఇంజనీరింగ్ నైపుణ్యాలు, అధునాతన సాంకేతిక పోకడల గురించి సమాచారాన్ని తెలుసుకున్నారు.కాన్ఫరెన్స్ జరిగిన రోజులలో, తమ స్కూల్ విద్యార్థులు ప్రసిద్ధ నాసా వ్యోమగాములు,రాబర్ట్ హూట్ గిబ్సన్,జర్రెడ్ ఇస్సా క్మాన్, సైన్ ప్రొక్టర్,సుసాన్ కిల్ రైన్,క్రిస్ ఫెర్గ్ సన్ లతోపాటు సైంటిస్టులు పాస్కల్ లీ,ఇస్సాక్ అర్థర్ లను కలుసుకున్నారు. వారితో తమ ప్రాజెక్టు ఐడియాలను సైతం పంచుకున్నారు.ఈ పర్యటనలో, విద్యార్థుల బృందం అమెరికా గురించి అపారమైన జ్ఞానాన్ని, ఆ దేశానికి చెందిన సాంకేతిక, సామాజిక, ఆర్థిక పురోగతి గురించి తెలుసుకున్నారని శ్రీచైతన్య బాధ్యులు తెలిపారు. తమ కోసం ఎంతో మంచి విద్యా పర్యటన ఏర్పాటు చేసినందుకు యాజమాన్యానికి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తమ కృతజ్ఞతలు తెలిపారు.కాగా అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించే ఈ కాంటెస్ట్‌లో పాల్గొనడానికి ప్రపంచవ్యాప్తంగా 30 దేశాల నుండి 475 మంది విద్యార్థులు హాజరు కాగా, అందులో 67 మంది విజేతలుగా నిలిచారు, ఈ 67 లో 45 మంది (68 శాతం) భారతదేశానికి చెందిన వారే. ఈ స్పేస్ సెటిల్‌మెంట్ కాంటెస్ట్‌లో భారతదేశంఅంతర్జాతీయ స్థాయిలో 60 పాయింట్లతో మొదటి స్థానాన్ని, 50 పాయింట్లతో 2వ స్థానాన్ని పొందింది.ప్రపంచంలో మొదటి బహుమతి 3 పాయింట్లు, రెండవ బహుమతి 4 పాయింట్లు, మూడవ బహుమతి 10 పాయింట్లు 43 పాయింట్లతో గౌరవ ప్రదానం పొందిన విద్యార్థులు సైతం ఉన్నారు. ఇండియాకు చెందిన 22 మంది విద్యార్థులు ఈ కాంటెస్ట్‌లో పాల్గొన్నారు.విద్యార్థులకు టీచర్లు తమకు సంబంధించిన, ఇతర కార్యక్రమాలు, సంస్థల గురించి చక్కటి ఒక ప్రదర్శన నిర్వహించారు.ఇందులో 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు, ఇది భారతదేశానికి చెందిన 67 మంది విద్యార్థులవిజయానికి దారితీసింది. ఇది ఒక సఫలమైన ప్రయోగం, సృజనాత్మకతను ప్రోత్సహించడానికి మార్గం.విజేతలు, ఇతర విద్యార్థులు నాసా నుండి సందేశాలను అందుకుంటున్నారు, ఇది ఎస్ టి ఇ ఎమ్ విద్యలోవిశేషమైన ప్రగతిని సూచిస్తుంది. అంతిమంగా ఈ కాన్ఫరెన్సులో ఆర్టిస్టిక్ మెరిట్ కేటగిరీలో 500 డాలర్ల బహుమతి అందుకున్నది ప్రపంచంలోనే ఏకైక టీం శ్రీ చైతన్య. ఈ కాంటెస్టుకు హాజరై విజేతలైన విద్యార్థులందరినీ, వారి తల్లిదండ్రులు, బోధకులు, బోధనేతర సిబ్బందిని డైరెక్టర్ సీమ ఈ సందర్భంగా అభినందించారు.




# మొక్కలతోనే మానవాళికి మనుగడ

**వరంగల్ మహానగరాన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దుదాం**

**తెలంగాణ దేవాదాయ శాఖ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ**



**వరంగల్ బ్యూరో (నినాదం):**
మానవాళికి ప్రాణవాయువు అందించే మొక్కలను పెంచే బాధ్యత మనమందరం తీసుకుందామని రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవదాయ శాఖ మాత్యులు కొండా సురేఖఅన్నారు. వరంగల్ శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల, డిగ్రీ కళాశాలల ప్రాంగణంలో శుక్రవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వనమహోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖమంత్రి శ్రీమతి కొండ సురేఖ, నగర మేయర్ గుండు సంధ్యారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డి ఎఫ్ ఓ అనుజ్ అగర్వాల్, ఏసీపీ శుభం, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్ పోశాల పద్మ లతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ మాజి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ 1951 సం.లో వన మహోత్సవ కార్యక్రమాన్ని చేపట్టారని, అప్పటి నుండి ప్రతి సంవత్సరం జూలై మాసంలో వనమహోత్సవం నిర్వహిస్తూ గత సంవత్సరం 75 వసంతాలు పూర్తి చేసుకున్నామని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా 18 కోట్ల మొక్కలు నాటడమే ప్రతిష్టాత్మక వన మహోత్సవ కార్యక్రమం లక్ష్యమని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇటీవల పౌరులకు తల్లి పేరు మీద ఒక మొక్క నాటాలని చేసిన విజ్ఞప్తిని ప్రతిధ్వనిస్తూ మంత్రి అన్నారు. ముఖ్యంగా తల్లులు తమ పిల్లల పేర్ల మీద కూడా చెట్లు నాటాలని మంత్రి కోరారు. మనం మన సొంత పిల్లల మాదిరిగానే చెట్లను పెంచితే తెలంగాణ రాష్ట్రం మొత్తం ఆకుపచ్చ తెలంగాణ అవుతుందన్నారు. మనం మొక్కలను జాగ్రత్తగా చూసుకుంటే ప్రకృతి మనల్ని రక్షిస్తుందని తెలిపారు.గత సంవత్సరం 95% మొక్కలు నాటడం జరిగిందని, ఈ సంవత్సరం వన మహోత్సవంలో సంబంధిత శాఖల సమన్వయంతో రాష్ట్రవ్యాప్తంగా 100% మొక్కలు నాటే లక్ష్యాన్ని పూర్తి చేస్తామన్నారు. అటవీ ప్రాంతాల్లో పండ్ల మొక్కలను నాటి గిరిజనులకు ఉపాధి కల్పించే దిశగా ప్రణాళికలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. చెట్లను నరకడం వల్ల గ్లోబల్ వార్మింగ్ ఏర్పడుతుందని, సమయానికి వర్షాలు కురవని, అనధారికంగా చెట్లను నరకడం క్షమించదగని నేరమని మంత్రి అన్నారు. ప్లాస్టిక్ వాడకం వల్ల భయంకరమైన క్యాన్సర్ వంటి వ్యాధులు సోకే అవకాశం ఉందన్నారు. ఉపాధ్యాయులు పిల్లలకు విద్యార్థి దశ నుండే ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించాలన్నారు. పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను నివారించుటకు జిల్లా యంత్రాంగం, బల్దియా ఆధ్వర్యంలో ప్రజల్లో అవగాహన కల్పించుటకు కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి జరిగే ముప్పు గురించి ప్రజలను చైతన్యం కల్పిస్తూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను నివారించేందుకు మనమందరం కలసికట్టుగా మహానగరాన్ని ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దుటకు కృషి చేద్దామని మంత్రి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి, మేయర్, కలెక్టర్ అధికారులు ప్రజలు విద్యార్థులతో మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మొక్కల నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించే పోస్టర్లను మంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, శాఖ అధికారి అనూజ్ అగర్వాల్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఏసీపీ శుభం, కార్పొరేటర్ పోశాల పద్మ, జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, హార్టికల్చర్ అధికారులు రమేష్, లక్ష్మారెడ్డి, ప్రధానోపాధ్యాయులు శారదా బాయి, సంబంధ శాఖల అధికారులు, అభ్యుదయ సేవా సమితి అధ్యక్షులు పరశురాములు, పాఠశాల కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ బిఎస్ లత

**మల్యాల, జులై 18 (నినాదం):**
మండలంలోని కస్తూర్బా పాఠశాల, తాటి పెల్లి బాలికల గురుకుల పాఠశాలను శుక్రవారం జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లతా సందర్శించారు .హాస్టల్లో గల మిస్, వంటగది ,స్టోర్ రూములను పరిశీలించి తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందిస్తున్న దానిపై ఆరా తీశారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యం లో హాస్టల్ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండాలని సంబం ధిత అధికారులకు సూచించారు. అనంతరం విద్యార్థినిలతో కలిసి భోజనం చేశారు. తాసిల్దారు వసంత ,ఆర్ ఐ తిరుపతి, ప్రిన్సిపాల్, సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.



నినాదం

శనివారం, తెలంగాణ
19 జులై 2025
www.ninadam.co.in

## యాదవ సంఘం కమ్యూనిటీ భవనానికి నిధులు మంజూరు చేయాలి

**రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డికి సంఘం నాయకుల వినతి**



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 18(నినాదం) :** నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం ఇందల్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో యాదవ సంఘం సభ్యులు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డిని హైదరాబాద్ లోని తన నివాసంలో కలిసి పుష్పగుచ్చం ఇచ్చి సన్మానించారు. ఈ సందర్భంగా ఇందల్వాయి యాదవ సంఘ సభ్యులు యాదవ సంఘ కమ్యూనిటీ భవనం కొరకు నిధులు మంజూరు చేయాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డిని కోరారు. రూరల్ ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ, యాదవ సంఘనికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ ఇందల్వాయి మండల అధ్యక్షులు మోత్కూరి నవీన్ గౌడ్, ఇందల్వాయి యాదవ సంగం అధ్యక్షులు గొల్ల లింగం, యాదవ సంఘ మండల సెక్రెటరీ బొట్టు శీను, గొల్ల రాంబాబు, జక్కుల లింబాద్రి, భోగం ప్రశాంత్, కాంట్రాక్టర్ మోతిలాల్, లోకని గంగారాం ఉన్నారు.

# ముందుగా గుర్తిస్తే క్యాన్సర్‌ను నివారించవచ్చు

**క్యాన్సర్ పట్ల అవగాహన కల్పించడం అభినందనీయం**

**పోలీస్ కమిషనర్ సాయి చైతన్య**




**నిజామాబాద్ ప్రతినిధి, జులై 18(నినాదం) :** క్యాన్సర్ ను ముందుగానే గుర్తిస్తే నివారించడం సాధ్యమవుతుందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అన్నారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఇందూర్ క్యాన్సర్ హాస్పటల్ ఆవరణంలో ఉచిత క్యాన్సర్ పరీక్ష శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. అమెరికాలో వైద్య విద్య చదువుకున్న 12 మంది విద్యార్థులను అభినందించారు. ఇందూర్ క్యాన్సర్ హాస్పటల్ గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 250 మందికి ఎక్స్ రే, ఈసీజీ, బ్లడ్, షుగర్ క్యాన్సర్ కు సంబంధించిన స్క్రీనింగ్ చేయడం అభినందనీయం అన్నారు. ఎవరైనా ముందుగా గుర్తిస్తేనే ఏ వ్యాధినైనా నివారించవచ్చునని తెలిపారు. ప్రతి ఒక్కరూ నడవడికను అలవాటు చేసుకోవాలని సూచించారు. ప్రజల ప్రాణాలు కాపాడుకునేందుకు వాహనాలు నడుపుతున్నప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని సూచించారు. చదువుకుంటే ఏదైనా సాధించవచ్చని సూచించారు. ప్రతి మనిషి ఏదో ఒక విధంగా సహాయం చేయాలని తెలిపారు. ఆ సహాయంవల్ల ఇతర కుటుంబాలకు ఎంతో ప్రయోజనం పొందుతుందని అన్నారు. అలాగే గ్రేస్ ఫౌండేషన్ ద్వారా పోలీసులందరికి క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహిస్తామని తెలపడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలకు సలహాదారులు శ్రీరామ్ అయ్యర్, జంపన్న వర్మ, శ్రీధర్ శేషాద్రి, రవీంద్రనాథ్ సూరి, డాక్టర్ చిన్నబాబు, డాక్టర్ ప్రతిమరాజ్, డాక్టర్ జీవన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పువ్వాడ నాగేశ్వరావును కలిసిన కేటీఆర్



**ఖమ్మం,జులై 17(నినాదం):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఖమ్మం పర్యటనలో భాగంగా గురువారం సిపిఐ జాతీయ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావుని కలిసి ఆరోగ్య యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులతో కాసేపు ముచ్చడించారు.

## మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ భార్యను ఓదార్చిన కేటీఆర్



**ఖమ్మం,జులై 17(నినాదం):** మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ భార్య మంజులను మాజీ మంత్రి, బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట తారక రామారావు ఓదారించారు. గుండెపోటుతో వైరా మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ మరణించిన విషయం విదితమ్. కాగా గురువారం ఉమ్మడి ఖమ్మం జిల్లా పర్యటన లో భాగంగా ఆమె నివాసానికి వెళ్లి మంజులను ఓదార్చి, పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు.

## యాకుబ్ దస్మకు కాంగ్రెస్ నేతల నివాళులు



**ఖమ్మం,జులై 18(నినాదం):** ఖమ్మం నగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ లతీఫ్ తండ్రి యాకుబ్ దస్మా కార్యక్రమం గురువారం స్థానిక కిరాణం జాగిరి మర్చంట్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున హాజరై యాకూబ్ కు ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ వ్యాపార రంగానికి యాకూబ్ మరణం తీరనిలోటని తెలిపారు. 50 ఏళ్ల మార్కెట్ చరిత్రలో యాకూబ్ పలువురు రాజకీయ నాయకుల పరిచయాలు చురగున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాదు రమేష్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, వైస్ ఛైర్మన్ తల్లడ రమేష్, నాయకులు ఆశ్రిఫ్,జానీ ,నూరుబాష రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బడే సాహెబ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు ఎమ్మెల్యే శంకుస్థాపన



**వైరా, జులై 18 (నినాదం):** వైరా మున్సిపాలిటీ పరిధిలో 01, 04,12 వ వార్డుల్లో ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేసి బట్టలు పెట్టిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజలకు ఇల్లు నిర్మించాలని సంకల్పంతో వైరా మున్సిపాలిటీ పరిధిలోని దాదాపుగా 500 ఇల్లు మంజూరు చేసి శుక్రవారం శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఇది చాలా శుభ పరిణామం చాలా ఆనందంగా కూడా ఉంది. ఈ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ప్రతి పేదవాడి సొంతంటి కల నెరవేరాలనే ఉద్దేశంతో ఈనాడు ఇందిరమ్మ ఇండ్లు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున తీసుకొని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు కట్టించి 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుందని. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతూ ఏ ఒక్కరు అధైర్య పడొద్దు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని. ఈ సందర్భంగా హామీ ఇస్తున్నాను. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలను అమలుపరుస్తూ సుస్థిరమైన పాలనను అందిస్తున్న కాంగ్రెస్ పార్టీని రాబోయే స్థానిక ఎన్నికల్లో ఆశీర్వదించాలని మీ అందరినీ మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. అని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, బోళ్ళ గంగారావు పమ్మి అశోక్, దర్నా రాజశేఖర్, మిట్టపల్లి నాగి, పాలేటి నరసింహారావు, కొప్పురావూరి శబరినాథ్, గుడిపూడి సురేష్, కట్ల నాగరాజు, కమభంపాటి సత్యనారాయణ, దురిశెట్టి నరసింహారావు, ముత్యాల కోటి, కురిశెట్టి వెంకటేశ్వర్లు(నడిపి), ఖమ్మం మీరా, రేచర్ల నాగేశ్వరావు, మోరు శ్రీకాంత్, అధికారులు మున్సిపాలిటీ కమిషన్ చింత వేణు, హౌసింగ్ డి ఈ, ఏ ఈ, తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ పర్యటనలో శృతిమించిన అభిమానం

**మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుకు పరామర్శ**

**కిక్కిరిసిన జనంతో ఉక్కిరిబిక్కిరి**

**ప్రెస్‌మీట్ నిర్వహించకుండానే**

**వెనుదిరిగిన కేటీఆర్**



**మణుగూరు, జులై 18 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలో శుక్రవారం బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటన విచిత్రంగా ముగిసింది. పినపాక నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు మాతృమూర్తి మృతి చెందగా, రేగ కాంతారావుని పరామర్శించేందుకు కేటీఆర్ కరక గూడెంలోపర్యటించారు. కేటీఆర్ పర్యటనను పురస్కరించుకొని ములుగు జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఖమ్మం జిల్లా నుంచి పెద్ద ఎత్తులో పార్టీ నాయకులు అభిమానులు భారీగా తరలించారు. కేటీఆర్ ఎలి ఫ్యాడ్ లో దిగి కొర్ని వెళ్లి గ్రామంలో రేగా కాంతారావు పరామర్శించేందుకు ఆయన గృహానికి వెళ్లారు. ఒక్కసారిగా కార్యకర్తల్లో అభిమానం హద్దులు దాటింది దాటిందికేటీఆర్ మీదకి జనాలు దూసుకుని రావడంతో కొద్దిమంది పోలీసులు ఉండటం, వ్యక్తిగత సహాయంగా ఉండే గన్మెన్లు పరిస్థితిని అదుపు చేయలేక పోయారు. ఈలలు వేయటం గోలలు చేయటం పర్యటనలో పాల్గొన్న నేతలకు చుక్కలు చూపించారు. అతి తక్కువ మంది పోలీసులు ఉండటంతో జనాలను అదుపు చేయటం వాళ్ళ తరం కాకుండా పోయింది. దీంతో కేటీఆర్ పర్యటన అసంపూర్తిగానే మిగిలిపోయినట్లు తెలుస్తుంది. జనాల మధ్య రేగా కాంతారావు మాతృమూర్తికి నివాళులర్పించే పరిస్థితి కూడా లేదంటే



పరిస్థితి ఎంత అదుపుతప్పిందో ఇట్టే అర్థం అయిపోతుంది. ఈ పర్యటన లో పాల్గొన్న మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు ఆయన తనయుడు వనమా రాఘవ, పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి, ఖమ్మం ఎంపీ వద్దిరాజు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ రెండు జిల్లాల నాయకులు పాల్గొన్నారు. కర గూడెంలో అభిమానుల శృతి మించిన వ్యవహారం ఈలలు గోలలు తో నాయకులు బిత్తర పోయారు. ఇది నిజంగా అభిమానమా లేకఆక్రోష నా అనే పరిస్థితికి కార్యకర్తలు తీసుకురావడం పలు విమర్శలకు తావిచ్చింది. పరిస్థితిని గమనించిన కేటీ రామారావు మీడియాతో ఏమీ మాట్లాడుకుండానే వెనుతిరిగి వెళ్లిపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఎందుకు ఇంత అభిమానం హద్దు మీరింది అనే విషయంపై సొంత పార్టీ నేతలు తలలు పట్టుకుంటున్నారు. కనీసం కేటీ రామారావు పార్టీ నాయకులతో కార్యకర్తలతో మాట్లాడే పరిస్థితి కూడా లేదంటే అక్కడ యుద్ధ భూమిని తలపించే విధంగా ఉంది. అక్కడ పరిస్థితిని అరకొరకగా ఉన్న పోలీసులు గన్మెన్లు పార్టీ కార్యకర్తల వల్ల కూడా కాలేదంటే ఏ స్థాయికి చేరిందో అర్థం అయిపోతుంది. కార్యక్రమంలో పాల్గొన్న పాత్రికేయ వాళ్లను కూడా ముందుకు వెళ్ళనీయకుండా నెట్టు వేయడంతో ఫోటోలు వీడియోలు తీసే పరిస్థితి లేదంటేఇట్టే అర్థం అయిపోతుంది. ఏజెన్సీ గిరిజన ప్రాంతంలో కేటీ రామారావు పర్యటిస్తున్నాడని సమాచారంతో స్థానిక గిరిజన మహిళలు వృద్ధులు పిల్లలు పెద్ద ఎత్తులో తరలివచ్చారు. ఆయనతో ముచ్చటించేందుకు ఆయనతో కరజాలం చేసేందుకు ఎంతో ఆశతో వచ్చినా, శృతి మించిన అభిమానంతో వాళ్లు కూడా వెనకకితిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. అక్కడ పరిస్థితిని అదుపు చేసేందుకు అతి తక్కువ మంది పోలీసులు ఉండటంతో వారు కూడా చేతులెత్తేశారు. మాతృమూర్తిని పోగొట్టుకున్న మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుని పరామర్శించేందుకు వచ్చిన కేటీఆర్ పరిస్థితి ఉక్కిరిబిక్కి కావాల్సిన వాతావరణం ఏర్పడింది. పరిస్థితిని గమనించిన కేటీఆర్ కార్యకర్తలతో అభిమానులతో మాట్లాడ కుండానే వెనుకకుతిరిగి వెళ్లిపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. పరిస్థితిని ముందుగానే అంచనా వేయలేకపోవటం కార్యకర్తలు లను అదుపు చేయలేకపోవటం అందుకు ప్రధాన కారణమని తెలుస్తుంది.

## హక్కుల సాధనకు పోరాటాలే శరణ్యం

**టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగా రాంబాబు**



**ఆళ్లపల్లి, జులై 18 (నినాదం):** ఉద్యోగ ఉపాధ్యాయుల హక్కుల సాధన కొరకు పోరాటాలే శరణ్యం అని టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగా రాంబాబు అన్నారు.ఈ మేరకు మండల కేంద్రంలోని టిపిటిఎఫ్ మండల సమావేశం కమిటీ అధ్యక్షులు బానోత్ బొజ్జా అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగరాంబాబు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఉద్యోగ ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం శాంతియుత మైన వ్యూహాత్మకమైన పోరాటాలే ప్రస్తుతం ఏకైక మార్గమని అన్నారు. ప్రభుత్వానికి పునరాలోచన కలిగించేలా ఉద్యమాలను ఉధృతం చేయవలసిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ యూఎస్ పిసి ఆధ్వర్యంలో ఈనెల 23,24 తేదీలలో దశలవారీగా మండల తహసీల్దారు ద్వారా గౌరవ ముఖ్యమంత్రి వినతి పత్రాలు సమర్పణ, ఆగస్టు 1 జిల్లా కేంద్రంలో ఉపాధ్యాయుల ధర్నా, ఆగస్టు 23న ధర్నా చౌక్ హైదరాబాదు నందు మహా ధర్నా. పిఆర్సి డిఏలు పెండింగ్ బిల్లులు వంటి పలు కీలక అంశాల సాధన కోసం ఉపాధ్యాయ సంఘాలు చిత్తశుద్ధితో కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ఈసంముత్తయ్య, బి.రవి,రమేష్,కుమార్ రాజా, సంపత్, బావ్ సింగ్, రామయ్య, తులసిరామ్, చిన్న,శ్రీను, రాము, రవి తదితరులు పాల్గొన్నారు.

# మలబార్‌లో ఆర్టిస్ట్రీ షో ప్రారంభం



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 18 (నినాదం):** మలబార్‌లో ఆర్టిస్ట్రీ షో, వినియోగదారులకు అనువైనది అని ప్రొఫెసర్ డాక్టర్ ప్రతిమరాజ్ అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్ లో గల మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వారు ఆర్టిస్ట్రీ షో ను ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మాజీ సూపరింటెండెంట్ , ప్రొఫెసర్ డాక్టర్ ప్రతిమరాజ్ శుక్రవారం షో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ లో నాణ్యతతో మన్నికగా లభిస్తాయి అని, వినియోగదారుల అనుకూలత కొరకై ప్రత్యేకంగా ఆర్టిస్ట్రీ షో ను ఈనెల 18 నుంచి 21 వరకు నిర్వహిస్తారు అని అన్నారు. అందులో ప్రతి కొనుగోలు పై ప్రత్యేక ఆఫర్లను పొందండి అని, బంగారు ఆభరణాల, రత్నాభరణాల తరుగు చార్జీలపై ఫ్లాట్ 30% తగ్గింపు, వజ్రాభరణాల వజ్రాల విలువపై 30% వరకు తగ్గింపు పొందండి అని వివరించారు. వినియోగదారులకు న్యాయమైన వాగ్దానాలు ఖచ్చితమైన తయారీ ధర, రాళ్ల బరువు, నికర బరువు , ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరలు, 100% బి.ఐ. ఎస్ హాల్ మార్కుతో ధృవీకరించబడిన స్వచ్ఛమైన హెచ్ యు ఐ డి బంగారం, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తయారు చేస్తారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టోర్ హెడ్ అక్షయ్, స్టోర్ మేనేజర్ ప్రశాంత్ వినియోదారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బోనాలు






**స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య, ప్రిన్సిపల్ జ్యోతి**

**నిజామాబాద్ ప్రతినిధి, జులై 18(నినాదం) :** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేది బోనాలు పండగలనేనని స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య, పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతి అన్నారు. శుక్రవారం నగరంలోని మారుతి నగర్ లో గల స్నేహ సొసైటీ ఆవరణలో సంస్కృతీ సాంప్రదాయాలకు నిలువుటద్దంగా నిలిచే బోనాల పండుగను విద్యార్థిని విద్యార్థులు మహిళలతో కలిసి అంగరంగ వైభవంగా డప్పు మేళవాయిద్యాలతో నిర్వహించారు. మొదట స్నేహ సొసైటీ ఆవరణలో డప్పులతో బోనాలు ఎత్తుకొని నృత్యాలు చేస్తూ సందడి చేశారు. మహిళలు భక్తి శ్రద్ధలతో అమ్మ వారికి బోనాలు సమర్పించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఆడపడుచులకు తాంబూలం అందజేసి ఒకరికి ఒకరు పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. స్నేహ సొసైటీ ఆధ్వర్యంలో బోనాల పండుగ ఘనంగా జరిగింది. డప్పు చప్పుళ్లు, నృత్యాల నడుమ మహిళలు తలపై బోనాలు మోసుకుంటూ స్నేహ సొసైటీ నుండి హౌసింగ్ బోర్డు కాలోనీ పోచమ్మ మందిరానికి ఊరేగింపుగా తరలివెళ్లారు. భక్తి శ్రద్ధలతో అమ్మవారికి ఒడిబియ్యం, వస్త్రాలు, నైవేద్యాలు సమర్పించారు. నిజామాబాద్ జిల్లా ప్రజల సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని, మొక్కులు తీర్చుకున్నారు. జిల్లా ప్రజలు సుభిక్షంగా ఆనందోత్సహాల మధ్య ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని అన్నారు. స్నేహ సొసైటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం బోనాల పండగ నిర్వహించడం ఎంతో శుభ సూచకమని అమ్మవారి దయ వివిధ విభాగాలలో పనిచేస్తున్న సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, అవరోధాలు లేకుండా ఎలాంటి మహమ్మారిలు రాకుండా చూడాలని కోరారు. సమృద్ధిగా వర్షాలు కురిసి సిరిసంపదలతో విరజిల్లాలని కోరుతూ అమ్మవారికి బోనాలను సమర్పించుకోవడం జరిగిందని అన్నారు. దేశ రైతులు, సైనికుల తో పాటు ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అందులో మనం ఉండాలని కోరుకున్నారు. బోనాలు కార్యక్రమంలో ట్రాన్స్ జెండర్లు వంశీ ప్రియ, సుచి, ప్రశాంతిలు బోనాలు ఎత్తుకున్నారు. ఈ కార్యక్రమంలో మానసిక దివ్యంగుల పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి కోఆర్డినేటర్ కిరణ్మయి స్నేహ టీవీ ప్రోగ్రాం మేనేజర్ బాలరాజు ట్రాన్స్ జెండర్ల నాయకులు జరీనా, గంగా, శ్యామల, ఆరతి, పాల్గొన్నారు. వీరితోపాటు స్నేహ టి ఐ జివిఎమ్ కౌన్సిలర్ అవుట్ రీచ్ వర్కర్లు, ఫీల్ ఎడ్యుకేటర్లు, మహిళ సెక్స్ వర్కర్లు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యలు అధికారులకు పట్టవా?

**సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా నాయకులు డిమాండ్**



**ఆళ్లపల్లి, జులై 18 (నినాదం):** మండల పరిధిలోని నడిమి గూడెం గ్రామ పంచాయతీలోని సంధి బంధం గ్రామంలో అనేక సంవత్సరాలుగా మా వీధి కాలనీలకు సిసి రోడ్లు మంజూరు కాకపోవడంతో మా గ్రామంలో సిసి రోడ్ వెయ్యాలని స్థానిక ప్రజాప్రతినిధులకు అధికారులకు అలాగే పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకువెళ్లినాము ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారంలో భాగంగా మా ఊరికి వచ్చిన సందర్భంలో కూడా సమస్యలు విన్నవించాము. అయినా ఫలితం లేకపోగా ప్రజలు రోడ్డుపై నడవాలంటే ఇబ్బంది పడుతున్నాము అందుకని సంది బంధం గ్రామంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గ్రామస్తుల తోటి మాట్లాడి ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదు కనుక మనమే తలో పైసా వేసుకుని రోడ్డును మరమ్మతు చేసుకోవాలని పిలుపునివ్వడంతోటి గ్రామస్తుల సహకారంతో జెసిపి ట్రాక్టర్లతో మట్టిని తోలి సుమారు 400 మీటర్ల రోడ్డును బాగు చేసుకోవడం జరిగినది ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు సంది బంధం గ్రామంలో సిసి రోడ్లను ఏర్పాటు చేయాలని ఓ ప్రకటనలో మీడియా ముఖంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దమనుషులు బొమ్మల గౌరయ్య, జోగసారన్నా, ఈసం సమ్మయ్య, బొమ్మల వసంతరావు, గొగ్గెల భరత్, బొమ్మలశ్రీను,ఈసం సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమస్త మానవాళికి ఆధారం భగవద్గీత


**అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్**



**నిజామాబాద్ ప్రతినిధి,జులై 18 (నినాదం) :** సమస్త మానవాళికి ఆధారం భగవద్గీత అని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ అన్నారు. జులై 18 జులై నుండి 24 వరకు భూమారెడ్డి కన్వెన్షన్లో ప్రముఖ ధార్మిక గురువు, ఆచార్య మహామండలేశ్వర శ్రీ స్వామి అవధేశానంద గిరిజీ మహారాజ్ చే బోధించబడుతున్న శ్రీమద్ భగవత్ కథ కార్యక్రమానికి శుక్రవారం నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతూ ప్రముఖ ధార్మిక గురువు, ఆచార్య మహామండలేశ్వర శ్రీ స్వామి అవధేశానంద గిరిజీ మహారాజ్ వారి ఆధ్వర్యంలో భక్తిమయంగా శ్రీమద్ భగవద్గీత ప్రవచనం జరిగిందన్నారు.సమస్త మానవాళికి ఆధారం అయినా భగవద్గీత శ్లోకాల సారాన్ని,గీతా బోధనల ప్రాముఖ్యతను, ఆధ్యాత్మిక జీవన విధానాన్ని, ధర్మాన్ని అర్థమయ్యే విధంగా స్వామీజీ స్పష్టంగా వివరిస్తూ భక్తులను మంత్రముగ్ధులను చేశారన్నారు.గీత యొక్క ప్రాముఖ్యతను భవిష్యత్తు తరాలకు అందించాలని అన్నారు ముఖ్యంగా యువతకు స్ఫూర్తిదాయకంగా నిలిచే ఇలాంటి కార్యక్రమంలో భాగస్వాములను చేయాలన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న పవన్ కుమార్, సుశీల్ కుమార్ కేడియాలను ఎమ్మెల్యే అభినందించారు.

# ఫ్యూచర్ లైన్ పాఠశాలలో బోనాల పండుగ

**నిజామాబాద్ ప్రతినిధి, జులై 18(నినాదం) :** నిజామాబాద్ జిల్లా చందూర్ మండలం కెంద్రంలోని ఫ్యూచర్ లైన్ పాఠశాలలో బోనాల పండుగ డప్పు మేళ వాయిద్యదాలమధ్య అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఫ్యూచర్ లైన్ పాఠశాలలో బోనాల పండుగ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులతో కలిసి బోనాల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్కూల్ డైరెక్టర్ ప్రియాంక, స్వప్న బోనాల పండుగ తెలంగాణ మహిళ సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేసే పండుగ అని అన్నారు. విద్యార్థిని విద్యార్థులకు తెలంగాణ సంస్కృతిక ఆచార వ్యవహారాలను ప్రతిబింబించేలా ప్రతి ఒక్క విద్యార్థి తెలుసుకోవాలని ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో బోనాల పండుగ ఆషాడ మాసంలో నిర్వహించడం ప్రత్యేక సంప్రదాయం. ఈ కార్యక్రమంలో



అకాడమీక్ డైరెక్టర్ ప్రెమ్ కుమార్ ఉపాధ్యాయులు ఉదయశ్రీ, నిశిత, హరిక, సులోక్షన, సంధ్య, లలిత జయ శ్రీ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్స్‌పై ఉక్కుపాదం

## చట్టాలకు మరింత పదును
### వచ్చే అసెంబ్లీలో చట్ట సవరణ బిల్లు
### డిప్యూటీ స్పీకర్ కె. రఘురామకృష్ణ రాజు



**అమరావతి, జులై 18(నినాదం):** సైబర్ క్రైమ్స్ పై ఉక్కుపాదం మోపే విధంగా ప్రస్తుతం ఉన్న చట్టానికి మరింత పదును పెట్టే విధంగా వచ్చే శాసన సభ సమావేశాల్లో చట్ట సవరణ బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు- ఆంధ్రప్రదేశ్ శాసనసభ పిటిషన్ల కమిటీ అభిప్రాయ పడుతున్నట్లు ఆ కమిటీ చైర్మన్ మరియు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ- స్పీకర్ కె. రఘురామకృష్ణ రాజు తెలిపారు. పటిష్టమైన చట్ట రూపకల్పనకు హోం, ఐటి శాఖ కార్యదర్శులతో నేడు జరిగిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ పిటిషన్ల కమిటీ- సమావేశంలో సమగ్రంగా చర్చించడం జరిగిదని ఆయన తెలిపారు. శుక్రవారం రాష్ట్ర శాసన సభ భవనంలోని తమ ఛాంబరులో కమిటీ- సభ్యులు అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, విశాఖపట్నం ఉత్తర ఎమ్మెల్యే పి విష్ణు కుమార్ రాజు మరియు చిత్తూరు శాసన సభ్యులు గురజాల జగన్మోహన్ తో కలసి ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుచున్న సైబర్ -క్రై-మ్స్ నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఇప్పటికే పలు ఆదేశాలు జారి చేయడం జరిగిందని, వారి ఆదేశాల మేరకు ఈ అంశంపై ఆంధ్రప్రదేశ్ శాసనసభ పిటిషన్ల కమిటీ- కూడా ప్రత్యేక దృష్టి సారించినట్లు- తెలిపారు. బెట్టింగ్ యాప్స్, లోన్ యాప్స్ వల్ల రాష్ట్రంలోని ఎంతోమంది అమాయకులు మోసపోతున్నారని, వీటికి సంబంధించి కేవలం 4 శాతం కేసులు మాత్రమే రిజిస్టరు అయ్యాయని, మొత్తం రూ.960 కోట్లు- మేర మోసం జరిగిందని, ఇందులో రూ.300 కోట్ల వరకూ రికవరీ చేయడం జరిగిందని గత ఏడాది నివేదికలు వెల్లడిచేస్తున్నట్లు- ఆయన తెలిపారు. ఈ లెక్కన ఏడాది దాదాపు రూ.30 వేల కోట్ల వరకూ సైబర్ క్రైమ్ మోసాలు జరుగుచున్నట్లు- ఆయన తెలిపారు. మోస పూరిత యాప్స్ ను రూపొందించే వారిపై మరియు సిస్టమ్స్ లో వాటిని లోడ్ చేసేవారిపై కేసులు పెట్టే అవకాశం ప్రస్తుతం ఉన్న చట్టం ప్రకారం లేదని, అయితే ఆ చట్టానికి సవరణ చేయడం ద్వారా గ్రాస్ రూట్ లెవివ్ లో క్రైమ్ సిండికేట్ మొత్తాన్ని నియంత్రించే విధంగా నూతన చట్టాన్ని తీసుకురానున్నామన్నారు. ఇందుకు సంబందించి సమగ్రమైన నివేదికను తమ కమిటీ- త్వరలో శాసన సభ స్పీకర్ కు నివేదిదించనున్నట్లు- ఆయన తెలిపారు. డిజిటల్ అరెస్టు చేసినట్లు- మోసపూరితమైన కాల్స్, సందేశాలు రావడం వల్ల ఎంతో మంది అమాయకులు భయభ్రాంతులకు గురై ఆత్మహత్యలు కూడా చేసుకుంటు-న్న సంఘటనలు సమాజంలో చోటు చేసుకుంటున్నాయన్నారు. అసలు డిజిటల్ అరెస్టు అనే విధానమే లేదని, ఇటువంటి మోసపూరితమైన కాల్స్, సందేశాలకు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదన్నారు. ఇటు- వంటి మోసాలకు సంబందించిన సమాచారాన్ని 1930 కు వెంటనే ఫిర్యాదు చేసిన-ల్గ÷టెతే తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. 40 మంది ఆపరేటర్లు మూడు షిప్టుల్లో పనిచేసే విధంగా సి.ఐ.డి. శాఖ కాల్ సెంటర్ ను నిర్వహించడం జరుగుచున్నదని ఆయన తెలిపారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సినీ ప్రముఖులతో పలు మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేయించే అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లనున్నామని, ఏడాది కాలంలో ఈ సైబర్ -క్రై-మ్స్ ను పూర్తి గా అరికట్టే విధంగా పటిష్టమైన చర్యలు తీసుకోవాలనేది తమ కమిటీ- యొక్క ప్రధాన ఉద్దేశమని ఆయన తెలిపారు. వాట్సాప్ గవర్నెన్సు కూడా ఎంతో పారదర్శకంగా పనిచేస్తున్నదని, లక్ష్యానికి మించి దాదాపు 10 లక్షల ట్రాన్జాక్షన్స్ ఈ వాట్సాప్ గవర్నెన్సు ద్వారా జరిగాయని, ఈ ఎ÷-లాట్ ఫార్మ్ ద్వారా కూడా సైబర్ -క్రై-మ్ నేరాల నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపడతామని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ పిటిషన్ల కమిటీ- సభ్యులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యంగా నాలుగు రకాలైన సైబర్ క్రైమ్స్ ద్వారా ప్రజలను మోసగించడం జరుగుచున్నదన్నారు. తక్కువ వడ్డీ ఋణాల యాప్స్, బెట్టింగ్ యాప్స్, కాల్ సెంటర్ల ద్వారా పోర్ను వీడియోలు, లింకులు పంపించడం మరియు బ్యాంక్ ఓటిపిలను అడగం ద్వారా సైబర్ మోసాలు జరుగుచున్నాయన్నారు. ఇటు- వంటి నేరాలను నియంత్రించేందుకు ప్రభుత్వం తన వంతు కృషి చేస్తున్నదని, అయితే ప్రజలు కూడా వీటి విషయంలో ఎంతో అప్రమత్తంగా ఉంటూ సైబర్ నేరస్తుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన ఆయన కోరారు. అంతకు ముందుకు శాసన సభ కమిటీ హాల్లో చైర్మన్ మరియు ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ- స్పీకర్ కె. రఘు రామకృష్ణ రాజు అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ పిటిషన్ల కమిటీ- సమావేశంలో శాసన సభ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవర, డిప్యుటీ- సెక్రటరీ కె.రాజకుమార్, కమిటీ సభ్యులు శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ, పల్లా శ్రీనివాసరావు, పి విష్ణు కుమార్ రాజు, గురజాల జగన్మోహన్, హోం శాఖ ప్రిన్సిఫల్ సెక్రటరీ కుమార్ విశ్వజిత్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల బలోపేతానికి కృషి
### వాటి నిధులను వాటికే ఖర్చుచేస్తాం: ఆనం



**నెల్లూరు, జులై 18(నినాదం):** కేంద్రం నుంచి రావల్సిన నిధులు వస్తున్నాయని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. స్థానిక సంస్థల నిధులను వారికే కేటాయిస్తామని.. గత ప్రభుత్వం లాగా ఆ నిధులను కూటమి ప్రభుత్వం వాడుకోదని స్పష్టం చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... సర్పంచ్‌లు జెడ్పీటీసీ, ఎంపీటీసీలు వారి ప్రాంతాల అభివృద్ధికి ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని వెల్లడించారు. గతంలో సచివాలయాలు ప్రారంభించి పూర్తి చేయకుండా వదిలి వేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఈ వ్యవస్థను గాడిలో పెట్టడానికి చర్యలు చేపట్టిందన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ను ఇంటింటికీ వెళ్లి అధికారులు పంపిణీ చేశారని.. వాలెంటరీ వ్యవస్థ లేకుండానే అమలు చేశారని చెప్పుకొచ్చారు. కేంద్రం ప్రవేశపెట్టిన జలజీవన్ మిషన్‌లో 28 వేల కోట్లు- రూపాయలు ఇస్తామంటే, 2 వేల కోట్లు- కూడా గత ప్రభుత్వం వినియోగించు కోలేదని విమర్శించారు. తల్లికి వందనం కార్యక్రమంలో నిధులను తల్లి అకౌంట్‌లో జమ చేశారని తెలిపారు. మంత్రి లోకేష్ చిత్తశుద్ధిగా అమలు చేసిన తీరును అందరూ అభినందిస్తూ జెడ్పీ మీటింగ్‌లో అందరం తీర్మానం చేశామన్నారు. నాడు నేడులో భాగంగా జిల్లాలో అసంపూర్తిగా నిలిచిన పాఠశాల భవనాలను పూర్తి చేస్తామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు.

## ఉప్పాడ తీరప్రాంత కోతకు పరిష్కారం
### కేంద్రం సానుకూలంగా ఉందని ఉపముఖ్యమంత్రి ఆశాభావం



**కాకినాడ, జులై 18 (నినాదం):** కాకినాడ జిల్లా ఉప్పాడలో తీరప్రాంత కోత సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. దీని కోసం ఇప్పటికే కేంద్ర హోంశాఖకు సీఎం ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. రూ.323 కోట్లతో రక్షణ నిర్మాణాల విషయాన్ని ఎన్‌డీఆర్‌ఎఫ్ పరిశీలిస్తోందన్నారు. కాకినాడ ప్రజల ఆకాంక్షలను కేంద్ర హోంమంత్రి అమిత్ షా గుర్తిస్తారని విశ్వసిస్తున్నా. ఏటా కోత వల్ల 12 మీటర్ల వరకు నష్టం వాటిల్లుతోంది. తీరప్రాంత గ్రామాలు, మత్స్యకారుల ఇళ్లు తీవ్రంగా ప్రభావితమయ్యాయని పవన్ పేర్కొన్నారు.

## కూటమి నాయకుల అరాచకాలను ప్రశ్నించాలి



**కోనసీమ, జులై 18(నినాదం):** కూటమి ప్రభుత్వంలోని నాయకుల అరాచకాల్ని ప్రశ్నించాలని వైఎస్సార్‌సీపీ ఉభయ గోదావరి జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్ బొత్స సత్యనారాయణ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అమలుచేస్తున్న సమయంలో ప్రతిపక్షమే ప్రజల గొంతుగా మారుతుందదన్నారు. 'కూటమి నాయకుల అరాచకాలను ప్రశ్నించాలి. రాష్ట్రంలో రైతుల పరిస్థితి దయనియంగా ఉంది. చంద్రబాబు వంద అబద్ధాలు చెపితే... లోకేష్ 200 అబద్ధాలు చెబుతున్నాడు. గతంలో స్మార్ట్ మీటర్లు పెడితే పగలగొట్టాలని చెప్పిన లోకేష్ ఇప్పుడు అదే మీటర్లు పెట్టడం ఎంతవరకు సమంజసం. మా నాయకుడు ఉద్దేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నాం' అని బొత్స తెలిపారు. వైఎస్సార్‌సీపీ మండపేట కో ఆర్డినేటర్ తోట త్రిమూర్తులు మాట్లాడుతూ.. 'చంద్రబాబుది ఏరు దాటక తెప్ప తగలేసే పద్ధతి. ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి నిలబెట్టుకోలేకపోయారు. 1,80, వేల ఇళ్ళు పెడతామని చెప్పి ఒక్క ఇల్లు కూడా కట్టలేకపోయారు. చంద్రబాబు ఒక్క హామీ కూడా నిలబెట్టు కోకుండా ప్రజలను అన్ని రకాలుగా మోసం చేశారు.' అని మండిపడ్డారు.

## కాలకేయుల్లా టీడీపీ నేతలు
### వరుదు కల్యాణి

**విశాఖపట్నం, జులై 18(నినాదం):** కాలకేయుల్లా టీడీపీ నేతలు వ్యవహరిస్తున్నారని వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి మండిపడ్డారు. శుక్రవారం ఆమె మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్.. ఆర్కే రోజాపై దిగజారుడు వ్యాఖ్యలు చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సభ్య సమాజం సిగ్గుతో తలదించుకునేలా మాట్లాడారన్న వరుదు కల్యాణి.. భాను ప్రకాష్‌ను టీడీపీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. రోజా మీద దారుణమైన వ్యాఖ్యలు చేస్తే మహిళా కమిషన్ ఏం చేస్తుందంటూ ఆమె ప్రశ్నించారు. మహిళా కమిషన్ సుమోటోగా కేసు స్వీకరించారా?. ప్రభుత్వ తప్పులను ఎత్తి చూపితే ఇష్టానుసారంగా మాట్లాడతారా?. రోజా మీద చేసిన వ్యాఖ్యలు మీ ఇంట్లో ఆడవారి మీద చేస్తే మీరు ఊరుకుంటారా?. టీడీపీ అంటే తెలుగు దండుపాళ్యం పార్టీగా మారింది" అంటూ వరుదు కల్యాణి దుయ్యబట్టారు.

## బనకచర్ల గురించి చంద్రబాబు అతిగా మాట్లాడారు
### సీపీఐ నారాయణ



**ఢిల్లీ, జులై 18(నినాదం):** తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న జలవివాదాలపై సీపీఐ జాతీయ కార్యదర్శి కే నారాయణ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయకుండా బనకచర్ల ఎలా కడతారు? అని ఏపీ సీఎం చంద్రబాబును ఉద్దేశించి ప్రశ్నించారాయన. శుక్రవారం సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ మీడియాతో మాట్లాడుతూ.. బనకచర్ల అనేది ప్రస్తుత ప్రాధాన్యత ఉన్న ప్రాజెక్టు కాదు. మొదట పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేయాలి. బనకచర్ల గురించి చంద్రబాబు అతిగా మాట్లాడారు. కాంట్రాక్టర్లు,రాష్ట్రం ,కేంద్రం కలిసి ప్రాజెక్టు కడతామని చెప్పారు. బనక చర్ల రూ.80 వేల కోట్ల ప్రాజెక్టు కాదు రూ.2 లక్షల కోట్ల ఖర్చు అవుతుంది. అసలు.. చంద్రబాబు బనకచర్ల గురించి మొదట తెలంగాణ ముఖ్యమంత్రితో మాట్లాడాల్సింది. అలా చేయకపోవడం వల్ల విమర్శలు వచ్చి తెలంగాణ ముఖ్యమంత్రి వ్యతిరేకించారు. ప్రాజెక్టులు ఎప్పుడైనా వివాద రహితంగా కట్టుకోవాలి. నదుల్లో రెండు రాష్ట్రాల నీటి వాటాలు తేలాకనే నీటి ప్రాజెక్టులపై ముందుకు వెళ్లాలి. అంతేగానీ నీళ్ళను అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేయడం.. తల్లిని అడ్డం పెట్టుకుని రాజకీయం చేయడంతో సమానమే. కేవలం రాజకీయ పబ్బం గడుపుకోవడానికి నీళ్లను అడ్డుకోవద్దు అని నారాయణ హితవు పలికారు.

**రేవంత్ గట్టోడు**

టీఆర్ఎస్ బీఆర్ఎస్‌గా మారిన తరువాత సెంటిమెంట్ ఎగిరిపోయింది. ఇప్పుడు సెంటిమెంట్లు లేవు. ప్రతి అంశంపై సెంటిమెంట్లతో రెచ్చగొట్టాలని చూస్తున్నారు. రేవంత్ తెలంగాణ సీఎం. ఆయన ఎన్నుకోబడిన నేత.. నామినేట్ చేయబడిన వ్యక్తి కాదు. తెలంగాణకి రేవంత్ అన్యాయం చేయలేదు. పొట్టివాడు గట్టి వాడు. అయితే.. రేవంత్ విమర్శిస్తూ రాజకీయాలు చేయడం మానుకోవాలి అని నారాయణ సూచించారు.

## మహిళా కమిషన్‌లో రోజా ఫిర్యాదు..
### గాలిపై చర్యలు తీసుకోవాల్సిందే..



**నగరి, జులై 18(నినాదం):** చిత్తూరు జిల్లా నగరి టీడీపీ ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ వ్యాఖ్యలపై మాజీ మంత్రి ఆర్కే రోజా జాతీయ, ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్‌కి ఫిర్యాదు చేశారు. ఆమెపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో మాజీ మంత్రి రోజా.. కమిషన్‌ను ఆశ్రయించారు. ఈ సందర్భంగా మహిళల వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డ టీడీపీ ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని రోజా.. కమిషన్‌ను కోరారు. ఇక, అంతకుముందు.. భాను ప్రకాశ్‌ను అరెస్ట్ చేయాలని రోజా నిన్న పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇదిలా ఉండగా.. మహిళలను అవమాన పరచడం, కించ పరచడం అధికార టీడీపీ నేతలుకు పరిపాటిగా మారింది. పత్రికలో రాయడానికి వీలు లేనంతగా బూతులు తిడుతూ ఆర్కే రోజా వ్యక్తిత్వ హననానికి టీడీపీ ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ పాల్పడ్డారు. మహిళా లోకం అసహ్యించుకునేలా సోషల్ మీడియాలో ఆమెపై అసభ్యకర వ్యాఖ్యలను ట్రోల్ చేశారు. ఈ వ్యవహారంపై ఆర్‌కే రోజా గురువారం చిత్తూరు జిల్లా నగరి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సభ్య సమాజం సిగ్గుపడేలా తనపై ట్రోల్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్, ఆయన సహచరులు సోషల్ మీడియాలో తన గురించి "రూ.2,000 ఇస్తే ఏ పనైనా చేసేది. మార్కెట్లో ఆ మాట ఉంది. ఆమె నేడు రూ.రెండు వేల కోట్లు సంపాదించింది. ఆమె వ్యాంప్‌కు ఎక్కువ.. హీరోయిన్‌కు తక్కువ. ఈ పిచ్చి దాంతో వాళ్ల పార్టీ నేతకు పిచ్చెక్కిందా.. ఆయన పిచ్చి ఈమెకెక్కిందా తెలియడం లేదు" అని దుష్ప్రచారం చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎవరైనా ఇంత నీచంగా మాట్లాడుతారా? అని ఆమె ప్రశ్నించారు. వ్యక్తిత్వ హననం చేసేలా మాట్లాడిన నగరి ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని కోరారు. అయితే ఈ ఫిర్యాదుపై పోలీసులు స్పందించక పోవడంపై అనంతరం ఆమె ఎక్స్ వేదికగా ఆవేదన వ్యక్తం చేశారు. 'నేను రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అకృత్యాలపై గొంతెత్తినందుకు టీడీపీ ఎమ్మెల్యే గాలిభాను.. నన్ను అసభ్యకరంగా, దుర్భాషలాడుతూ బాధ పెట్టారు. ఇది నాకు మాత్రమే జరిగిన అవమానం కాదు. అధికారంలో ఉన్న వారిని ప్రశ్నించడానికి ధైర్యం చేసే ప్రతి మహిళపై జరిగిన దాడి. ఇలాంటి రాష్ట్రంలోనా మనం నివసిస్తున్నాం? ఇది ప్రమాదకరమైన సంస్కృతి. అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. భాను ప్రకాష్‌పై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి' అని ఆమె డిమాండ్ చేశారు.

**మీ ఇంట్లో మహిళల గురించి మాట్లాడితే ఊరుకుంటారా?**

మరోవైపు.. టీడీపీ ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ వ్యాఖ్యలపై వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు వరుదు కళ్యాణి స్పందించారు. ఈ సందర్భంగా వరుదు కళ్యాణి మాట్లాడుతూ..'రోజాపై గాలి భాను ప్రకాష్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. సభ్య సమాజం తలదించుకునేలా భాను ప్రకాష్ వ్యాఖ్యలు ఉన్నాయి. ఆయన ఇంట్లో మహిళల గురించి ఎవరైనా మాట్లాడితే ఊరుకుంటారా?. రోజాకు వెంటనే భాను ప్రకాష్ క్షమాపణ చెప్పాలి. భాను ప్రకాష్‌ను అరెస్టు చేయాలి. ఆయన్ను పార్టీ నుండి సస్పెండ్ చేయాలి. మహిళలకు అన్యాయం జరిగితే తాట తీస్తానన్న పవన్ ఏమైపోయారు. మహిళలను అవమాన పరచడం అనేది టీడీపీ డీఎన్ఏనే ఉంది' అంటూ ఘాటు విమర్శలు చేశారు.


## తప్పులను కప్పి పుచ్చుకునేందుకే విమర్శలు
### అబద్దాలే పునాదిగా పబ్బం గడుపుకునే యత్నం
### జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి పార్థసారథి



**విశాఖపట్నం, జులై 18(నినాదం):** గత ఐదేళ్లలో జరిగిన విధ్వంసం, పోలవరం, నీటిపారుదల ప్రాజెక్టుల అంశంలో తప్పిదాలపై ప్రజల దృష్టి మరల్చడానికి వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి విషం చిమ్ముతున్నారని మంత్రి పార్థసారథి విమర్శించారు. ఏపీలోని కూటమి ప్రభుత్వం మీద విమర్శలు చేస్తూ.. అబద్దాలే పునాదిగా చేసుకొని పబ్బం గడుపుకునేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారని మంత్రి పార్థసారథి అన్నారు. కేవలం రాజకీయలబ్ధి కోసమే ఇదంతా చేస్తున్నారని ఆయన విమర్శించారు.తమిళనాడులో పార్టీలు రాజకీయంగా విభేదించినా.. రాష్ట్ర ప్రయోజనాల కోసం కలిసి పని చేస్తాయని ఏపీ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఇక్కడ మాత్రం స్వార్థ పూరిత ప్రతిపక్ష ఉండటం దురదృష్టకరమని ఆయన వ్యాఖ్యానించారు. గత టీ-డీపీ ప్రభుత్వ హయాంలో 70 శాతం పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసినా.. గత జగన్ సర్కారు ప్రాజెక్ట్ పూర్తి చేయలేకపోయిందని ఎద్దేవా చేశారు.జగన్.. ప్రజల్లో గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తున్నాడు.. దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారు.. అని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి.. ఆ ప్రయోజనాలు రైతన్నలు పొందేలా చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. వైఎస్ జగన్ బాధ్యత గల రాజకీయ నాయకుడిగా పనిచేయాలని ఆయన హితవు పలికారు. రఫ్ఫా.. రఫ్ఫా నరికేస్తు.. పొడి చేస్తాం అంటు-న్నారు.. పోలీసులు సక్రమంగా పనిచేయకూడదని, విద్వేష పూరిత ప్రసంగాలు చేస్తున్నారు, పోలీసులుపై కించపరిచేలా మాట్లాడుతున్నారని మంత్రి విమర్శించారు. జగన్.. మీడియాను టిష్యూ పేపర్తో పోల్చారంటే.. మీడియాపై ఆయనకి ఎలాంటి గౌరవం ఉందో చూడండని మంత్రి అన్నారు. జగన్ కి ఏ వ్యవస్థ మీద గౌరవం లేదు.. ఈ రాష్ట్రానికి నిధులు, పెట్టు-బడుదారులు ఎవరూ రాకూడదని ఇలా చేస్తున్నారని మంత్రి చెప్పారు. ఈ విద్వేషాల్ని ప్రజలు గమనిస్తున్నారని, కూటమి ప్రభుత్వం వచ్చాక విశాఖలో అభివృద్ధి పరుగులు పెడుతోందని మంత్రి చెప్పుకొచ్చారు.


# ఏపీకి బిగ్ అలర్ట్..

### రానున్న 24 గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు



**విశాఖపట్నం, జులై 18(నినాదం):** రాగల 24 గంటల్లో రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని విశాఖ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ప్రకాశం, నెల్లూరు, నంద్యాల, వైఎస్సార్, కర్నూలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు.. అల్లూరి, ఏలూరు, గుంటూరు, బాపట్ల పల్నాడు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో భారీ వర్షాలు పడతాయని వాతావరణ కేంద్రం పేర్కొంది. రుతు పవన గాలులు కొనసాగనున్నాయని.. 40-50 కిమీ వేగంతో గాలుల వీస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో విస్తారంగా వర్షాలు కురుస్తాయని పేర్కొంది. మరోవైపు, తెలంగాణలో గత రెండు రోజుల నుంచి విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. శుక్రవారం హైదరాబాద్‌లో భారీ వర్షం కురిసింది. రాష్ట్రంలో మరో నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరం అయితే తప్ప బయటకు రాకూడదని తెలిపింది. దక్షిణ తెలంగాణలోని పలు జిల్లాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అన్ని జిల్లాల్లో 30 నుంచి 40 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

## ఎస్సి,ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్ల వ్యవహారం
### రూల్ ఆఫ్రిజర్వేషన్లపై మంత్రుల కమిటీ సమావేశం



**అమరావతి,జులై 18 (నినాదం):** ఎస్సి,ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పై మంత్రుల కమిటీ సమావేశమైంది. శుక్రవారం నాడు వెలగపూడి సచివాలయంలో మంత్రులు డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, గుమ్మడి సంధ్యారాణి, నాదెండ్ల మనోహర్, అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్ యాదవ్, పలువురు ఉన్నతాధికారులు సమావేశమై చర్చించారు. ఈ సంధర్భంగా ఇతర రాష్ట్రాల్లో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు తీరు, పలు కేసుల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పై న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పులపైనా సమావేశంలో సుధీర్ఘంగా చర్చించారు. ఈ అంశంపై మరొకసారి సమావేశం కావాలని మంత్రుల కమిటీ నిర్ణయించింది. ఈ అంశంపై మరింత అధ్యయనం చేసి ఎవరికి ఇబ్బందులు లేకుండా నిర్ణయం తీసుకుంటామని మంత్రుల కమిటీ తెలిపింది.


## టిడిపి ఎంపీలతో చంద్రబాబు సమీక్ష
### పార్లమెంట్‌లో సమావేశాలపై దిశానిర్దేశం






**అమరావతి,జులై 18 (నినాదం):** రాష్ట్రానికి రావాల్సిన నిధులపై పార్లమెంటులో పోరాటం చేయాలని, అలాగే రాష్ట్రప్రయోజనాలకు సంబంధించి ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాని ఎంపిలకు చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. ఈ నెల 21 నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభంకానున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రయోజనాల కోసం అనుసరించాల్సిన వ్యూహంపై ఎంపీలకు సీఎం దిశానిర్దేశర చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో తెదేపా పార్లమెంటరీ పార్టీ సమావేశం నిర్వహించారు. రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, పెండింగ్ ప్రాజెక్టుల పరిష్కారం వంటి అంశాలపై చర్చించారు. 9 ప్రధాన అంశాలు అజెండాగా పార్లమెంటరీ పార్టీ సమావేశం నిర్వహించారు. వివిధ కేంద్ర పథకాల ద్వారా రుణాల మంజూరులో జాప్యం, మహిళా ప్రజా ప్రతినిధులపై సోషల్ మీడియాలో వైకాపా అసభ్య ప్రచారం వంటి అంశాలపై చర్చించారు. సమావేశం అనంతరం తెదేపా పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు మీడియాతో మాట్లాడుతూ.. కూటమి పాలనలో అమరావతికి రూ.15 వేల కోట్ల నిధులు తెచ్చుకున్నామని అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయంపై ప్రస్తావించబోతున్నాం. ఎమర్జెన్సీ పాలనకు 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా దానిపై చర్చిస్తాం. క్వాంటం వ్యాలీపై చర్చిస్తాం. భారత్ గౌరవ్ రైలు్లు, ఏరోస్పేస్ పాలసీపై పార్లమెంట్‌లో చర్చిస్తాం. పెండింగ్ ప్రాజెక్టుల గురించి కేంద్రం దృష్టికి తీసుకెళ్తాం. ప్రాజెక్టులు త్వరగా పూర్తి చేయాలని కోరతామని అన్నారు.

## కోట్లు కొట్టేసిన వాళ్లపై జగన్‌కు ఎందుకంత ప్రేమ
### టీడీపీ సీనియర్ నేత వర్ల రామయ్య



**అమరావతి, జులై 18(నినాదం):** వివిధ కేసుల్లో వైసీపీ నేతలు జైలుకు వెళుతున్నారు. కొందరిపై కేసులు నమోదు అవడంతో ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నం చేస్తున్నారు. మరికొందరిని విచారించేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వైసీపీ నాయకులకు ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ అండగా నిలుస్తున్నారు. కేసులు ఎదుర్కోవాలంటూ ధైర్యం చెబుతున్నారు. అలాగే అధికార పార్టీ నేతలపై విమర్శలు కురిపిస్తున్నారు. తమ నేతలపై అక్రమంగా కేసులు పెడుతున్నారని మండిపడుతున్నారు. దీంతో టీడీపీ, జనసేన నేతలు కూడా జగన్‌కు, ఆ పార్టీ నాయకులు సైతం స్ట్రాంగ్ కౌంటర్ ఇస్తున్నారు. వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలపై తాజాగా టీడీపీ సీనియర్ నేత వర్ల రామయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. వల్లభనేని వంశీ, చెవిరెడ్డిని చూసి బాధేస్తుందని జగన్ వ్యాఖ్యలపై సెటైర్లు వేశారు. కోట్లు కొట్టేసిన వాళ్లపై ఎందుకంత ప్రేమ అని ఎందుకు అని ఆయన ప్రశ్నించారు. పోలీసులు ఏమాత్రం పట్టించుకోకపోయినా చెవిరెడ్డి అజ్ఞాతంలోకి వెళ్లిపోయేవారని చెప్పారు. పోసానిని చూసి గుండె చెరువైందని జగన్ చెబుతున్నారని, ప్రసన్న కుమార్ రెడ్డి మాటలు విని జగన్‌కు బాధ కలగలేదా అని వర్ల రామయ్య నిలదీశారు.

## భేతాళ కథల్లా బిఆర్ఎస్ అవినీతి!



కాళేశ్వరంపై కట్టుకథలు...ఫోన్ ట్యాపింగ్‌పై పిట్టకథలు...కారు రేసింగ్‌పై దబాయింపులు..అప్పులపై కాలర్ ఎగవేతలు...ఇలా చెప్పుకుంటూ పోతే అనేక అవినీతి కథలు భేతాళ కథల్లా తోసుకుని వస్తున్నాయి. కెసిఆర్ కుటుంబ పాలనలో జరగని అవినీతి లేదు. వారి బాగోతం అంతాఇంతా కాదు. అవన్నీ పక్కన పెట్టి మళ్లీ అధికారంలోకి రావడమెలా అన్నదే ఇప్పుడు వారు వేసుకున్న స్కెచ్. ప్రజలను మరోమారు బురిడీ కొట్టించాలి. తెలంగాణ సెంటిమెంట్‌ను రగిలించాలి. ఈ పద్దతిలో బిఆర్ఎస్ రాజకీయాలు నడుస్తున్నాయి. పదేళ్లపాటు రాష్ట్రాన్ని అడ్డదిడ్డంగా పాలించి, అక్రమాలకు పాల్పడి, అవినీతిని మూటకట్టుకుని, అక్రమంగా వేలకోట్లు సంపాదించి...రాష్ట్రాన్ని దివాళా తీయించిన కెసిఆర్ కుటుంబం ఇప్పుడు కాంగ్రెస్‌ను ఎలా పడగొట్టాలా అన్న ఆలోచనలో పడింది. రేవంత్‌ను విమర్శించడం, కాంగ్రెస్‌ను విమర్శించడంపనిగా పెట్టుకున్నారు. గంటకో అంశంతో తెరపైకి వస్తున్నారు. ఓ వైపు కెటిఆర్, మరోవైపు హరీష్ రావు..మధ్యలో కొందరు అప్పుడప్పుడూ వస్తుంటారు. వీరికంతా ఒకటే...విమర్శలతో ప్రభుత్వాన్ని బద్నాం చేయాలి. అర్జంటుగా గద్దెనెక్కాలి అన్న యావ. మరీముఖ్యంగా కెటిఆర్ ఈ విషయంలో చాలా తొందరగా ఉన్నారు. అందుకే మళ్లీ తమదే రాజ్యం అని విర్రవీగుతున్నారు. అవినీతిలో మునిగి తేలిని వారికి అధికారలేమి ఉక్కపోతగా మారింది. దీనిని భరించలేక పోతున్నారు. 18 నెలలు దాటడంతో ఇంకెంతకాలం అన్న రీతిలో అపసోపాలు పడుతున్నారు. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వంపై అదేపనిగా విమర్శలు ఎక్కుపెడుతోంది. కాంగ్రెస్ అవినీతి చేస్తే విమర్శించాల్సిందే. కానీ అవినీతిపరులు కాదు. తమ అవినీతి బయట పడకుండా, తమ అక్రమాలు ప్రజలు గుర్తించకుండా ఎదురుదాడి మార్గాన్ని బిఆర్ఎస్ నేతలు ఎంచుకున్నారు. హరీష్‌రావు, కెటిఆర్, నిరంజన్ రెడ్డి, జగదీశ్ రెడ్డిలు ఇందులో ప్రధాన భాగస్వాములుగా రోజూ విమర్శలు తప్ప మరో పనిలేకుండా సాగుతున్నారు. నవ్విపోదురు గాక నాకేంటి అన్న చందంగా పదేపదే ప్రజలను తప్పుదోవ పట్టించేలా విమర్శలు చేస్తూ కాలం వెళ్లబుచ్చుతున్నారు. విచారణలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదు. వాటికి సమాధానం చెప్పే ధైర్యం లేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వంలో అవినీతిని వెలుగులోకి తీసుకొస్తూనే ఉంది. రైతుబంధు కింద గుట్టలకు, వెంచర్లకు, హైవేలకు నగదును అందజేసిన ఘనత నాటి కెసిఆర్ ప్రభుత్వానిది. రైతుభరోసా కింద ఇప్పుడు అర్హులకే సాయాం అందించాలని సర్కార్ నిర్ణయించి అమలు చేస్తోంది. ఇలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా అర్హులైన రైతులకే సాయం అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనలు రూపొందించింది. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఏ పని చేసినా ఏదైనా పొరపాటు ఉందా లేదా అన్నది కూడా చూడకుండా భూతద్దం పెట్టి వెతికే పనిలో పడ్డారు. అప్పుడే బ్రహ్మాండం బద్దలు అయినట్లు.. తామంతా బంగారం తాపడం చేస్తే.. కాంగ్రెస్ వాళ్లు కరగనాకినట్లుగా గగ్గోలు పెడుతున్నారు. ప్రజలు వీరికి సిగ్గులేదా అని ఈసడించుకుంటున్న విషయాన్ని గమనించడం లేదు. అధికారమత్తులో పడ్డవారికి ప్రజల ఈజడింపులు కనిపించడం లేదు. ఉతికి ఆరేసినట్లు ఓడించినా బుద్ధి తెచ్చుకోవడం లేదు. కొందరు ఎమ్మెల్యేలు జారుకున్నారు. మొన్న పార్లమెంట్ ఎన్నికల్లో కర్రుకాల్చి వాతలు పెట్టారు. అయినా వారిలో మార్పు రావడం లేదు. ఇంకా ఎలాంటి వాతలు పెడితే మార్పు వస్తుందో ప్రజలు గుర్తించి, ఆపని చేయాల్సి ఉంది. దాదాపు ఏడున్నర లక్షల కోట్లు అప్పులు చేశారు. విద్యుత్ కొనుగోళ్లలో భారీ అవినీతికి పాల్పడ్డారు. అవినీతిపై విచరాణ జరక్కుండా కోర్టులకు ఎక్కారు. విచారణ జరపరాదని కోరుకున్నారు. విద్యుత్ ఒప్పందాలపై అవినీతి జరక్కుంటే ..కెసిఆర్ మహాశయుడు ఎందుకు విచారణ ఆపమన్నారో చెప్పడం లేదు. అవినీతి లేకుంటే బాజాప్తా కమిషన్ ముందు తన వాదన వినిపించ వచ్చు. కాళేశ్వరం అవినీతిలో ఇప్పటికే ఇంజనీర్లు పట్టుబడ్డారు. వారే వేలకోట్లు పోగేస్తే..ఇక అసలునాయకులు ఎంత బొక్కారో ప్రజలు గమనించాలి. ప్రజలు కేవలం కెసిఆర్ కుటుంబ అహంకారంతో విసిగిపోయి కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. ఇక్కడ కాంగ్రెస్‌తో ప్రేమతో పట్టం కట్టలేదని గుర్తించాలి. ముందుగా అర్జంటుగా బిఆర్ఎస్‌ను సాగనంపే ప్రక్రియలో కాంగ్రెస్‌కు ఓటేశారు.

ఈ విషయం తెలియకుండా ప్రజలు పొరపాటు కాంగ్రెస్‌కు ఓటేశారని ప్రజలను కూడా తప్పుపడుతున్నారు. నిజానికి కాంగ్రెస్ వారు అధికారం చేపట్టే నాటికి రాష్ట్రం ఏడున్నల లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయింది. ప్రతిపక్ష పార్టీల విమర్శలకు చెక్ పెడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తున్నారు. మహలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి పథకం కింద ప్రతి ఇంటికి 200 యూనిట్ల కరెంట్ బిల్లును ఉచితంగా అమలు చేస్తున్నారు. గ్యాస్ సిలిండర్‌కు రూ.500లను కూడా అమలు చేస్తూ పేద ప్రజల ఆర్థిక భారాన్ని తగ్గిస్తోంది. కానీ బిఆర్ఎస్ నేతలు ఆరింట ఒక్కటే అమలవుతోందని గుడ్డిగా విమర్శలు చేసి నవ్వులపాలు అవుతున్నారు. ఇక అన్నింటిని మించిన రైతు రుణమాఫీకి కూడా శ్రీకారం చుట్టింది. ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ 'రైతు రుణమాఫీ' అమలుకు శ్రీకారం చుట్టారు. ఏకకాలంలో రుణమాఫీ చేసి చూపారు. 2014 ఎన్నికల్లో తెలంగాణలోని రైతులందరికి లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని కేసీఆర్ చెప్పారు. అధికారంలోకి వచ్చాక విడతల వారీగా రూ.25వేల రూపాయలు చొప్పున లక్ష వరకు చేశారు. అది కూడా అరకొర రైతులకే లబ్ధి చేకూరింది. కేంద్ర ప్రభుత్వం అందజేసే ఫసల్ బీమాను కూడా అహంకారపూరిత ధోరణితో కేసీఆర్ రాష్ట్రంలో అమలు చేయలేదు. దీంతో పంట నష్టం వాటిల్లినప్పుడు ఎంతోమంది రైతులు ఆర్థికంగా చితికిపోయారు. తెచ్చిన అప్పులు కట్టలేక ఎంతో మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. వాటినీ కూడా గత ప్రభుత్వం దాచిపెట్టింది. రైతు బీమా కింద నగదును అందజేశారంటే ఎంతమంది అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకున్నారో అర్థం అవుతుంది. ఇంతేగాక రైతులకు సంకెళ్లు వేసిన ఘనత కూడా మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుంది.ప్రాజెక్టుల రీడిజైన్, నూతన ప్రాజెక్టుల నిర్మాణాల పేరిట రైతుల నుంచి భూములు లాక్కుని వారిని బజారున పడేసిన పాపం కూడా బీఆర్ఎస్‌కే దక్కుతుంది. నష్ట పరిహారం అడిగితే లాఠీలతో సమాధానం చెప్పిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. తెలంగాణ ఏర్పడినప్పుడు మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పులకుప్పగా మార్చారు. అదేమంటే ఆస్తులు సమకూర్చామని చెబుతున్నారు. ఆస్తులు మాత్రం కెసిఆర్ కుటుంబసభ్యులు సమకూర్చుకున్నట్లుగా ఉంది. అప్పులను తగ్గించుకుంటూ..వడ్డీల భారన్నా తగ్గించేలా ప్రణాళికలు వేయాల్సిందే. అలా చేయకుంటే కాంగ్రెస్ కూడా మూల్యం చెల్లించుకోక తప్పదు. అప్పులు తగ్గించుకునే క్రమంలో కొన్న పథకాల అమలును కూడా సమీక్షించాలి. గుదిబండ పథకాలకు పాతరేయకుంటే తెలంగాణ మరింతగా అప్పుల్లో కూరుకుపోగలదు.

# నిమిష ప్రియ కేసులో యెమెన్‌కు వెళతాం

## అనుమతి ఇవ్వాలని సుప్రీంకు మొర
## కేంద్రం వద్దకే వెళ్లాలని సుప్రీం సూచన

**న్యూఢిల్లీ,(నినాదం):** యెమెన్‌లో మరణశిక్ష ఎదుర్కొంటోన్న కేరళ నర్సు నిమిష ప్రియ కేసులో ఉత్కంఠ ఇంకా కొనసాగుతూనే ఉంది. ఇది అత్యంత సున్నితమైన వ్యవహారమని విదేశాంగశాఖ ప్రతినిధి చెప్పారు. తమవంతుగా ఉరిశిక్షను తప్పించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని ప్రకటించారు. ఈ కేసులో బాధిత కుటుంబంతో మాట్లాడేందుకు తమను యెమెన్‌కు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని నిమిష తరఫున బృందం సుప్రీంకోర్టును కోరింది. దీనిపై న్యాయస్థానం స్పందిస్తూ.. అందుకోసం కేంద్ర ప్రభుత్వం వద్దకే వెళ్లాలని సూచించింది. నిమిష ప్రియ కేసుపై తాజాగా అత్యున్నత న్యాయస్థానం మరోసారి విచారణ జరిపింది. ఈసందర్భంగా ఆమెకు మరణశిక్ష అమలును యెమెన్ తాత్కాలికంగా నిలిపివేసిన విషయాన్ని కేంద్రం ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లింది. ఈ కేసులో తమవైపు నుంచి చర్చలు కొనసాగుతున్నాయని కేంద్రం తరఫున అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి కోర్టుకు తెలిపారు. ఆమె క్షేమంగా స్వదేశానికి తిరిగి రావాలని ప్రభుత్వం కోరుకుంటుందన్నారు. ప్రభుత్వం స్పందనపై ధర్మాసనం సంతృప్తి వ్యక్తం చేసింది. నిమిష ప్రియ కేసులో కేంద్రం సాధ్యమైన ప్రయత్నాలు చేస్తోందని తెలిపింది. విచారణ సందర్భంగా నిమిష ప్రియ తరఫున న్యాయవాదుల బృందం కోర్టుకు ఓ అభ్యర్థన చేసింది. ఈ కేసులో బాధిత కుటుంబంతో సంప్రదింపులు జరిపేందుకు వీలుగా యెమెన్



వెళ్లేందుకు తమకు అనుమతి ఇవ్వాలని కోరింది. దీనిపై స్పందించిన ధర్మాసనం.. ప్రస్తుతం ఆ దేశానికి వెళ్లకుండా ప్రయాణ ఆంక్షలు ఉన్నందున దీనిపై కేంద్ర ప్రభుత్వమే నిర్ణయం తీసుకోవాల్సి ఉందని పేర్కొంది. ఇందుకోసం ప్రభుత్వం వద్ద అభ్యర్థన చేసుకునేలా పిటిషనర్లకు అనుమతి కల్పించింది. అనంతరం ఈ కేసు తదుపరి విచారణను ఆగస్టు 14వ తేదీకి వాయిదా వేసింది. యెమెన్ దేశస్థుడి హత్య కేసులో నిమిష ప్రియకు జులై 16న మరణశిక్ష అమలు చేయాల్సిఉండగా.. చివరి నిమిషంలో అక్కడి ప్రభుత్వం దీన్ని వాయిదా వేసింది. బ్లడ్ మనీపై బాధిత కుటుంబంతో చర్చలు జరిపేందుకు మరింత సమయం ఇవ్వాలని భారత ప్రభుత్వం చేసిన అభ్యర్థనకు ఆ దేశం సానుకూలంగా స్పందించింది. అయితే, ఈ బ్లడ్ మనీని తాము ఎప్పటికీ అంగీకరించబోమని బాధిత కుటుంబం చెబుతోంది. మరణించిన వ్యక్తి సోదరుడు ఈ విషయంలో శిక్ష అమలు కావాలని గట్టిగా కోరుకుంటున్నాడు. బ్లడ్‌మనీని అంగీకరించబోమని ఖరాఖండిగా చెప్పాడు. దీంతో ఏం జరుగుతుందోనన్న ఆందోళన నెలకొంది. దీంతో ఈ కేసు ఎలా ముగుస్తుందోనన్న ఉత్కంఠ నెలకొంది.

# హామీల అమలుతో రేవంత్ సత్తా

## పథకాలను గట్టెక్కించే యత్నం.. సత్తా చాటుకునే నేతగా ప్రయత్నం

**హైదరాబాద్,(నినాదం):** ఉచిత బస్సు వచ్చింది. రుణామాఫీ జరిగింది. కొత్త రేషన్ కార్డులు వచ్చాయి. ఇందిరమ్మ ఇళ్లు మొదలయ్యాయి. బిసిల రిజర్వేషన్లకు ఆర్డినెన్స్ తీసుకుని వస్తున్నారు. ఇలా ఒక్కో పథకాన్ని గట్టెక్కించేందుకు అధికార కాంగ్రెస్ బలాన్ని సమీకరించుకుంటోంది. ఇచ్చిన హామీల కోసం నానా తంటాలు పడుతోంది. ఎందుకంటే కెసిఆర్ పాలనలో లక్షల కోట్లు అప్పులు చేసి పెట్టిపోయారు. వాటి వడ్డీలు మోయలేని భారంగా మారాయి. వాటినీ తీర్చుకుంటూనే ముందుకు సాగాలి. సకాలంలో జీతాలు ఇవ్వాలి. సకాలంలో పెన్షన్లు ఇవ్వాలి. ఇవన్నీ ఓ విషమ పరీక్షగానే చూడాలి. అయితే ఇవన్నీ కాంగ్రెస్‌కు ఎక్కడ మంచి పేరు తెచ్చి పెడతాయో..స్థానిక ఎన్నికల్లో తమకు పరాభవం తప్పదేమో అన్న భయం ఇప్పుడు బిఆర్ఎస్‌లో ఆవరించింది. అందుకే బిఆర్ఎస్ నేతలు గగ్గోలు పెడుతున్నారు. చంద్రబాబుతో కుమ్మక్కయ్యారని అంటున్నారు. బనకచర్లతో తెలంగాణ వట్టిపోతుందని బాదుకుంటున్నారు. ఇలా రోజుకొక డ్రామాతో బిఆర్ఎస్ నేతలు ప్రజల ముందుకు వస్తున్నారు. రుణమాఫీ పూర్తిగా చేయలేదని కొందరికే అందిందని, అందరికీ అమలు కాలేదని అంటున్నారు. రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ప్రకటించి పారిపోయారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం అసాధ్యమని, ఈ విషయంలో రేవంత్ రెడ్డి యూటర్న్



తీసుకుంటారని బిఆర్ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావులు బలంగా నమ్మారు. అందుకే రాజీనామా అంటూ డ్రామాలకు తెరలేపారు. ఎన్ని మార్గదర్శకాలు పెట్టి ఫిల్టర్ చేసినా సరే అమలు అసాధ్యమని అనుకున్నారు. ఎందుకంటే బీఆర్ఎస్ హయాంలో రూ. లక్ష రుణమాఫీ చేయడానికి కేసీఆర్ ఐదేళ్లు తంటాలు పడ్డారు. అయినా పూర్తిగా రుణమాఫీ చేయకుండానే ఎన్నికలకు వెళ్లారు. కేసీఆర్ వల్ల కానిది రేవంత్‌రెడ్డి వల్ల అవుతుందా అన్న లెక్కలు వేసుకున్నారు. ఇప్పుడు రుణమాఫీ అమలు చేయడంతో ఆ ఇద్దరు ఆందోళన చెందారు. అందుకే కొత్త రాగాలతో విమర్శలకు దిగుతున్నారు. మార్గదర్శకాలు సరిగా లేవని, అందరు రైతులకు అందలేదని, ఇంకా పలు కారణాలతో తమ సహజసిద్ధమైన ధోరణిలో విమర్శలను సంధించారు. ఒక మంచిపని చేస్తుంటే అభినందించాలి. లోటుపాట్లు ఉంటే చర్చించాలి. సహేతుకమైన సలహాలు ఇవ్వాలి. కానీ విపక్షమంటే విమర్శించడం అన్న పద్ధతిలో బిఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారు. అయినా రేవంత్ రెడ్డి మాత్రం.. రెండు లక్షల రుణమాఫీని ఆగస్టు పదిహేనో తేదీలోపు చేస్తామని హామీ ఇచ్చారు. ఆ మేరకు అమలు చేసారు. కుటుంబాన్ని యూనిట్ గా తీసుకున్నప్పటికీ.. ఆ కుటుంబాల ప్రాతిపదకిగా రేషన్ కార్డులను జారీ చేస్తున్నారు. మెజార్టీ రైతుల్లో .. రైతు కుటుంబాల్లో రేవంత్ రెడ్డికి సానుకూలత పెరుగుతుందని చెప్పాలి. ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టు కునే దిశగా కీలక అడుగులు వేస్తున్నారు. ఆర్థిక పరమైన సమస్యను సులువుగానే అధిగమిస్తున్నారు. రుణమాఫీ చేయలేని బీఆర్ఎస్, బీజేపీ చెబుతూ వచ్చాయి. ఇప్పుడు అర్హుల్ని తగ్గించేశారని విమర్శలు గుప్పిస్తున్నారు. ధనవంతులకు రుణమాఫీ చేయకపోయినా వచ్చే వ్యతిరేకత ఏమీ ఉండదు. కానీ.. అర్హులైన వారికి అన్యాయం జరగనివ్వబోమని కాంగ్రెస్ సర్కార్ చెబుతోంది. మొత్తంగా అనేక సమస్యల మధ్య రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా రుణమాఫీ అమలుతో సమర్థత చాటుకున్నారు. అప్పుల రాష్ట్రంగా ఉన్న తెలంగాణను గాడిలో పెట్టేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోని మంత్రివర్గం నిరంతరం కృషి చేస్తోంది. సంక్షేమ పథకాలకు ముందస్తు ప్రణాళికతో నిధులు సమకూరుస్తోంది.

## కౌలు రైతులపై వివక్ష
## హక్కుల కోసం రైతుల ఆందోళన



**ఏలూరు,(నినాదం):** వ్యవసాయం గిట్టుబాటుకాక, ప్రైవేటు అప్పులతో రుణగ్రస్తులై విధిలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న కౌల్దార్లను అసలు రైతులుగానే గుర్తించట్లేదు. పంటల ఉత్పత్తిలో, ఏపీలో 16 లక్షల మంది కౌలు రైతులుంటారని ప్రభుత్వమే లెక్కలేసింది. 20 లక్షలకు పైమాటేనని రైతుసంఘాలు చెబుతున్నాయి. కౌలు రైతులకు సంస్థాగత పరపతి కల్పించే విషయంలో ప్రభుత్వాల వైఫల్యం ఆనవాయితీగా వస్తుండగా కౌలు రైతులకు బ్యాంక్ రుణాలని ప్రతి ఏటా చెబుతున్నా అమలు కావడం లేదన్నారు. వ్యవసాయంలో మార్కెట్ శక్తుల ఆధిపత్యం పెరగడం, భూసంస్కరణలు జరగకపోవడం వలన ఏపీలో కౌలు రైతుల సంఖ్య నానాటికీ పెరిగిపోతోంది. అంచనా వేసిన మేరకైనా సర్కారు కౌలు రైతులను గుర్తించి బ్యాంకు రుణాలిప్పించిందా అంటే అదీ లేదు. కౌలు రైతులు తమ హక్కుల కోసం దశాబ్దాల తరబడి పోరాడుతున్నారు. తమకు కనీసం సంస్థాగత పరపతి, ప్రభుత్వ పథకాలను వర్తింపజేయాలని కోరుతున్నారు. ప్రభుత్వాల చిన్నచూపునకు బ్యాంకుల సహాయ నిరాకరణ తోడవడంతో వ్యవసాయ పెట్టుబడుల కోసం కౌలు రైతులు పడుతున్న అగచాట్లు పడుతున్నారని కౌలురైతుల సంఘం నాయకుడు శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని చట్టాలు తీసుకుని వచ్చినా తమకు అండగా ఉండడం లేదన్నారు. రైతుల స్థితిగతులపై అధ్యయనం చేసిన జయతిఘోష్, కోనేరు రంగారావు కమిటీలు కౌల్దార్లకు బ్యాంక్ రుణాలిప్పించాలని సిఫారసు చేసినా పెద్దగా ఫలితం లేదు. ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కౌల్దార్లకు రుణ అర్హత కార్డు జారీకి చట్టం తెచ్చింది. భూయజమానితో సంబంధం లేకుండా రెవెన్యూ అధికారులు గ్రామ సభలు నిర్వహించి కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి. నేటికీ గ్రామాల్లో భూస్వాములు, పెత్తందార్ల ఆధిపత్యం కొనసాగుతున్నందున కౌల్దార్లుగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, పేదలకు కార్డులు రావట్లేదన్నారు. బ్యాంకులు కౌలు రైతుల రుణాలే ఎన్‌పిఏలుగా పేర్కొంటే ప్రభుత్వం కూడా దానిని అంగీకరించడం సరికాదని శ్రీనివాస్ అన్నారు. రుణమాఫీకి సవాలక్ష కొర్రీలు పెట్టింది. వడ్డీ మాఫీ, వడ్డీ రాయితీ పథకాల గురించి చెప్పనవసరం లేదు. ఎల్ఇసి లేని వారికి సాగు ధృవీకరణ పత్రాలన్నా పెద్దగా ఉపయోగం లేదు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్త అవసరం



**ఏలూరు,(నినాదం):** సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారులు అన్నారు. గ్రామాల్లో పారిశుధ్యాన్ని నివారించకపోతే ప్రజలు వ్యాధులబారిన పడాల్సి వస్తుందన్నారు. పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు, ఈవోఆర్‌డీలు గ్రామాల్లో పారిశుద్ధ్యంపై తగిన దృష్టి సారించాలన్నారు. అలాగే పంచాయతీ అధికారులు పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలని ఆదేశించారు. డ్రైన్ల నిర్వహణపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించడానికి పంచాయతీ అధికారులే కారణమన్నారు.ఆర్అండ్ బీ, పంచాయతీ రాజ్, నీటిపారుదల శాఖాధికారులు గుత్తేదారులతో పనులను చేయించాలన్నారు. ముఖ్యమంత్రి హామీలకు సంబంధించి ఏ పనులు పెండింగులో ఉన్నాయో తెలియజేస్తే పైఅధికారులతో తాను మాట్లాడి అనుమతులు మంజూరు చేయిస్తానని చెప్పారు.

# భారత తొలి స్వాతంత్ర్య సమరయోధుడు మంగళ్ పాండే

## మంగళ్ పాండే జయంతి



బ్రిటిష్ పాలన నుంచి విముక్తి కోసం అలనాడు జరిగిన పోరాటంలో ఎందరో ధీరులు ప్రాణాలర్పించారు. తెల్ల దొరలపై యుద్ధాన్ని ప్రకటించిన తొలి స్వాతంత్ర్య సమర యోధుడు మంగళ్ పాండే. ప్రాణాలకు లెక్కచేయక (బ్రిటీష్ వారి మీద తుపాకీ ఎక్కు పెట్టిన ధైర్యవంతుడు.

బ్రిటిష్ వారి పెత్తనానికి తలవొగ్గి వాళ్ళు చేస్తున్న అరాచకాలు, అవమానాలు మౌనంగా భరించిన భారతీయుల ఆలోచనలను స్వేచ్ఛా స్వాతంత్ర్యాల వైపు మళ్లించిన ఘనత నిజంగా మంగళ్ పాండేదే.

బ్రిటిష్ రాజ్ నుండి దేశాన్ని విడిపించేందుకు తన ప్రాణాలను అర్పించిన స్వాతంత్ర్య సమర యోధుడుగా మంగళ్ పాండే భారత చరిత్రలో ప్రసిద్ధి చెందాడు. 1857 నాటి తిరుగు బాటులో ఆయన కీలక పాత్ర పోషించాడు. మూడు పదుల వయసుకు చేరకుండానే ఉరికంబం ఎక్కేందుకు ఏమాత్రం వెనకడుగు వేయని ధైర్యవంతుడు, తన త్యాగం దేశంలోని యువతను మేల్కొలుపు తుందని, విశ్వసించాడు. తన ఆత్మ త్యాగం మరిందరో వీరులకు స్ఫూర్తిని కలిగిస్తుందని, అలా స్ఫూర్తిని పొంది భరతమాత దాస్య విముక్తికి అంకితం అవుతారని, ఆ దిశగా యత్నం చేస్తారని భావించాడు. సుమారు రెండు శతాబ్దాలు మన దేశాన్ని పాలించిన శ్వేత జాతీయులపై తిరుగు బాటును ప్రకటించిన తొలి స్వాతంత్ర్య సమర యోధుడు మంగళ్ పాండే. మంగళ్ పాండే 1827 జూలై 19 న నేటి ఉత్తర ప్రదేశ్ నందు గల ఫైజాబాద్ జిల్లాలోని సుర్హపుర అను గ్రామంలో ఒక సాంప్రదాయ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించాడు. 22 సంవత్సరాల వయసులో మంగళ్ పాండే తనకు తెలిసిన వ్యక్తి ద్వారా తాను సిపాయిగా చేరాడు. శిక్షణ అనంతరం పాండేని 34 బెంగాల్ రెజిమెంట్ లోని 6వ కంపెనీకి సిపాయిగా పంపించారు. సెలవులకు ఇళ్లకు వెళ్లి వచ్చిన సైనికుల ద్వారా బ్రిటీషు వారి దోపిడీలు, దేశమంతటా చెలరేగుతున్న స్వాతంత్ర్య ఉద్యమం గురించి వార్తలు అందుతుండేవి. దేశంలోని వివిధ ప్రాంతాలలో ఉన్న స్థానిక పాలకులు సంఘటితంగా బ్రిటీషు వారిపై 1857 మే 31 న తిరుగుబాటు జరపాలని నిర్ణయించుకున్నారు. ఈ తిరుగు బాటుకు నాయకత్వం వహించిన వారిలో ఝాన్సీ రాణి లక్ష్మిబాయి, తాంతియా తోపే, బహదూర్ షా తదితరులు ఉన్నారు. తుపాకీ తూటాల తయారీలో గోవు, పంది కొవ్వు వాడుతున్న విషయం సైనికులకు తెలిసి లోలోపల రగిలి పోయారు. గోమాంసం వాడకం గురించి తెలుసుకున్న మంగళ్ పాండే ఉడికి పోయి, తోటి సైనికులతో తిరుగు బాటుకు పథకం వేశాడు. ఈ విషయం బ్రిటీషు అధికారులు మార్చి 29 న గుర్తించారు. తమ తమ తుపాకీలను సిద్ధంగా ఉంచుకొని, కన్పించిన బ్రిటీషు అధికారినల్లా కాల్చి పారేయాలని తోటి సైనికులందర్నీ ఉత్తేజ పర్చాడు. ఈ లోగా అధికారి వాగ్ రావటం మంగళ పాండే అతని మీద తూటా పేల్చటం జరిగింది, కానీ అది గురితప్పి అతని గుర్రానికి తగిలింది. చేతి పిస్టల్ తో కాల్పులు జరిపాడు వాగ్. తప్పించుకున్న మంగళ్ పాండే తిరగబడి, తన తుపాకీ తో కొట్టబోయాడు. అప్పటికే చేరుకున్న శార్జంట్ హ్యూసన్ వచ్చి పాండే చేతిలోని తుపాకీని నెట్టి పారేశాడు. పాండేను అరెస్ట్ చేయమని అధికారులు ఆదేశించినా ఎవ్వరూ ముందుకు రాలేదు. తెల్లవారి చేతికి చిక్కటం ఇష్టం లేక, తన తుపాకీతో తానే కాల్చుకాగా, ఆ బుల్లెట్ గాయం చేసింది, కానీ ప్రాణం తీయలేదు. తర్వాత భయంతో అతన్ని బ్రిటిషు అధికారులు సమీపించి ఆస్పత్రికి తరలించారు. వారం రోజుల్లో కోలుకున్న మంగళ్ పాండే మీద రాజద్రోహం, తిరుగుబాటు నేరాలు మోపి కోర్టులో హాజరు పరిచారు. వీలైనంత త్వరగా విచారణ ముగించటం, ఉరిశిక్ష విధించటం ఆంగ్లేయ పాలకుల దుర్నీతికి పరాకాష్ఠ. అదే జరిగింది. విచారణలో మంగళ్ పాండే ధైర్యంగా ఇలా ప్రకటించాడు... "నేను చేసిన తిరుగుబాటు నా దేశం కోసం, నా ధర్మం కోసం చేశాను. ఇది నా స్వప్రేరణతో నా మాతృభూమి కోసం చేశాను, అంతే కానీ దీనికి మరెవ్వరినీ బాధ్యులని చేయొద్దు". విచారణ పూర్తిచేసి, ఏప్రిల్ 18న ఉరితీయాలని ఉత్తర్వులు జారీ చేశారు. అప్పటికే తిరుగుబాటు వార్త వ్యాపించి, అనేక రెజిమెంట్లలో చైతన్యం మొదలయ్యింది. మరో వైపు అనేక రాజ సంస్థానాలు, సంస్థానాల్లోని ప్రజలు తిరుగుబాటుకు ఏకమయ్యారు. భారత దేశమంతా ప్రథమ స్వతంత్ర్య సంగ్రామానికి తెర లేచింది. మంగళ్ పాండే ఉరి ప్రభావంతో సైనికుల్ని అణచి వేయటానికి ఏప్రిల్ 8 నే ఉరిశిక్షను అమలు చేశారు. మంగళ్ పాండే ప్రభావమున్న సైనిక కంపెనీని పూర్తిగా రద్దు చేశారు.

2005 లో మంగళ్ పాండే పై ఒక హిందీ సినిమా తీసారు. భారత ప్రభుత్వం మంగళ్ పాండే గౌరవార్థం, అక్టోబరు 5, 1984 న ఒక తపాళా దీని చిత్రకారుడు ఢిల్లీ కి చెందిన సి.ఆర్. ప్రకాశ్.బిళ్ళను విడుదల చేసింది.

భారత దేశ స్వాతంత్ర్య పోరాటపు తొలిసారి తిరుగుబాటు బావుటా ఎగురవేసిన వీరునిగా, మంగళ్ పాండే... 1857 నాటి తిరుగు బాటుకు మూలమైన వాడు, బ్రిటీష్ సిపాయిగా పనిచేస్తూ బ్రిటీష్ పాలకుల మీద తిరుగు బాటు చేసిన సాహసిగా, తొలి స్వాతంత్ర్య సమర యోధుడిగా చిర కాలం గుర్తుండి పోతాడు.

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...**
**9440595494**

# భారత జలాంతర్గాముల అసమాన సేవలు

సింధుశాస్త్ర భారత నౌకాదళానికి చెందిన సింధుఘోష్-తరగతి డీజిల్-ఎలక్ట్రిక్ జలాంతర్గామి. దీనిని ఐ.ఎన్.ఎస్ సింధు శస్త్ర అని కూడా పిలుస్తారు, దీని సంకేత నామం %టా%65. దీనిని అక్టోబరు 14, 1999న ప్రారంభించారు. జూలై 19, 2000న నౌకాదళంలో చేర్చారు. ఇది ఒక ముఖ్యమైన సంఘటన, తద్వారా ఇది భారత నౌకాదళానికి కొత్త జలాంతర్గామిని చేర్చింది. భారతీయ నౌకా దళం భారత సాయుధ బలగాలలో ఒక శాఖ. దేశ రాష్ట్రపతి దీనికి అధిపతిగా వ్యవహరిస్తారు. 5000 మంది నౌకా వైమానిక దళ సభ్యులు, 2000 మంది నౌకా దళ కమెండోలతో సహా యుద్ధ సన్నద్ధంగా ఉండే 55,000 మంది సభ్యులు గలిగి ప్రపంచంలో 5వ పెద్ద నౌకాదళంగా వుంది. భారత నౌకా దళం 155 నౌకల్ని కలిగి ఉంది. ఆసియాలో జెట్ యుద్ధ విమానాల్ని కలిగి ఉన్న విమాన వాహక నౌకని, నడిపే ఏకైక నావికా దళం.భారత రక్షణ వ్యవస్థలో భాగమయిన భారత నావికా దళం (ఇండియన్ నేవీ) కేవలం దేశరక్షణకే కాకుండా మానవతా సహాయాలకు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించి నపుడు సహాయం కొరకు భారత ప్రభుత్వం నేవీని వినియోగిస్తుంది.

ఇండియన్ నేవీలో 16 సబ్‌మెరైన్‌లు (జలాంతర్గాములు) ఉన్నాయి. ఇందులో ఎక్కువ రష్యా, జర్మనీలనుండి కొనుగోలు చేసినవి. ఇందులో ప్రధాన మయినవి సింధుఘోష్ తరగతికి చెందినవి. ఈ తరగతిలో మొత్తం 10 సబ్‌మెరైన్‌లు ఉన్నాయి. వీటి బరువు 3,000 టన్నులు. ప్రతి సబ్‌మెరైన్‌లో 220 కిమీ దూరంలోపు ఉన్న నౌకల పైన ప్రయోగించ గలిగే మిస్సైళ్ళు ఉన్నాయి. ఈ సబ్‌మెరైన్‌లు సముద్రంలో 300 మీటర్ల లోతువరకు వెళ్లగలగి, 18 నాట్ల వేగంతో 45 రోజుల పాటు సముద్ర ఉపరితలాన్ని చేరుకోకుండా ప్రయాణించ గలవు. 1985 నుండి అణు సబ్‌మెరైన్‌లను నిర్మించడానికి కల్పాక్కం వద్ద ఉన్న అణు కేంద్రంతో కలసి నేవీ కృషి చేస్తున్నది. 2010 నాటికి 6,000 టన్నులు బరువు కలిగి, పూర్తి అణు సామర్థ్యం కలిగిన సబ్‌మెరైన్‌ను, 2010-2025 నాటికి ఇలాంటివి మరో నాలుగు నిర్మించడానికి అవసరమైన చర్యలు చేపట్టడం జరిగింది.

## ఐ.ఎన్.ఎస్. సింధుశస్త్ర" జలాంతర్గామి భారతీయ నౌకా దళంలో చేరిన రోజు

భారత నౌకాదళం లోని అన్ని యుద్ధ నౌకలకు ముందు 'ఇండియన్ నేవల్ షిప్' (ఐ.ఎన్.ఎస్), జలాంతర్గాములకు ముందు 'ఇండియన్ నేవల్ సబ్ మెరైన్ (ఐ.ఎన్.ఎస్.) ' అని చేరుస్తారు.

నీటిలో మునిగి ప్రయాణం చెయ్యగల వాహనం. వివిధ దేశాల నావికా రక్షణ దళాల్లో జలాంతర్గామి ఒక ముఖ్య భాగం. జలాంతర్గామిని మొదటగా మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో విస్తృతంగా ఉపయోగించారు. జలాంతర్గాములు అనేక రకాలైన మిషన్లను చేపట్ట గలవు. యాంటీ-సర్ఫేస్ వార్‌ఫేర్, యాంటీ- సబ్‌మెరైన్ వార్‌ఫేర్, ఇంటెలిజెన్స్ సేకరణ, మైన్ లేయింగ్, తీర ప్రాంతాల్లో నిఘా తదితర మిషన్లు చేపట్టవచ్చు.

భారత నౌకాదళంలో చేరిన కొన్ని జలాంతర్గాములు - వాటి తేదీల వివరాలు ఇలా ఉన్నాయి...

ఐ.ఎన్.ఎస్.సింధుధ్వజ్... 12 జనవరి,1987, ఐ.ఎన్.ఎస్. షల్కి ...07 ఫిబ్రవరి 1992, ఐ.ఎన్.ఎస్. సింధుఘోష్ ...30 ఏప్రిల్ 1986,

ఐ.ఎన్.ఎస్. షంకుల్ ....28 మే 1994, ఐ.ఎన్.ఎస్. సింధువీర్...11 జూన్ 1988, ఐ.ఎన్.ఎస్. సింధుశస్త్ర...19 జూలై 2000,

ఐ.ఎన్.ఎస్. వగ్లి ....10 ఆగష్టు 1974, ఐ.ఎన్.ఎస్. వేల ....31 ఆగష్టు 1973, ఐ.ఎన్.ఎస్. శాతవాహన... 21 డిసెంబర్1974,

ఐ.ఎన్.ఎస్. షిషుమార్...22 సెప్టెంబరు1986, ఐ.ఎన్.ఎస్. సింధురాజ్ ...20 అక్టోబరు 1987,

ఐ.ఎన్.ఎస్. సింధురత్న...19 నవంబరు 1988, ఐ.ఎన్.ఎస్. షంకుష్ ...20 నవంబరు1986,

ఐ.ఎన్.ఎస్. సింధుకీర్తి ...09 డిసెంబరు1989, ఐ.ఎన్.ఎస్. సింధు



విజయ్...17డిసెంబర్1990,

ఐ.ఎన్.ఎస్.సింధు కేసరి... 19డిసెంబర్1988, ఐ.ఎన్.ఎస్.సింధు రక్షక్ ...24 డిసెంబర్1997, ఐ.ఎన్.ఎస్ విరాట్...27 సంవత్సరాల సేవ తరువాత 2016 లో ఈ నౌకను నౌకాదళం నుండి విరమింప జేసారు. 2013 లో ఐ.ఎన్.ఎస్ విక్రమాదిత్య కమిషను కాకముందు, విరాట్‌యే భారత నౌకాదళపు ఫ్లాగ్‌షిప్ నౌక. పని విరమించే ముందు వరకూ ఇది ప్రపంచం లోనే అత్యంత పాత విమాన వాహక నౌక. 1959 లో బ్రిటిషు నౌకాదళంలో హెచ్ ఎం ఎస్ హెర్మేస్‌గా చేరిన ఈ నౌకను 1987లో భారత్ కొని, 1987 మే 12 న ఐ ఎన్ ఎస్ విరాట్‌గా పేరు పెట్టింది. ఐ.ఎన్.ఎస్వి విక్రమాదిత్య...విక్రమాదిత్య భారత్ రష్యా నుండి కొనుగోలు చేసిన విమాన వాహక నౌక. కీయెవ్ తరగతికి చెందిన అడ్మిరల్ గోర్ష్‌కోవ్ విమాన వాహక నౌకను విక్రమాదిత్యగా పునర్నిర్మించారు. ఇది 2013 లో భారతీయ నౌకాదళం లోకి ప్రవేశించింది.

ఐ.ఎన్.ఎస్. విక్రాంత్ (2013)...భారత్‌లో నిర్మించిన మొదటి విమాన వాహక నౌక. 2013 లో దీన్ని నిర్మించారు. ఇది తేలిక పాటి విమాన వాహక నౌక.

ఐ.ఎన్.ఎస్ చక్ర...అణు జలాంతర్గామి...ఐఎన్ఎస్ అరిహంత్ ...న్యూక్లియర్ సబ్‌మెరైన్.

న్యూక్లియర్ మిస్సైల్స్‌ను ప్రయోగించే సబ్‌మెరైన్ల కోసం ఇక్కడ సముద్ర గర్భంలో అధునాతన బెర్తులు రూపుదిద్దు కుంటున్నాయి.

విశాఖపట్నం కేంద్రంగా స్వదేశీ పరిజ్ఞానంతో తొలి న్యూక్లియర్ సబ్‌మెరైన్ అరిహంత్ నిర్మాణం జరిగింది. సముద్రంపైన, భూమిపైన యుద్ధం చేయగల ఐఎన్ఎస్ జలాశ్వతో పాటు అణు ఇంధనంతో పనిచేసే సబ్‌మెరైన్ ఐఎన్ఎస్ చక్ర ఇక్కడి నుంచే సేవలు అందిస్తోంది.

చైనా వద్ద 56 సబ్‌మెరైన్లు ఉండగా మన దగ్గర 14 మాత్రమే వున్నాయి. చైనా ఇప్పటికే ఐదు న్యూక్లియర్ సబ్‌మెరైన్లను సమకూర్చు కోగా మనం తొలి న్యూక్లియర్ జలాంతర్గామి (అరిహంత్) నిర్మాణంలో ఉన్నాయి.

ఫ్రెంచ్ నావికాదళ రక్షణ, ఇంధన సంస్థ డీసీఎన్ఎస్ రూపొందించిన జలంతార్గములను భారత నేవీ ఫోర్స్ ప్రాజెక్ట్ 75లో భాగంగా ముంబైలోని మజగాన్ డాక్ లిమిటెడ్ (ఎండీఎల్) నిర్మిస్తోంది. ఆరు స్కార్పీన్ క్లాస్ జలాంతర్గాము ల్లోని మొదటిదైన ఐఎన్ఎస్ కల్వరిని 2017 డిసెంబర్‌లో భారత నావికాదళం లోకి ప్రవేశ పెట్టారు. ఇది డీజిల్ ఎలక్ట్రిక్ అటాక్ జలాంతర్గామి. 2017లో ప్రవేశపెట్టిన ఐఎన్ఎస్ ఖండేరి రెండవది కాగా.. మూడోది ఐఎన్ఎస్ కరంజ్ 2018 నేవీ దళంలో చేరింది. ఇక, నాల్గోది ఐఎన్ఎస్ వెలా 2019 నుంచి సేవలందిస్తుంది. శత్రు దేశాల క్షిపణులు, జలాంతర్గాముల కళ్లుగప్పే స్టెల్త్ సాంకేతిక పరిజ్ఞానంతో, ప్రాజెక్ట్ 75లో భాగంగా రూపొందించిన ఐదో స్కార్పీన్ తరగతి జలాంతర్గామి ఇటీవలే మజగావ్ డాక్ వద్ద అరేబియా సముద్ర జలాల్లో జల ప్రవేశం చేసింది. ప్రస్తుతం సబ్‌మెరైన్ వ్యవస్థను పటిష్ఠం చేసేందుకు చర్యలు జరుగు తున్నాయి. ఇందులో భాగంగా రాబోవు 30 సంవత్సరాలలో 24 సబ్‌మెరైన్‌లు నేవీ అమ్ముల పొదిలో చేరబోతున్నాయి. ప్రస్తుత మార్పులను బట్టి హిందూ మహాసముద్ర ప్రాంతంలోని అన్ని దేశాలలో భారత నావికా దళం అత్యంత బలమయినదిగా తయారవుతున్నదని చెప్పవచ్చు.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

## వర్షాకాలంలో
# ఈ హెర్బల్ టీ ట్రై చేయండి



### ఆ వ్యాధులకు చెక్ పెట్టండి..

వర్షాకాలం వచ్చిందంటే అనేక రకాల వ్యాధులు కూడా వస్తాయి. చల్లని గాలి, తడి బట్టలు, వాతావరణంలో తేమ మన రోగనిరోధక శక్తిని ప్రభావితం చేస్తాయి. ఈ సీజన్‌లో జలుబు, దగ్గు, కడుపు ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయి.ఇది మాత్రమే కాదు ఈ సమయంలో చాలా మంది చర్మ దద్దుర్లు, దురద, ఫంగల్ ఇన్ఫెక్షన్లు, కాలేయ సమస్యలతో కూడా ఇబ్బంది పడుతారు. అటువంటి పరిస్థితిలో మీ కుటుంబంలోని పిల్లలు, పెద్దలు ఈ వ్యాధుల నుండి సురక్షితంగా ఉండాలని అనుకుంటే.. మీ ఆహారంలో ఆయుర్వేదాన్ని చేర్చుకోవాలి. ముఖ్యంగా ఈ హెర్బల్ టీ శరీరాన్ని డీటాక్సిఫై చేయడంలో సహాయపడటమే కాకుండా వర్షాకాలంలో వచ్చే అనేక వ్యాధుల నుండి మిమ్మల్ని రక్షిస్తుంది.

**హెర్బల్ టీ కి కావాల్సిన 8 పదార్థాలు :**
తులసి ఆకులు రోగనిరోధక శక్తికి సహజ కవచం
అల్లం  జలుబు, జీర్ణక్రియకు పరిష్కారం
పిప్పలి జీర్ణక్రియ, దగ్గుకు దివ్యౌషధం
దాల్చిన చెక్క  రక్తంలో చక్కెర నియంత్రణ, కొవ్వును కరిగిస్తుంది.
లవంగాలు యాంటీ బాక్టీరియల్ శక్తికి మూలం
యాలకులు  రుచితో పాటు జీర్ణక్రియకు సహాయపడుతుంది
పసుపు పొడి శరీర నిర్విషీకరణ మరియు శోథ నిరోధక శక్తి
**నీరు  జీవితానికి ఆధారం**
నిమ్మరసం విటమిన్ సి సమృద్ధిగా ఉండడంతో పాటు రుచిలో మెరుగ్గా ఉంటుంది.ఈ పదార్థాలన్నింటినీ నాలుగు కప్పుల నీటిలో వేసి తక్కువ మంట మీద మరిగించాలి. ఈ మిశ్రమం రెండు కప్పులకు వచ్చినప్పుడు దాన్ని వడపోసి కప్పులో పోసుకోవాలి. ఇప్పుడు దానికి కొన్ని చుక్కల నిమ్మరసాన్ని జోడించవచ్చు. ఇది ప్రతి సిప్‌తో మీ ఆరోగ్యాన్ని బలపరుస్తుంది.

**ఈ హెర్బల్ టీ ప్రయోజనాలు :**

**బలమైన రోగనిరోధక శక్తి**
వర్షాకాలంలో వైరల్ ఫీవర్ , జలుబు ప్రమాదం చాలా మందిని వేధిస్తుంది. అటువంటి పరిస్థితిలో ఈ హెర్బల్ టీ ని ప్రతిరోజూ తీసుకుంటే మీ రోగనిరోధక శక్తి బలోపేతమవుతుంది. పదే పదే అనారోగ్యానికి గురికాకుండా ఉంటారు.

**జీర్ణక్రియ మెరుగ్గా..**
అల్లం, పిప్పలి ఉండటం వల్ల ఈ టీ జీర్ణక్రియకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ముఖ్యంగా వర్షంలో.. కడుపు నొప్పి, విరేచనాలు లేదా గ్యాస్ సమస్యలు సర్వసాధారణం. ఈ టీ తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. కడుపు తేలికగా అనిపిస్తుంది.

**బరువు తగ్గడంలో..**
మీరు బరువు తగ్గడానికి ట్రై చేస్తుంటే.. ఈ హర్బల్ టీ ని తీసుకోవడం గొప్పగా ఉంటుంది. ఇందులో ఉండే దాల్చిన చెక్క, పసుపు జీవక్రియను వేగవంతం చేస్తాయి. ఎక్కువసేపు ఆకలిగా అనిపించదు. దీంతో అటోమేటిక్‌గా బరువు తగ్గుతారు.

**శరీరం డీటాక్సిఫై..**
ఎక్కువగా వేయించిన ఆహారం తినడం, బయటి నీరు త్రాగడం, చెడు అలవాట్ల కారణంగా శరీరంలో విషపదార్థాలు పేరుకుపోతాయి. ఈ మూలికా టీ ఆ విషపదార్థాలను తొలగించి.. శరీరాన్ని శుభ్రపరుస్తుంది. మలబద్ధకం, గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలు కూడా తొలగిపోతాయి.

# వర్షాకాలంలో పిల్లలకు స్కిన్ కేరింగ్ టిప్స్

## ఈ 4 నూనెలతో మసాజ్ చేస్తే ఆరోగ్యం



వర్షాకాలం మొదలైంది. వేడి వాతావరణం, అనేక వ్యాధుల నుండి ఉపశమనం కలిగిస్తుంది. కానీ, ఈ సీజన్‌లో ఇన్ఫెక్షన్ ప్రమాదం చాలా పెరుగుతుంది. ఇది మీ పిల్లలను ఎక్కువగా ప్రభావితం చేస్తుంది.వర్షాకాలం జలుబు, దగ్గు వంటి ఫ్లూకు కారణమవుతుంది. ఉష్ణోగ్రతలో వేగవంతమైన మార్పుల కారణంగా బలహీనమైన రోగనిరోధక శక్తి ఉన్నవారు చాలా త్వరగా వ్యాధుల బారిన పడతారు. ఈ సీజన్‌లో పిల్లలు చాలా త్వరగా వ్యాధుల బారిన పడటానికి ఇదే కారణం. రెయినీ సీజన్‌లో ముఖ్యంగా 10 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లల పట్ల మరింత జాగ్రత్తగా ఉండాలని వైద్యులు కూడా సలహా ఇస్తున్నారు. మీ పిల్లల ఆరోగ్యాన్ని ఎలా జాగ్రత్తగా చూసుకోవాలో ఇక్కడ తెలుసుకుందాం.. వర్షాకాలంలో శిశువు చర్మాన్ని రక్షించడం కూడా చాలా ముఖ్యం. ఎందుకంటే, ఈ సీజన్‌లో చర్మ సమస్యలు కూడా ఎక్కువగా వస్తుంటాయి. చర్మంపై దద్దుర్లు, చర్మ అలెర్జీలు తరచూ వేధిస్తుంటాయి. వాటిని నివారించేందుకు సహజ నూనెలను తప్పనిసరిగా వాడుతూ ఉండాలి. ఎప్పటికప్పుడు శిశువు చర్మానికి తేమ, బాహ్య మెరుపును అందించడం చాలా ముఖ్యమైన విషయం. చిన్నారుల్లో ఈ చర్మ సంబంధిత సమస్యలను నివారించేందుకు సరైన నూనెలు, బేబీ మసాజ్ ఆయిల్స్ మంచి ఫలితానిస్తాయి. కానీ, శిశువు చర్మం చాలా మృదువుగా ఉంటుంది. మార్కెట్లో లభించే చాలా ఉత్పత్తులు కెమికల్ ఆధారితంగా ఉంటాయి. కాబట్టి, మన పిల్లల శరీరంపై ఎలాంటి హాని కలిగించని సరైన వస్తువులను ఎంచుకోవడం తప్పనిసరి.వర్షాకాలంలో మీ చిన్నారి సున్నితమైన చర్మాన్ని పొడిబారనివ్వకుండా అందమైన ఈ రెయినీ సీజన్‌ను ఎలా సద్వినియోగం చేసుకోవాలో చూద్దాం. వారి సున్నితమైన చర్మాన్ని ప్రశాంతపరిచే, ఉపశమనం కలిగించే, రక్షించే 4 సహజ నూనెలు గురించి ఇక్కడ తెలుసుకుందాం.కొబ్బరి నూనె  ఇది ఎల్లప్పుడూ శ్రేయస్కరమైనది. చర్మానికి సున్నితత్వాన్ని కలిగిస్తుంది. తేలికైనది, చర్మానికి లోతుగా తేమను అందిస్తుంది. ఎక్కువ సమయంపాటు చర్మాన్ని తాజాగా, తేమతో ఉంచుతుంది.అశ్వగంధ నూనె %-% ఆయుర్వేదం అశ్వగంధను శక్తివంతమైన ఔషదంగా పేర్కొంది. అశ్వగంధతో కలిపిన నూనె కండరాలను సడలించడానికి, మంచి నిద్రను ప్రోత్సహించడానికి, చర్మం సహజ స్థితిస్థాపకతకు మద్దతు ఇస్తుంది.స్వీట్ ఆల్మండ్ ఆయిల్ విటమిన్ సమృద్ధిగా ఉన్న బాదం ఆయిల్ చర్మం పొడిబారడం, చికాకును అరికట్టడానికి అనువైనది. ఇది శరీరం సులభంగా గ్రహించబడుతుంది. సున్నితమైన శిశువు చర్మానికి చాలా మేలు చేస్తుంది.నువ్వుల నూనె  బేబీ కేర్‌లో సాంప్రదాయకంగా అందరూ వాడేది నువ్వుల నూనె. ఇది శరీరానికి వెచ్చదనాన్ని, పోషణను అందిస్తుంది. చర్మానికి రక్షణను అందిస్తుంది. దీని సహజ యాంటీఆక్సిడెంట్ లక్షణాలు చర్మ అవరోధాన్ని బలోపేతం చేయడంలో సహాయపడతాయి.వర్షాకాలంలో శిశువు చర్మాన్ని పోషకాలతో, తేమతో, రోజంతా మృదువుగా ఉంచడానికి అవసరమైన నాలుగు సూపర్ ఆరోగ్యకరమైన ఈ నూనెలను తప్పనిసరిగా అవసరమైన వారు వాడటం ఉత్తమం అంటున్నారు నిపుణులు.

## పచ్చి బాదంపప్పు తింటే
# అనారోగ్యం మీ చెంతనే.. దూరం పెట్టాల్సిందే..

ప్రతి ఒక్కరూ బాదం పప్పును రకరకాలుగా తీసుకుంటారు. చాలా మంది పచ్చిగా తింటారు, కొందరు నానబెట్టి తినడానికి ఇష్టపడతారు. బాదంపప్పులో విటమిన్ ఇ, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్, ఒమేగా 6 ఫ్యాటీ యాసిడ్స్, ప్రొటీన్స్, డైటరీ ఫైబర్ ఉంటాయి.పచ్చి బాదంపప్పును సమతుల్య పరిమాణంలో తింటే ప్రయోజనకరంగా ఉంటుంది, కానీ దానిని అధికంగా తీసుకోవడం 4 విధాలుగా హానికరం. మరి అవేంటో ఇప్పుడు చూద్దాం..పోషకాల శోషణలో ఇబ్బందులు.. పచ్చి బాదం పప్పులను ఎక్కువగా తినడం వల్ల మన శరీరం కొన్ని రకాల పోషకాలు గ్రహించలేని పరిస్థితి ఏర్పడుతుంది. ఎందుకంటే ఆకుపచ్చ బాదంలో టానిన్ ఉంటుంది. ఇది మన జీవక్రియకు ఆటంకం కలిగిస్తుంది.కాలేయానికి నష్టం.. పచ్చి బాదం పప్పులను ఎక్కువగా తింటే జీర్ణవ్యవస్థపై ప్రభావం చూపుతుంది. కాలేయంపైనా ప్రభావం పడుతుంది. ఎసిడిటీ వంటి సమస్యలు తలెత్తుతాయి. కడుపు ఉబ్బరం వంటి సమస్యలు ఉత్పన్నమవుతాయి.మైగ్రేన్ ఉన్నవారు తినొద్దు.. మైగ్రేన్‌తో బాధపడేవారు పచ్చి బాదం ఎక్కువగా తినకూడదు. ఒకవేళ ఎక్కువగా తింటే ఆ సమస్య మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. బాదం పప్పులో అనేక సమ్మేళనాలు ఉంటాయి. దీని కారణంగా శరీరంలో అనేక రసాయన ప్రతిచర్యలు జరుగుతాయి. అందుకే పచ్చి బాదం పప్పును తినొద్దని వైద్యులు కూడా సూచిస్తారు.కిడ్నీ సమస్యలు.. బాదం పప్పు అతిగా తింటే.. కిడ్నీల్లో రాళ్లు ఏర్పడే ప్రమాదం ఉంది. ఇందులో ఆక్సలేట్ ఉన్నందున కిడ్నీ సమస్యలతో బాధపడేవారు బాదం పప్పును తినకూడదని వైద్యులు సూచిస్తారు.



## రోజుకో ఖర్జూరం
## తింటే ఇన్ని లాభాలా..?



కమ్మటి ఖర్జూరం రుచిగా ఉండటమే కాదు. ఆరోగ్యానికి కూడా చాలా మంచిదని దాదాపు అందరికీ తెలిసిందే. రోజూ ఒక ఖర్జూరం తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి.రోజూ నానబెట్టిన ఖర్జూరం తినడం ద్వారా చాలా ఆరోగ్య సమస్యల నుంచి బయటపడవచ్చు. ఖర్జూరంలో ఎన్నో పోషకాలు, విటమిన్స్ ఉంటాయి. ముఖ్యంగా ఖర్జూరంలో ఉండే పోషకాలు.. రక్త పోటుని నియంత్రిస్తాయి. కాబట్టి బీపీ ఉన్నవాళ్లు ఇవి తినడం చాలా మంచిది. అంతేకాదు రక్తం తక్కువ ఉండటం వాళ్ళు రోజు ఒక ఖర్జూరం తినడం వల్ల.. శరీరానికి రక్తం బాగా పడుతుంది. అన్నిటికన్నా ముఖ్యంగా ఖర్జూరంలో ఉండే విటమిన్స్ ఎముకలకు బాగా బలాన్ని ఇస్తుంది.ఖర్జూరంలో ఉండే అధిక ఫైబర్ .. మలబద్ధకాన్ని పూర్తిగా దూరం చేస్తుంది. రోజూ ఖర్జూరం తినేవారికి గుండె రోగాలు వచ్చే ఛాన్స్ కూడా తక్కువగా ఉంటుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఖర్జూరంలోని ఫైబర్, పొటాషియంతో పాటూ విటమిన్లు రక్తపోటును అదుపులో ఉంచుతాయి. ఖర్జూరాలు మలబద్ధకాన్ని నివారించడంతో పాటూ జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. ఖర్జూరాల్లోని యాంటీ ఆక్సిడెంట్లు గుండె ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిని అదుపులో ఉంచడంలో ఖర్జూరాలు సాయం చేస్తాయి.ఖర్జూరాలు తినడం వల్ల బరువు నియత్రణలో ఉంటుంది. ఖర్జూరాల్లోని విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి. రోజూ ఖర్జూరాలు తీసుకోవడం వల్ల ఎముకల వ్యాధుల నుంచి ఉపశమనం కలుగుతుంది. రోజూ ఖర్జూరాలు తీసుకోవడం వల్ల కేన్సర్ వంటి వ్యాధుల ప్రభావం తగ్గుతుంది. ఈ విషయాలన్నీ అవగాహన కోసం మాత్రమే. ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.

## వారెవ్వా.. వేపాకులా మజాకా..?

ఉదయాన్నే వేపాకులు నమలడం వల్ల జీర్ణ ఆరోగ్యం మెరుగుపడుతుంది. మలబద్ధకం, అసిడిటీ, అజీర్తి వంటి సమస్యల నుంచి దూరంగా ఉండొచ్చు అంటున్నారు ఆరోగ్య నిపుణులు.వేపాకులు రక్తాన్ని శుభ్రపరచడంలో సాయపడతాయి. వేపాకులు నమలడం వల్ల రక్తంలోని మలినాలు తొలగిపోతాయి. రక్తం డీటాక్సిఫై అవుతుంది. ఉదయాన్నే కొన్ని వేపాకులు నమలడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. డయాబెటిస్‌తో బాధపడేవారు రెగ్యులర్‌గా వేపాకులు నమలడం మంచిది.ఉదయాన్నే వేపాకులు నమలడం వల్ల నోటి ఆరోగ్యం మెరుగుపడుతుంది. నోటిలోని చెడు బ్యాక్టీరియా తొలగుతుంది. దీంతో నోటి దుర్వాసన తగ్గుతుంది. చిగుళ్లు బలంగా మారుతాయి. వేపాకుల్లో యాంటీ మైక్రోబియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు అధికంగా ఉంటాయి. ఇవి ఇమ్యూనిటీని పెంచడంలో సాయపడతాయి. వేపాకులు నమలడం వల్ల శరీరంలో మలినాలు అన్నీ తొలగుతాయి. దీంతో కాలేయంపై ఒత్తిడి తగ్గుతుంది. కాలేయ పనితీరు మెరుగుపడుతుంది.



## వెండి ధరల ధగధగల ముందు బంగారం కూడా బేజారు..!



గోల్డ్ ఈజ్ ఆల్వేస్ గోల్డ్. గోల్డు ఓల్డయ్యే సమస్యే లేదు. ఆర్నమెంట్ సెక్టార్‌లో పుత్తడికుండే ప్రయారిటీ ఎవర్‌గ్రీన్. కానీ.. ఇవాళారేపూ పసిడిమాతల్లి మధ్యతరగతికి దొరక్కుండా కొండెక్కి కూర్చుంది.ఇవాళ్టికివ్వాళ దేశీయంగా 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర బంగారం ధర 99 వేల 340 రూపాయలు. కొనబోతే కొరివిని తలపిస్తోంది. అందుకే మిడిల్‌క్లాసోడి నెక్స్ట్ ఛాన్స్‌గా మిగిలిందల్లా రజతమేగా! ఏదైనా శుభకార్యానికో, పర్వదినానికో కొనుక్కోవాలంటే వెండివైపే ఆశగా చూస్తున్నాడు సగటు కస్టమర్. కానీ.. ఆ వెండి కూడా అంత ఈజీగా దొరకనంటోంది.ఇప్పటికిప్పుడు వెండి కిలో అక్షరాలా లక్షా 15 వేల 136 రూపాయలు. రెండురోజుల కిందట జూలై 16న దేశీయ సానుకూల పరిస్థితుల కారణంగా లక్షా 14 వేల దగ్గర క్లోజైన వెండి.. తర్వాతి రోజు లక్షా పాతిక వేలను టచ్ చెయ్యడంతో బంగారమే బిత్తరచూపులు చూసింది. మళ్లీ దిగొచ్చి లక్షా పదహారు వేల దగ్గర నిలబడింది రజత మాయ. కానీ.. పెరుగుతున్న డిమాండ్‌తో పాటే ధరల్లో కూడా వెండి దూసుకుపోవడం ఖాయం. ఇదే దూకుడు కంటిన్యూ ఐతే.. కిలో వెండి ధర లక్షా 40 వేల టచ్ చేసినా ఆశ్చర్యం లేదని, 2026 నాటికి కిలో వెండి రెండు లక్షలకు చేరుతుందని అంచనా కడుతోంది బులియన్ మార్కెట్.వెండి ధరలు ఈ స్థాయిలో పెరగడం చరిత్రలో ఇదే మొదటిసారి.గత ఏడాదితో పోల్చి చూస్తే వెండి ధర దాదాపు 30 నుంచి 40 శాతం పెరిగింది. ఈ ఏడాది జనవరి నుంచి బంగారానికి దీటుగా వెండి ధరలు కూడా పైపైకే చూస్తున్నాయి. వెండికి ఆభరణాల మార్కెట్‌తో పాటు.. పారిశ్రామిక ఉత్పత్తిలో కూడా డిమాండెక్కువ. ఎలక్ట్రిక్ వాహనాలు, సోలార్ ప్యానల్స్, కొన్ని ఎలక్ట్రానిక్ వస్తువుల తయారీలోనూ వెండిని వాడతారు. ఒక్క గ్రీన్ కార్ తయారవ్వాలంటే కనీసం 80 గ్రాములు వెండి కావాలి. మామూలు కారుకు 40 గ్రాముల సిల్వర్ అవసరం. పైగా.. వెండి ప్రొడక్షన్ తగ్గడం కూడా ధరల పెరుగుదలకు మరో కారణం.మొదట్లో వెండి మీద ఇన్వెస్ట్‌మెంట్ కోసం ఎగబడ్డారు. సిల్వర్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ మార్గంలో డిజిటల్ పెట్టుబడులు కూడా వెల్లువెత్తాయి.

# రూ.1 లక్ష పెడితే రూ.20 లక్షల లాభం..

## జీవితాన్నే మార్చేసిన స్కీమ్స్!

ఈ రోజుల్లో డబ్బు సంపాదించేందుకు రకరకాల మార్గాలున్నాయి. తక్కువ ఇన్వెస్ట్‌మెంట్‌తో ఎక్కువ లాభాలు వచ్చే పథకాలు ఎన్నో ఉన్నాయి. స్కీమ్స్ మాత్రం కేవలం లక్షతోనే 20 లక్షల రూపాయల వరకు లాభాలు తెచ్చి పెట్టింది.ఇందు కోసం చాలా మంది ఇన్వెస్టర్లు లార్జ్ క్యాప్ మ్యూచువల్ ఫండ్స్ ఎంచుకుంటుంటారు. ఈ ఫండ్స్ తమ పెట్టుబడులను లార్జ్, స్థిరమైన వృద్ధి గల కంపెనీల్లో ఇన్వెస్ట్ చేస్తుంటాయి. పెద్ద కంపెనీలు మార్కెట్ అనిశ్చితులు, ఆర్థిక మాంద్యం వంటి పరిస్థితుల్లోనూ బలంగా నిలబడగలే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. మీరు లార్జ్ క్యాప్ ఫండ్స్ పథకాల్లో ఇన్వెస్ట్ చేస్తే మీ డబ్బులు బలమైన బ్యాలెన్స్ షీట్లు, బలమైన మేనేజ్‌మెంట్, స్థిరమైన నగదు నిర్వహణ ఉన్న కంపెనీల్లోకి వెళ్తాయి.గత 20 సంవత్సరాల్లో రెండు ఫండ్స్ హైరిటర్న్స్ అందించాయి. ఇన్వెస్టర్ల సంపదను 20 రెట్లు పెంచాయి. లక్ష రూపాయలు పెట్టిన వారికి రూ.20 లక్షలు అందించాయి. ఫండ్స్ ఇండియా, ఏస్ ఎంఫ్ రీసర్చ్ డేటా ప్రకారం.. గత 20 ఏళ్లలో దేశంలోనే కేవలం 2 ఫండ్స్ మాత్రమే ఇన్వెస్టర్ల సంపదను 20 రెట్లు పెంచాయి. అవే ఆదిత్య బిర్లా సన్ లైఫ్ లార్జ్ క్యాప్ ఫండ్, హెచ్‌డీఎఫ్‌సీ లార్జ్ క్యాప్ ఫండ్. ఈ రెండు ఫండ్స్ రూ.1 లక్షల పెట్టుబడిని 20 ఏళ్లలో రూ.20 లక్షలు చేశాయి. గత 20 ఏళ్లలో ఆదిత్య బిర్లా సన్ లైఫ్ లార్జ్ క్యాప్ ఫండ్ 21.1 రెట్లు రిటర్న్స్ అందించింది.ఈ స్కీమ్ సీఈజీఆర్ రేటు 16.5 శాతంగా ఉంది. అంటే ప్రతి ఏడాది 16.5 శాతం చొప్పున రిటర్న్స్ అందిస్తూనే వచ్చింది. ఇక హెచ్‌డీఎఫ్‌సీ లార్జ్ క్యాప్ ఫండ్ 20 ఏళ్లలో 20.1 రెట్ల మేర లాభాలు అందించింది. ఈ స్కీమ్ సీఏజీఆర్ రేటు 16.2 శాతంగా ఉంది.ఆదిత్య బిర్లా సన్ లైఫ్ లార్జ్ క్యాప్ ఫండ్ గత 10 ఏళ్లలో మంచి రాబడులే అందించింది. ఈ స్కీమ్ 10 ఏళ్ల సీఏజీఆర్ రేటు 12.60 శాతంగా ఉంది. ఇన్వెస్టర్ల సంపదను 3.3 రెట్లు పెంచింది. ఇక 15 ఏళ్లలో సీఏజీఆర్ రేటు 13.30 శాతంగా ఉండగా పెట్టుబడులను 6.5 రెట్లు అందించింది. ఇక హెచ్‌డీఎఫ్‌సీ లార్జ్ క్యాప్ ఫండ్ రిటర్న్స్ చూసుకుంటే గత 10 ఏళ్ల సీఏజీఆర్ రేటు 13.10 శాతంగా ఉంది. పెట్టుబడులను 10 ఏళ్లలో 3.4 రెట్లు పెంచింది. అలాగే గత 15 సంవత్సరాల రాబడులు చూస్తే సీఏజీఆర్ రేటు 12.60 శాతంగా ఉండగా పెట్టుబడిని 5.9 రెట్లు పెంచింది.



# మూడు నెలల్లో రూ.26 వేల కోట్లు..


## దుమ్మురేపిన రిలయన్స్ ఇండస్ట్రీస్..

ముఖేష్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్ అదరగొట్టింది. 2025-26 ఆర్థిక ఏడాది మొదటి త్రైమాసికంలో అద్భుత లాభాలతో దుమ్మురేపింది. కంపెనీ నికర లాభం 78.32శాతం పెరిగి రూ.26,994 కోట్లకు చేరుకుంది.గత ఏడాది ఇదే త్రైమాసికంలో ఇది రూ.15,138 కోట్లుగా ఉంది. కానీ ఈ సారి రూ.10వేల కోట్ల అధిక లాభం వచ్చింది. కంపెనీ మొత్తం ఆపరేంటింగ్ ఆదాయం కూడా పెరిగింది. రిలయన్స్ ఆపరేటింగ్ ప్రాఫిట్ గతేడాది తొలి త్రైమాసికంలో రూ.2,36,217 కోట్లుగా ఉంది. ఇప్పుడు రూ.2,48,660 కోట్లుగా ఉంది. ఈ లెక్కన 5.27% వృద్ధిని నమోదు చేసింది.కంపెనీ లాభాలపై ముఖేష్ అంబానీ సంతోషం వ్యక్తం చేశారు. 2026 ఆర్థిక ఏడాదిని మెరుగైన పనితీరుతో ప్రారంభించినట్లు తెలిపారు. 2026 మొదటి త్రైమాసికంలో, కంపెనీ మొత్తం ఆపరేటింగ్ ఆదాయం గత సంవత్సరంతో పోలిస్తే గణనీయంగా పెరిగిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక పరిస్థితి చాలా అస్థిరంగా ఉందని.. రిటైల్ వ్యాపారంలో తమ కస్టమర్ల సంఖ్య 358 మిలియన్లకు పెరిగినట్లు చెప్పారు. తమ పనితీరులోనూ మెరుగుదల ఉన్నట్లు తెలిపారు. "మేము మా సొంత బ్రాండ్‌లపై ఎక్కువ దృష్టి పెడుతున్నాం. తద్వారా భారతీయులకు మంచి ఉత్పత్తులను అందించగలుగుతున్నాము. మా రిటైల్ వ్యాపారం అన్ని రకాల అవసరాలను తీర్చడానికి మరింత బలంగా మారుతోంది" అని అంబానీ అన్నారు.

**జియో కొత్త సేవలు**
జియో ఈ త్రైమాసికంలో ఒక పెద్ద మైలురాయిని సాధించిందని జియో ఇన్ఫోకామ్ చైర్మన్ ఆకాష్ అంబానీ అన్నారు. తమ 5%+% కస్టమర్ బేస్ 20 కోట్లు దాటిందని, హెూమ్ సర్వీస్ కస్టమర్ల సంఖ్య 2 కోట్లు దాటినట్లు చెప్పారు. జియో వినియోగదారుల కోసం జియోగేమ్స్ క్లౌడ్, జియోపీసీ వంటి సేవలను తక్కువ ధరలకే తీసుకొస్తున్నట్లు తెలిపారు. తద్వారా భారతదేశంలో డిజిటల్ సేవలను ప్రోత్సహించవచ్చన్నారు. జియో బలమైన సాంకేతిక మౌలిక సదుపాయాలను నిర్మిస్తోందని ఆకాష్ తెలిపారు.

**రిటైల్ వ్యాపారం**
రిలయన్స్ రిటైల్ ఆదాయం రూ. 84,171 కోట్లకు పెరిగింది. ఇది గతేడాది కంటే 11.3శాతం ఎక్కువ. కంపెనీ ఆపరేటింగ్ ప్రాఫిట్ కూడా రూ. 6,381 కోట్లకు పెరిగింది.



**రిలయన్స్ జియో**
జియో 200 మిలియన్ల 5 సబ్‌స్క్రైబర్స్ మార్క్‌ను దాటింది. హెూమ్ బ్రాడ్‌బ్యాండ్ కనెక్షన్‌లు కూడా 2 కోట్లు దాటాయి. ఇప్పుడు ప్రపంచంలోనే అతిపెద్ద ఫిక్స్‌డ్ వైర్‌లెస్ యాక్సెస్ సర్వీస్‌గా నిలుస్తోంది. జియో ప్లాట్‌ఫామ్‌ల ఆపరేటింగ్ ఆదాయం 24శాతం పెరిగి రూ.18,135 కోట్లకు చేరుకుంది.

## పెట్టుబడిదారులకు
# పెద్ద గిఫ్ట్ ఇవ్వబోతున్న పతంజలి..
## మొదటి సారిగా కీలక నిర్ణయం




బాబా రాందేవ్ కంపెనీ పతంజలి ఫుడ్ తన పెట్టుబడిదారులకు బంపర్ గిఫ్ట్ ఇవ్వబోతోంది. కంపెనీ గురువారం బోనస్ షేర్లను ఇస్తున్నట్లు ప్రకటించింది. కంపెనీ డైరెక్టర్ల బోర్డు సమావేశంలో ఈ నిర్ణయం తీసుకుంది.2:1 నిష్పత్తిలో బోనస్ షేర్లను ఇవ్వాలని బోర్డు సిఫార్సు చేసింది. అంటే, కంపెనీలో 1 వాటా (రూ. 2 విలువ) ఉన్న వాటాదారులకు 2 కొత్త షేర్లు (రూ.2 విలువ) ఉచితంగా ఇవ్వనుంది.ఈ బోనస్ షేర్ పథకం వాటాదారుల ఆమోదంపై ఆధారపడి ఉంటుంది. దీని కోసం కంపెనీ తన నిల్వలను ఉపయోగిస్తుంది. కంపెనీ త్వరలో రికార్డ్ తేదీని ప్రకటిస్తుంది. ఆ తేదీ నాటికి వాటాదారుల పేర్లు కంపెనీ రికార్డులలో ఉండాలి. తద్వారా వారు బోనస్ షేర్లను పొందవచ్చు.ఈ పథకం కింద కంపెనీ దాదాపు 72,50,12,628 కొత్త షేర్లను జారీ చేస్తుంది. బోనస్ తర్వాత కంపెనీ మొత్తం వాటా మూలధనం రూ.145 కోట్ల నుండి రూ. 217.50 కోట్లకు పెరుగుతుంది. మార్చి 31, 2025 నాటి బ్యాలెన్స్ షీట్ ప్రకారం, ఈ బోనస్ ఇష్యూ కోసం కంపెనీ వద్ద తగినంత నిల్వలు ఉన్నాయి. కంపెనీ మూలధన విముక్తి నిల్వ రూ. 266.93 కోట్లు, సెక్యూరిటీల ప్రీమియం రూ.4704.37 కోట్లు, సాధారణ నిల్వ రూ. 418.15 కోట్లు. బోర్డు సమావేశం జరిగిన రోజు నుండి రెండు నెలల్లోపు అర్హత కలిగిన వాటాదారుల ఖాతాలకు బోనస్ షేర్లు జమ అవుతాయి. ప్రస్తుత వాటాదారులకు ప్రయోజనం చేకూర్చడానికి, మార్కెట్లో కంపెనీ వాటాల ద్రవ్యతను పెంచడానికి ఈ చర్య తీసుకుంటోంది.

బోనస్ షేర్లు అంటే ఏమిటి?
బోనస్ షేర్లు అంటే కంపెనీ తన ప్రస్తుత వాటాదారులకు ఉచితంగా ఇచ్చే అదనపు షేర్లు. ఈ షేర్లు కంపెనీ నిల్వల నుండి అందిస్తుంది. ఇది కంపెనీ మొత్తం షేర్ల సంఖ్యను పెంచుతుంది. అలాగే షేర్ ధర అదే నిష్పత్తిలో తగ్గుతుంది. కానీ కంపెనీ మొత్తం విలువ అలాగే ఉంటుంది. ఇది కంపెనీ మంచి ఆర్థిక స్థితికి, వాటాదారులకు బహుమతిగా పరిగణిస్తారు.

మార్చి 2025 త్రైమాసిక ఫలితాలు:
పతంజలి ఫుడ్స్ స్వతంత్ర నికర లాభం మార్చి 2025 త్రైమాసికంలో 74% పెరిగి రూ.358.53 కోట్లకు చేరుకుంది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో ఇది రూ.206.31 కోట్లు. కంపెనీ కార్యాచరణ ఆదాయం కూడా రూ.9,744.73 కోట్లకు పెరిగింది. గత ఏడాది రూ.8,348.02 కోట్లు. 2024-25 పూర్తి ఆర్థిక సంవత్సరానికి కంపెనీ నికర లాభం రూ.1,301.34 కోట్లుగా ఉంది. గత ఏడాది రూ.765.15 కోట్లు. మొత్తం ఆదాయం రూ.34,289.40 కోట్లుగా ఉంది. గత ఏడాది రూ.31,961.62 కోట్లు.

స్టాక్ కదలికలు:
గత ఏడాది కాలంలో కంపెనీ స్టాక్ 19% కంటే ఎక్కువ లాభపడింది. అలాగే ప్రస్తుతం రూ.1,862.35 వద్ద ట్రేడవుతోంది. అయితే ఇది ఇప్పటికీ దాని 52 వారాల గరిష్ట స్థాయి రూ.2,030 (సెప్టెంబర్ 2024) కంటే దాదాపు 8% తక్కువగా ఉంది. జూలై 2024లో దీని 52 వారాల కనిష్ట స్థాయి రూ.1,541.

## నారాయణ పాఠశాలలో క్యాబినెట్ ఇన్‌స్టలేషన్ కార్యక్రమం



**అల్వాల్, జూలై 18 (నినాదం):** అల్వాల్‌లోని నారాయణ పాఠశాల క్యా బినేట్ ఇన్ స్టలేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ ఏ రాఘవేందర్ రెడ్డి, ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల తరపున హెడ్ బాయ్. హెడ్ గర్ల్. వివిధ క్యాబినెట్ మెంబర్స్ ను అనుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం పురుషోత్తం రెడ్డి, ప్రిన్సిపాల్ ఉమా నాగలక్ష్మి, ఈ కిడ్స్ కోఆర్డినేటర్ అంబికా, ఏడి శైలజ, టెన్త్ ఇంచార్జ్ రామకృష్ణ, ఈ కిడ్స్ వైస్ ప్రిన్సిపాల్ హర్షిత ఈ ఛాన్స్ వైస్ ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి, మరియు విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కైసర్‌నగర్‌లో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, జూలై 18 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్,కైసర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్, స్థానిక పార్టీ నేతలు ప్రజలు, సంబంధిత అధికారులతో కలిసి పర్యటించారు. కైసర్ నగర్ అభివృద్ధిలో భాగంగా మజీద్-ఇ-రెహ్మానియా నుండి గణేష్ కట్ట రోడ్డు చివరి వరకు 54 లక్షలతో సిసి రోడ్డు మంజూరు చేయించారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ గారు సిసి రోడ్లు మంజూరైన బస్తిలో బస్తివాసులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో,ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ముందుకెళ్తున్నారని పేర్కొన్నారు.కైసర్ నగర్ అభివృద్ధికి ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్ళిన వెంటనే స్పందిచారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం తరుపున వారికి కృతజ్ఞతలు తెలిపారు.రానున్న రోజుల్లో కైసర్ నగర్ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మహమ్మద్ తౌసిఫ్ అహ్మద్,మహమ్మద్ దావూద్, అబ్దుల్ జమీల్, మహమ్మద్ జబ్బార్, మహమ్మద్ సలీం, మహమ్మద్ మహమూద్, మహమ్మద్ ఖుద్దుస్, రాములు, నర్సాగౌడ్, భవాని అక్క, మహమ్మద్ అలీమ్, మహబూబ్, హబీబ్ గార్లతో పాటు కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండుగ ఏర్పాట్లను పరిశీలించిన బొంతు శ్రీదేవి యాదవ్



**నాచారం, జులై 18 (నినాదం) :** కుషాయిగూడ కాటమయ్య ఆలయం మరియు చర్లపల్లి మహంకాళి ఆలయంలో బోనాల పండుగ సందర్భంగా జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించిన జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్. అలాగే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బోనాల ఉత్సవాలు సాగేలా అవసరమైన చర్యలు తీసుకుంటూ (శానిటేషన్,ఎలక్ట్రికల్,వాటర్,ట్రాఫిక్ ఇంజనీరింగ్, హైడ్రా, ఎంటమాలజీ ) మరియు ఇతర విభాగంలోని అధికారులను సమన్వయం పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలి అని కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ అధికారులను ఆదేశించడం జరిగింది.

# కేంద్ర, రాష్ట్ర సంక్షేమ పథకాల అమల్లో పారదర్శకత

### సమస్యలను చర్చించడానికి కాకుండా పరిష్కరించడానికి సమావేశాలు జరగాలి

### మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్





**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,జులై18(నినాదం):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అమలు పరుస్తూ బలహీనవర్గాల ప్రజలకు చేయూత నందించడంతో పాటు, జిల్లాను అభివృద్ధి దిశగా నడిపించడమే కాకుండా సమస్యలను చర్చించడానికి కాకుండా పరిష్కరించడానికి సమావేశమవ్వాలని మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు, జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ దిశ కమిటీ ఛైర్మన్ ఈటెల రాజేందర్ తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ దిశ సమావేశానికి మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు, జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ దిశ కమిటీ ఛైర్మన్ ఈటెల హాజరై అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి కమిటీ సభ్యులు మేడ్చల్ ఎంఎల్ఏ మల్లారెడ్డి, మల్కాజిగిరి ఎంఎల్ఏ మర్రి రాజశేఖర్ రెడ్డి, ఉప్పల్ ఎంఎల్ ఏ బండారి లక్ష్మారెడ్డి, మెంబరు సెక్రటరీ జిల్లా కలెక్టరు మను చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీ ఛైర్మన్ ఈటెల రాజేందర్ జిల్లాలోని అన్ని శాఖల ద్వారా కేంద్ర, రాష్ట్ర పథకాల అమలును, పురోగతిని సమీక్షించారు. జిల్లాలో సంక్షేమ శాఖల వారీగా నిర్వహిస్తున్న పథకాల లబ్దిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలన్నారు. అధికారులు చేసే పనుల ద్వారా వ్యవస్థ పై ప్రజలకు విశ్వాసం కల్పించాలన్నారు. ఎక్కువగా పరిష్కారం కాని సమస్యల పై దృష్టి కేంద్రీకరించి పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అనే వ్యత్యాసం చూపకుండా ప్రజలకు సత్ఫలితాలు చేకూరేలా చూడాలన్నారు. జిల్లాలోని జవహర్ నగర్, బాలాజీ నగర్ లలో డబుల్ బెడ్ రూం ఇళ్ల సముదాలలో త్రాగునీరు, విద్యుత్తు,రోడ్లు, రవాణ, డ్రైనేజీ వంటి మౌళిక వసతుల కొరత ఉన్నదని, అక్కడ నివసించే ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఛైర్మన్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వారికి అన్ని సౌకర్యాలు కల్పించేందుకు వీలైనంత త్వరగా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా డబుల్ బెడ్ రూం ఇళ్ల దగ్గర ఒక అంగన్ వాడీ సెంటర్, వైద్య సదుపాయం కల్పించాలన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పథకం ద్వారా జిల్లాలో గ్రామణ పేదలకు 17911జాబ్ కార్డులు అందించి 19322 మందికి రూ. 10.89 లక్షల వేతనలు అందించామని డిఆర్డిఏ ఇంఛార్జి పిడి కాంతమ్మ వివరించారు. దీన్ దయాల్ అంత్యోదయ యోజన జాతీయ గ్రామీణ జీవనోపాధుల మిషన్ కింద 2025-26 ఆర్థిక సంవత్సరానికి జిల్లాలో మొత్తం 3498 ఎస్ హెచ్ జి గ్రూపుల ద్వారా 821 యూనిట్లకు 4930.79 కోట్ల లక్ష్యం కాగా జూలై 2025 నాటికి 618యునిట్లకు గాను 38.85 కోట్లతో 75.27 శాతం లక్ష్యాన్ని సాధించామన్నారు. దీన్ దయాళ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్యయోజన క్రింద జిల్లాలో ఇప్పటి వంకు 2598 మంది అభ్యర్థులకు వివిధ కోర్సులలో శిక్షణ అందించి 1804 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందిన్నారు. జాతీయ సామాజక సహాయ పథకం కింద వృద్దాప్య, వితంతు, వికలాంగుల వంట 11 కేటగిరిలకు గాను కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రతి నెల 1,42,873 మంది కి రూ. 34,43,43,184/- ఫింఛన్లు అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఇప్పటి వంకు పపూరైన ప్రధాన మంత్రి ఆవాస్యోజన పథకం కిందరెండు పడక గదులు ఇళ్ల నిర్మాణంలో 30068 పూర్తి కాగా, అందులో 29094 ఇళ్లను లబ్దిదారులకు కేటాయించడం జరిగిందని, ఇంకా 974 ఇళ్లు కేటాయించవలసి ఉన్నాయన్నారు. జాతీయ పట్టణ జీవనోపాధ మిషన్ కింద మెప్మా ద్వారా పట్టణ పేదల పేదరికం తగ్గించేందుకు వీధి వ్యాపారాల పథకం లో 3273 మందికి ఉపాధికల్పించడం జంగిందన్నారు. సమగ్ర శిక్షా అభియాణ్ పథకం కింద జల్లాలో 507 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలలో 87,054 మంది విద్యార్థులు చదువుతున్నారని వీరికి మధ్యాహ్న భోజనుం, యూనిఫాం అందంచడం జరుగుతుందన జిల్లా విద్యాశాఖ అధాకారి తెలిపారు. జిల్లాలోని వివిధ శాఖల పథకాల పురోగతి వివరాలు తెలిపిన అనంతరం ఛైర్మన్ వారి వారి శాఖలకు సంబంధించిన సలహాలు సూచనలు అందజేస్తూ ఏలాంటి సమస్యలు ఉన్న కలెక్టరు ద్వారా తన దృష్టికి తీసుకురావాలని, అవసరమైన నిధులకు, పనులకు ప్రతిపాదనలు సమర్పించాలని జల్లా అధకారులకు సూచించారు. అదే విధంగా ప్రభుత్వ పథకాల ద్వారా ప్రతి పేదవారికి లబ్ది చేకూర్చేందుకు జిల్లాయంత్రాంగం అన్ని వేళల కృషి చేయాలని అందుకు అవసరమైన పూర్తి సహకారం అందిస్తామని ఛైర్మన్ ఈటెల రాజేందర్ తెలిపారు. ఎంపఎల్ఏలు తమ తమ నియోజకవర్గాల సమస్యలను ఛైర్మన్, కలెక్టరు దృష్టికి తెస్తూ తగిన సలహాలను సూచనలను వివరించారు. ప్రజా ప్రతినిధుల సలహాలను, సూచనలను తప్పక పరిగణిస్తూ, సమస్యలను పరిష్కరిస్తామని జిల్లాను అభివృద్ధి దిశలో ముందుకు తీసుకెళతామని జిల్లా కలెక్టరు మను చౌదరి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జీహెచ్‌ఎంసీకి స్వచ్ఛ సర్వేక్షన్- 2024-25 అవార్డు

### జీహెచ్‌ఎంసీ కమిషనర్ కర్ణన్‌కు అవార్డు ప్రధానం



**కాప్రా, జూలై 18( నినాదం):** స్వచ్ఛ సర్వేక్షన్ 2024-25 స్వచ్ఛ నగరంగా జిహెచ్ఎంసి దేశవ్యాప్తంగా 6వ స్థానంలో నిలిచింది. 10 లక్షల జనాభా కేటగిరిలో దేశవ్యాప్తంగా 20 నగరాలను ఎంపిక చేయగా , అందులో జిహెచ్ఎంసి ఆరవ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఇక గురువారం ఢిల్లీలో జరిగిన స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డుల ప్రధానోత్సవం లో... కేంద్ర పట్టణాభివృద్ధి గృహ నిర్మాణ శాఖ మంత్రి మనోహర్ హాల్ కట్టర్ ముఖ్య అతిథిగా విచ్చేసి అవార్డులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆరో స్థానంలో నిలిచిన జిహెచ్ఎంసి తరపున రాష్ట్ర మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శి ఇల్లంబర్తి, కమిషనర్ ఆర్ వి కర్ణన్, శానిటేషన్ అడిషనల్ కమిషనర్ రఘు ప్రసాద్, శానిటేషన్ వేస్ట్ మేనేజ్మెంట్ ఎస్ ఈ కోటేశ్వరరావు, ఈ ఈ శ్రీనివాస్ రెడ్డి, ఏ ఎస్ బి ఎం యశస్వి, సానిటేషన్ సూపర్వైజర్ సుదర్శన్, ఎస్ ఎఫ్ ఏ ఊర్మిళ బృందం అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి ప్రజల సహకారంతోనే స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డును దక్కించుకున్నామని బృందం పేర్కొంది. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి అధికారులకు పలువురు అభినందనలు తెలిపారు.

## కమ్యూనిటీ హాల్ షెడ్డు నిర్మాణం కోసం వినతి



**నాచారం, జులై 18 (నినాదం) :** నాచారం డివిజన్ వీరసావర్కర్ నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు ఎంపీ ఈటల రాజేందర్ ను కలవడం జరిగింది. మేడ్చల్ - మల్కాజిగిరి అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ని వారి నివాసంలో కలసి కాలనీ యొక్క కమ్యూనిటీ హాల్ షెడ్డు నిర్మాణం కొరకు వినతి పత్రం అందచేశారు. వెంటనే స్పందించి ఎంపీ ఫండ్స్ నుండి నిధులు మంజూరు చేసే దిశగా సంభందించిన అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. గతంలో కలసినప్పుడు షెడ్డు నిర్మాణం కోసం సహకరిస్తానని మాట ఇచ్చి నిలబెట్టుకున్న ఈటల రాజేందర్ కి, సహకరించిన పోతగాని గోపాల్ గౌడ్ కి కమిటీ సభ్యులు, కాలనీ వాసులు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సావర్కర్ నగర్ రెసిడెంట్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు జీఎస్ రమేష్, శ్రవణ్ కుమార్, లక్ష్మారెడ్డి, నగేష్, వీరప్రతాప్, బిజెపి నాయకులు చంద్రమౌళి, గోపి, నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరిష్కరించాలని

## కలెక్టరేట్ ఎదుట ధర్నా





**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, జులై18 (నినాదం):** పెండింగ్ వేతనాలు, బిల్లులు వెంటనే చెల్లించాలి స్కూళ్లకు గ్యాసు, గుడ్లు ప్రభుత్వమే సరఫరా చేయాలని ప్రతినెల జీతాలు బిల్లులు చెల్లించాలని యూనియన్ జిల్లా ఉపాధ్యక్ష్యులు. భాగ్య డిమాండ్ చేశారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన కార్మికులకు గత మూడు నెలల నుండి జీతాలు వారు పెట్టిన పెట్టుబడి బిల్లులు ఇవ్వలని కోరుతూ కలెక్టర్ ఆఫీస్ వద్ద యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు భాగ్య అధ్యక్షతన ధర్నా నిర్వహించారు.ఈ ధర్నాలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు )రాష్ట్ర కోశాధికారి ఉన్నికృష్ణన్ మాట్లాడుతూ ప్రతినెల బిల్లులు ఇవ్వకుండా పిల్లలకు అన్నం ఎలా పెడతారు? గుడ్లు ఎలా ఇస్తారు? మధ్యాహ్న భోజన కార్మికులు అప్పులు చేసి ఈ పథకాన్ని నడుపుతున్నారు. కావున ప్రభుత్వం వారికి రావాల్సిన జీతం 3 నెలలు బిల్లులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎన్నికల మానిఫెస్టో లో 18000 ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటివరకు మధ్యాహ్న భోజన కార్మికులకు జీతం పెంచలేదని, వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు. భోజన కార్మికులకు వంట చేయడానికి గిన్నెలు, వంట గది ఏర్పాటు చేయాలని, ఉచితంగానే గ్యాస్ సరఫరా చేయాలని , ఇన్సూరెన్స్, ఏఎస్ఐ పిఎఫ్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్ .శ్రీనివాస్, మధ్యాహ్నం భోజనం జిల్లా నాయకురాలు పద్మ విజయలక్ష్మి తో పాటు మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

# కుంటల ఆక్రమణలు తొలగించండి

### హైడ్రా కమిషనర్, నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులకు విన్నవించిన ఎమ్మెల్యే జిఎంఆర్



**జిన్నారం, జూలై 18 (నినాదం):** ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని పాశమైలారం గ్రామ పరిధిలోగల ఆరు కుంటలు ఆక్రమణలకు గురి కావడంతో వీటిపై ఆధారపడిన మత్స్యకారుల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.. వెంటనే ఆక్రమణలు తొలగించి చేపల పెంపకానికి అనువుగా ఏర్పాటు చేయాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తో పాటు నీటిపారుదల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ అహ్మద్ హుస్సేన్ ను పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. శుక్రవారం హైదరాబాదులోని ఆయా కార్యాలయాలలో వారితో సమావేశమై కుంటల ఆక్రమణాలపై వివరించారు. ప్రధానంగా పాశమైలారం పరిధిలోని కొత్త కుంట, పాపాయిగూడ కుంట, గొల్లవానికుంట, ఉబ్బాని కుంట, వడ్లవానికుంట, ఆరోటోని కుంటల పరిధిలోని 39 ఎకరాల ఆరు గంటల భూమి పూర్తిగా ఆక్రములకు గురైందని వారి దృష్టికి తీసుకెళ్లారు. కుంటలు ఆక్రమణలకు గురి కావడం మూలంగా వీటిపై ఆధారపడి జీవిస్తున్న మత్స్యకార కుటుంబాలు స్థానిక పరిశ్రమలలో కూలీలుగా పనిచేస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఆరు కుంటల పరిధిలో ఆక్రమణలు తొలగించి చేపల పెంపకానికి అణువుగా తీర్చిదిద్దాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన అధికారులు వెంటనే చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

### ఆటో డ్రైవర్లకు పార్కింగ్ స్థలం

## కేటాయించండి

### జాతీయ రహదారుల సంస్థ ఆర్.ఓ. కృష్ణ ప్రసాద్‌ను కోరిన ఎమ్మెల్యే జిఎంఆర్



**జిన్నారం, జూలై 18 (నినాదం):** జాతీయ రహదారి విస్తరణలో భాగంగా లింగంపల్లి చౌరస్తాలో ఆటో డ్రైవర్ల స్టాండ్ లేకపోవడంతో నిరంతరం ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని.. లింగంపల్లిలో నూతనంగా నిర్మించిన ఫ్లైఓవర్ కింద సరిపడా స్థలం కేటాయిం చాలని జాతీయ రహదారుల సంస్థ ప్రాంతీయ అధికారి కృష్ణ ప్రసాద్‌ను పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. శుక్రవారం హైదరాబాద్ లోని జాతీయ రహదారుల సంస్థ కార్యాలయంలో కృష్ణ ప్రసాద్ తో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. శేరిలింగంపల్లి నుండి ఇస్నాపూర్ వరకు ఆటోలు నడిపిస్తూ జీవనోపాధి పొందుతున్న వేలాది మంది డ్రైవర్లకు లింగంపల్లి చౌరస్తాలో ఆటో స్టాండ్ లేకపోవడం మూలంగా గిరాకీలు లేక ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం మూలంగా ఇప్పటికే తీవ్రంగా నష్టపోయామని ఇటీ వల ఆట డ్రైవర్ల జేఏసీ సైతం తమకు విన్నవించిందని తెలిపారు. నూత నంగా నిర్మించిన లింగంపల్లి ఫ్లైఓవర్ కింద ఆటో డ్రైవర్లకు అనుగుణం గా పార్కింగ్ స్థలం కేటాయిస్తే వారి జీవితాలలో కొత్త వెలుగులు నింపవచ్చని కోరారు. ఇందుకు స్థానుకూలంగా స్పందించిన ప్రాంతీయ అధికారి కృష్ణ ప్రసాద్.. త్వరలోనే ఇందుకు సంబంధించి ఉత్తర్వులు జారీ చేస్తామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు.

## గోశాల భూ బాధితులకు.. న్యాయం చేయండి

### కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యే



**చేవెళ్ల జులై 18(నినాదం):** రైతులు సాగు చేసుకుంటున్న భూమిని, ప్రభుత్వం తీసుకొని గోశాలకు భూమిని కేటాయించడం వలన రైతులు నష్టపోతున్నారని,వారికీ న్యాయం చేయాలని మాజీ ఎమ్మెల్యే కే.ఎస్ రత్నం అన్నారు.శుక్రవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి బిజెపి నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మున్సిపాలిటీ, ఎన్కెపల్లి గ్రామంలో 180 సర్వే నంబర్ గల 99 ఎకరాల 14 గుంటల భూమిని రైతులు సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని,ఈ భూమిని రాష్ట్ర గోశాల నిర్మాణానికి కేటాయించడం వలన, వ్యవసాయం మీద ఆధారపడి జీవన కొనసాగిస్తున్న రైతుల కుటుంబాలు రోడ్డున పడి, జీవనోపాధిని కోల్పోతున్నారని వారికి, వారికి న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమానికి సీనియర్ నాయకులు కంజర్ల ప్రకాష్, ప్రభాకర్ రెడ్డి , కిసాన్ మోర్చా అధ్యక్షుడు మోర నర్సింహారెడ్డి, డాక్టర్ వైభవ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులున్నారు.

## బ్రహ్మోత్సవ ఆహ్వాన కరపత్రిక ఆవిష్కరణ



**అల్వాల్, జూలై 18 (నినాదం):** ఆధ్యాత్మిక మానసిక ప్రశాంతత ను చేకూర్చేవి ఆలయాలేనని శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి ఆలయ అర్చకులు, ఆలయ అభివృద్ధి సభ్యులు అన్నారు.శుక్రవారం రోజు ఆనంద్ బాగ్ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పత్రిక సమావేశంను నిర్వహించారు.ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ అనంతరంబ్రహ్మోత్సవాల కార్యక్రమ విశేషలను వివరించారు. స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు శ్రావణ శుద్ధ దశమిగురువారం నుంచి శ్రావణ శుద్ధ పౌర్ణమి వరకు 05 ఆగస్టు 2025 నుండి 09 వ తేది వరకు ఐదు రోజుల పాటు వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతాయని ఆలయం కార్యనిర్వాహణాధికారి ఎ బి రవీందర్ రెడ్డి పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్టు సభ్యులు తెలిపారు .ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా స్వామివారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన అన్నారు. 5వ తేదీ మంగళవారం కోయిల అల్వార్ తిరుమంజనం అదే రోజు సాయంత్రం ఐదు గంటలకు విష్ణు సహస్రనామ పారాయణం పల్లకి సేవ స్వస్తి వాచకం శ్రీ విశ్వక్సేన ఆరాధన పుణ్యాహవాచనం రక్షాబంధనం, ఋత్విక్వరణం మృత్సం సంగ్రహం, అంకురార్పణ ధ్వజపటాదివాసం ఆరగింపు మంగళాశాసనం తీర్థప్రసాద గోష్టి నిర్వహించబడును.6 వ తేదీ బుధవారం ,గరుడ హెూమం.7వ తేదీ గురువారం 10 గంటలకు ఎదుర్కోళ్ళు అనంతరం .స్వామివారి కళ్యాణ మహెూత్సవం నిర్వహించబడును సాయంత్రం 6 గంటలకు కు హనుమత్ సేవ రథోత్సవం నిర్వహించబడును 8వ తేదీ శుక్రవారం సుదర్శన హెూమం మహ పూర్ణాహుతి చక్రస్నానం వసంతోత్సవం మహాకుంభ సంప్రోక్షణ అనంతరం ఆరగింపు, మంగళా శాసనము తీర్థ ప్రసాద గోష్ఠి,సాయంత్రం లిశ్రీ పుష్పయాగంలి ద్వాదశారాధన, సప్తావర్ణాలు, ధూపోత్సవం, డాలోత్సవం,దర్బార్ సేవ, తీర్థ ప్రసాద గోష్ఠి తదితర కార్యక్రమాలు.9వ తేదీ శనివారం ఉత్సవాంత స్నపనం, అరవణి కైంకర్యం, ఆరగింపు మంగళా శాసనము,ఆచార్య ఋత్విక్ సన్మానం ,తీర్థ ప్రసాద గోష్ఠి నిర్వహించబడును.ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకట రమణా చార్యులు, మాట్లాడుతూ ,ఆలయం లో పాంచరాత్ర ఆగమం ప్రకారం పూజాది కార్యక్రమాలు జరుగుతున్నాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు ముడుంబై వేంకట రమణా చార్యులు,అర్చకులు తులసి వెంకట రమణా చార్యులు, చార్యులు,ఆలయ క్లార్క్ సంద్ర సుధాకర్ , ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సానాది శంకర్ , పి గణేష్ ఎం హేమంత్ కుమార్ జి శ్రీధర్, వి రవీందర్ రెడ్డి,వి అగోండ,అనిత, పద్మావతి, రత్నాకర్ రావు,సురేష్ కుమార్ సింగ్ మాజీ చైర్మన్ , రాందాస్ సంతోష్ ముదిరాజ్, ఆలయ మాజీ ధర్మకర్త ఎమ్ రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ



**కుత్బుల్లాపూర్, జూలై 18 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ టిఎన్ఆర్ఐ ఈ ఎస్, జూనియర్ బాయ్స్ కళాశాల, హైదర్ నగర్ లో తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాపకంగా చేపడుతున్న ఇందిరా మహిళ శక్తి ద్వారా అర్హులైన మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. అందులో భాగంగా ఇంచార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో (200) కుట్టుమిషన్లు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొలను హనుమంత రెడ్డి మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన ప్రణాళికతో ఉందన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ నాయకులు, డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్యను పరిష్కరించండి

### నెమలి అనిల్ కుమార్



**నాచారం, జులై 18 (నినాదం) :** మల్లాపూర్ డివిజన్ లోని ఓల్డ్ మల్లాపూర్ పఠాన్ బస్తీ, జమా మస్జీద్ బస్తీల్లో నిర్వహించిన బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా వెలువడిన సమస్యల్లో ప్రధానంగా ఉన్న నీటి సమస్య గురించి గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ మల్లాపూర్ జలమండలి మేనేజర్ సిరాజ్ కి వివరించి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తాండ్ర శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సురేష్ గౌడ్, అన్వర్, రఘు, హరి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు న్యాయం చేయండి
# దండం పెడుతున్న నీళ్లు ఇవ్వండి

**కేసిఆర్ పై కోపం తో కాళేశ్వరం ప్రాజెక్టును భ్రష్టుపట్టిస్తున్నా కాంగ్రెస్**
**ఎన్డిఎస్ రిపోర్ట్ లో యజమాని చూసుకోవాలని ఉన్నది**
**మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినిపల్లి వినోద్ కుమార్**



**కరీంనగర్, జులై 18(నినాదం):** బోర్లు ఎండు తున్నాయి నార్లు ముదురు చున్నవి నీరు ఇవ్వాలని కోరిన మాజీ ఎంపి బోయినిపల్లి వినోద్ కుమార్ శుక్రవారం రోజున ప్రతిమ మల్టీ ప్లెక్సీ లో విలేకరుల సమావేశంలో బోయినిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ, శుక్ర వారం ఉదయం మల్లాపూర్ గ్రామం వెళ్లడం జరిగిందన్ని, బోర్లు ఎండి పోతు న్నాయి సిద్ధం వేణు, జివితో మాట్లాడను అంతట ఇదే సమస్య వున్నది. మిదు మానేరు లో నీరు లేవు. పూర్వ కరీంనగర్ జిల్లా లో ప్రాణహిత దగ్గర 82వేల 230 క్యూసెకుల నీరు ప్రవహించు చున్నవి. కన్నాయి పల్లి, మేడి గడ్డ 96 మీటర్స్ ప్రవహించు చున్నవి. పంపులు స్టార్ చేస్తే 10రోజుల లో మిడ్ మానే రు, ఎల్ఎండి నింపవచ్చు అని సూచించారు. దీనితో సూర్య పేట వరకు నీళ్లు ఇవ్వవచ్చు అన్నారు. కేవలం కేసిఆర్ పై కోపం తో కాళేశ్వరం ప్రాజెక్టు ను భ్రష్టుపట్టిస్తున్నారు .ఎన్డిఎస్ రిపోర్ట్ లో యజమాని చూసుకోవాలని ఉన్నది, కాంగ్రెస్ ప్రభుత్వం. వచ్చి 20నెలలు అయింది కానీ అధికారం లోకి వచ్చి ఏమి చేశారని వాపోయారు. కేవలం. నాట్లు వేయడానికి నీరు కావాలని రైతు లు అడుగుచున్నారు. ఎత్తి పోతల పథకం తో నీరు ఎందుకు ఇవ్వడం లేదని ప్రభుత్వంను ప్రశ్నిచాడు.సుందిల్లా, అన్నారం వద్ద ఏమి కాలేదు వెంటనే కన్నయ్య పల్లి పంపు హౌస్ ఆన్ చెసి నీరు లిఫ్ట్ చేయాలి చేతులు ఎత్తి మొక్కు తున్నాను ఆన్ చేయండి.. ఇందులో రాజకీయం లేదని ఎలాంటి కక్షలు లేవు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొర్వ తీసుకొని మోటార్లు ఆన్ చెసి పంటలను కాపాడాలని కోరారు. ఈ విలే కరుల సమావేశంలో జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు జివి రామకృష్ణ రావు, అధికార ప్రతినిధి శతరాజు యాదగిరి, ఏనుగు రవీందర్ రెడ్డి, సిద్ధం వేణు తదితరులు పాల్గొన్నారు.

# నవధాన్యాల ద్వారా భూమికి ఎంతో మేలు

**రసాయన ఎరువులు వాడితే భూమి సారాన్ని కోల్పోతుంది**
**వ్యవసాయ అధికారి షేక్ ఖాదర్ హుస్సేన్**



**జమ్మికుంట, జులై 18 (నినాదం):** జమ్మికుంట మండలం జగ్గయ్యపల్లి గ్రామంలో గ్రామ నవనిర్మాణ్ సమితి కృషి విజ్ఞాన కేంద్రం వారి ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకి నవధాన్యాలు(పీఎండ్స్ కీట్ ) ఇవ్వడం జరిగింది.నవధాన్యాలు చల్లినటు వంటి రైతు గుజ్జ రాజశేఖర్ గారి ఫీల్డ్ ని అగ్రికల్చర్ ఆఫీసర్ షేక్ ఖాదర్ హుస్సేన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, నవధాన్యాల ప్రత్యేకత నవధా న్యాలు భూమికి చేసే మేలు గురించి అనేక రకాలైన పోషకాలు ఈ నవధా న్యాల వల్ల భూమి తీసుకుని రైతుకి ఎంతో మేలు చేస్తుందని కోయకాల్లను కాలబెట్టకుండా లోతు దుక్కులు దున్నకుండా రైతులు తగు జాగ్రత్తలు తీసు కోవాలని ప్రతి ఒక్క రైతు భూసార పరీక్ష ని నిర్వహించుకోవాలని తెలుపు తూ రైతులు రసాయన ఎరువులు వాడటం వల్ల భూమిలో సారాన్ని కోల్పో తున్నారని ప్రకృతి వ్యవసాయం వల్ల తిరిగి భూమిని రైతుల ఆరోగ్యాలను కాపాడుకోవచ్చని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కుమార్ యాదవ్ ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో వ్యవసాయం చేసే విధంగా రైతులందరూ ముందుకు రావాలని తెలియ జేస్తూ నవధాన్యాల వల్ల (పి డి ఎం ఎస్ కిట్ ) నేల నీటి నిల్వ చేసే సామర్థ్యం వాన పాముల వృద్ధి ఏకకాలంలో బహుళ పంటలు వేయటం పంటలు కలుపు సమస్యలు ఉండవని పంట దిగుబడులు ముఖ్యంగా నేలలో కార్బానా శాతం పెరుగుతుందని చీడ పీడలు తెగుళ్లను తట్టుకునే సామర్థ్యం కూడా ఎక్కువగా ఉంటుందని ఈ కాలం పంటకి మన ఇంటి మందం మన పంట తప్పకుండా ప్రతి ఒక్క రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో వరి సాగు చేసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆఫీసర్ షేక్ ఖాదర్ హుస్సేన్ ఏవో రాజేష్ ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ కోఆ ర్డినేటర్ కుమార్ యాదవ్ కార్యదర్శి కారోబార్ ప్రకృతి వ్యవసాయ క్షేత్ర సిబ్బంది దొమ్మాటి రాము, తుమ్మ కోమల, అశోక్ ప్రకృతి వ్యవసాయం చేసే రైతులు పాల్గొన్నారు.

## టీచర్ల డిప్యూటేషన్ ఉత్తర్వులను సవరించాలి!

**మండల విద్యాధికారుల తప్పుడు రిపోర్టుల వల్లే సమస్యలు**



**జమ్మికుంట, జులై 18 (నినాదం):** :పాఠశాల విద్యా వ్యవస్థను పటిష్టము చేయాలని ఉద్దేశంతో పాఠశాల విద్యాశాఖ ప్రవేశపెట్టిన ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ మండల విద్యాధికారులకు అవగాహన లేక పోవడం వలన పూర్తిగా లోపాయి కారిగా మారి ప్రాథమిక పాఠ శాలల విద్యార్థులు చాలా నష్టపోయే ప్రమాదం ఉందని టిపిటిఎఫ్ కరీంనగర్ జిల్లా ఉపా ధ్యక్షులు మర్రి అవినాష్ తెలిపినారు. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను బట్టి ఉపాధ్యాయులను నిర్ణయించడం కాకుండా తరగతికొక ఉపా ధ్యాయుడు ఉండాలని ఉపాధ్యాయ సంఘాల భావనను పూర్తిగా విస్మరించి తక్కువ విద్యార్థులు ఉన్నారు అనే నెపము తో తీసివేయడం జరుగుతున్నదని అన్నారు. మండల విద్యాధికారులను అడిగినప్పుడు మేము పూర్తిగా ప్రభుత్వ నిబంధనకు లోబడే పనిచేస్తున్నామని చెప్పడం జరుగుతున్నది కానీ, ఇల్లం తకుంట మండలము లక్మాజిపల్లె ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేసే ఒక ప్రాథమిక ఉపాధ్యాయ టీచర్ను అక్కడి నుండి విద్యార్థులు లేరని నేపముతో తీసి కనపర్తి హై స్కూల్ కు ఇవ్వడం మరి ఎంతవరకు నిబంధనలకు సరైనదో తెలియజేయాలని వారు ప్రశ్నించారు. ఎస్ జి టిలు హై స్కూల్ లలో ఎందుకు ఉండరాదు అనే భావన నిబంధనలో ఉన్నప్పటికీని ఎంత వరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. ప్రాథమికోన్నత పాఠశాలను ప్రాథమిక, ప్రాథమిక ఉన్నత పాఠశాలగా విభజించి ప్రాథమిక పాఠశాల సంఖ్యకు అనుగుణంగా ఇద్దరు ఉపాధ్యాయుల నుంచి అందులోకి వెళ్లి ఒక ఎస్ జి టి టీచర్ను హైస్కూల్ కు పంపడం సరైన విధానం కాదని వారు తెలి యజేశారు. అదే పాఠశాలలో నలుగురు ఉపాధ్యాయులు పనిచేస్తున్నప్పుడు నలుగురు ఉపాధ్యాయులకు సరిపోయేటువంటి సంఖ్య పాఠశాలలో ఉన్నప్పుడు ఆ నలుగురు టీచర్లు సర్దుబాటు చేయాలి తప్ప ఇద్దరిని తీసివేసి మరో ఇద్దరిని కొత్తవారిని తీసుకోవడం వల్ల విద్యా సంవత్సరంలో విద్యార్థులు గందరగోళానికి గురి అయ్యే అవకాశం ఉన్నదని తెలియ జేశారు. ఇటువంటి సంఘటనలను పునః పరిశీలించి ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియను సరిచేయాలని వారు డిమాండ్ చేశారు.

# మహిళా సమస్యల పరిష్కార వేదిక శుక్రవారం సభ



**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్, జులై 18(నినాదం):** శుక్రవారం సభ వేదికగా మహిళలకు కావలసిన అన్ని రకాల సహాయం, సమాచారం ఇస్తున్నా మని, వారి సమస్యకు పరిష్కార మార్గం చూపుతు న్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నగరంలోని రాజీవ్ నగర్ అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం సభ నిర్వహించారు.ఈ కార్యక్రమా నికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ శుక్రవారం సభ ద్వారా మహిళల హక్కులు, చట్టాలు వారికి ఉన్న సదుపాయాలు, సౌకర్యాలను అధికారులు తెలియజేస్తారని అన్నా రు. మహిళలకు ఉన్న ప్రభుత్వ పథకాల గురించి కూడా విషయాలను ఇక్కడ అధికారులు అవగా హన కల్పిస్తారని తెలిపారు. ముఖ్యంగా మహిళ లకు శుక్రవారం సభలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేస్తారని పేర్కొన్నారు. ప్రతి నెలా బిపి, షుగర్ మాత్రలు అవసరమయ్యేవారు శుక్రవారం సభలో ఏర్పాటు చేసే మెడికల్ క్యాంపులో ఉచితంగా పొందవచ్చని అన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆరోగ్య మహిళ ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని, 40 రకాల పరీక్షలను ఉచితంగా చేయించుకోవచ్చని తెలిపారు. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను ఈ పరీక్షల్లో ముందుగానే గుర్తించి నయం చేయ వచ్చని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా వైద్యం పొందాలని, అవసరమైతే వ్యాధి తీవ్రతను బట్టి ప్రైవేట్ ఆసుపత్రికి రిఫర్ చేసి పది లక్షల వరకు ఉచిత వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. పిల్లలను అంగన్వాడీలో చేర్పించాలని, అక్కడ బలవర్ధకమైన ఆహారంతో పాటు చక్కటి పూర్వ ప్రాథమిక విద్య అందిస్తున్నారని తెలిపారు. విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతున్న ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు.అనంతరం అంగన్వాడి చిన్నారులకు డ్రాయింగ్ బుక్స్, పలకలు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, అడిషనల్ డీఎంహెచ్ఓ సుధా, ప్రోగ్రాం ఆఫీసర్ సనా, సిడిపిఓ సబిత, అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆరోగ్యకరమైన అలవాట్లను అలవర్చాలి

**అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో షుగర్ బోర్డ్స్ ఏర్పాటు**



**కరీంనగర్, జులై 18(నినాదం):** విద్యార్థులకు ఆరోగ్యకరమైన అలవాట్లను అలవ ర్చాలని వారికి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించే విధంగా ప్రణాళికలను రూపొందించ వలసిన అవసరం ఎంతగానో ఉందని అల్ఫోర్స్ విద్యాసం స్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్త పల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో సీబీఎ స్ఈ నియమావళి ప్రకారం ఏర్పాటు చేసినటు వంటి షుగర్ బోర్డు ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రధాన మంత్రి నరేం ద్ర మోడీ సూచన మేరకు సీబీఎస్ఈ వారు దేశ వ్యాప్తంగా షుగర్ బోర్డులను ఏర్పాటు చేయడం చాలా హర్షించదగ్గ విషయమని తెలుపు తూ, ఈ బోర్డుల ద్వారా విద్యార్థులకు ఆరోగ్యకరమైన అల వాట్లను తెలుపవచ్చని వారు తీసుకున్నటువంటి ఆహారాలలో కూడా మార్పు తీసుకురావడం జరు గుతుందని చెప్పారు.అధికంగా చక్కెరను వినియో గించడం వలన విద్యార్థులకు అనేక సమస్యలు ఎదురవుతాయని ఆ సమస్యల ద్వారా విద్యార్థులు విజయాలను సాధించలేకపోతున్నారని విచారం వ్యక్తం చేశారు.ఆహారపు అలవాట్ల గురించి మరిం త అవగాహనతో నిర్ణయాలు తీసుకునేందుకు ఇది అద్భుతమైనటువంటి అవకాశం అనేది తెలుపుతూ ఆరోగ్యకరమైన బాటలను వేయడం కీలకమైన అంశం అని చెప్పారు. అధిక చక్కెర తీసుకోవడం వలన కలిగే నష్టాల గురించి విస్తృతంగా అవగా హన కల్పిం చడం ఆరోగ్యకరమైన ఆహారపు అల వాటును ప్రోత్సహించడం లక్ష్యంగా మధుమేహాన్ని నియంత్రించడమే ధ్యేయంగా విద్యార్థుల్లో జంక్ ఫుడ్స్, కూల్ డ్రింక్స్ పట్ల ఆసక్తిని తగ్గించడానికి ఈ బోర్డును ప్రవేశపెట్టడం జరిగినదని చెప్పారు. అధిక చక్కెర వినియోగంతో సంబంధం ఉన్న ఆరో గ్య ప్రమాదాల గురించి, ఆరోగ్యకరమైన ఆహార ప్రత్యమ్నాయాలను గురించి తెలియజేశారు ము ఖ్యంగా శరీరంలో అధికంగా చక్కెర ఉండడం వలన అనేక సమస్యలు ఎదురవుతాయని ఆ సమ స్యలకు ఎటువంటి పరిష్కారం దొరకలేదని ఆందో ళన వ్యక్తం చేశారు విద్యార్థులు రానున్న రోజుల్లో తమ పుట్టినరోజు వేడుకలకు చాక్లెట్లు బదులుగా పండ్లను పంచాల్సిన అవసరం వస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ప్రదర్శించి నటువంటి పలు నాటికలు చాలా ఆలోచింపచే శాయి ప్రశంసనీయ మైనమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యా యులు విద్యార్థులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు వరం సీఎం సహాయ నిధి

**మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం**
**18 నెలల పాలనలో 10 ఏళ్ల అభివృద్ధి చేశాం**
**స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి**
**కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడే కౌశిక్ రెడ్డి పై కేసులు**
**సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రణవ్**



**జమ్మికుంట, జూలై 18 (నినాదం):** ప్రజల సమస్యలు పట్టించుకోవడానికి సమయం లేదు కానీ,నాపై కన్ను పెడితే ఏకే 47 గన్ను అవు తానని సోషల్ మీడియాలో రీల్స్ చేసుకుంటూ,ఆ గన్ను ప్రజలపై గురి పెట్టడానికి తిరుగుతున్నాడని కౌశిక్ రెడ్డిపై మండిపడ్డారు హుజురాబాద్ కాంగ్రె స్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.శు క్రవారం జమ్మికుంట పట్టణంలోని వినాయక గార్డెన్స్ లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. జమ్మికుంట మండలానికి సంబం ధించి 17 చెక్కులు,పట్టణానికి 18,వీణవంక మండలానికి సంబంధించి 26 మందికి 23 లక్షల విలువ చేసే చెక్కులను లబ్ధిదారులకు అందజే శారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు వెంటనే బ్యాంకులో డిపాజిట్ చేసుకోవాలని కోరారు.అనం తరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ పదేళ్ళలో చేయలేని అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 18 నెలల్లో చేసి చూపె ట్టామని,పదేళ్ళు అధికారంలో ఉండి రేషన్ కార్డులు ఇవ్వలేకపోయారని తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే హుజురాబాద్ నియోజవర్గా



నికి నూతనంగా 8,700 రేషన్ కార్డులు ఇచ్చా మని, 12 వేల మందికి రేషన్ కార్డులో నెంబర్ ఆడిషన్స్ ఇచ్చామని ఇది ప్రజా ప్రభుత్వమని అన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతు భరోసా,రైతు రుణమాఫీ, సన్నవడ్లకు బోనస్, సన్నబియ్యం,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం లాంటివి పథకాలు ప్రవేశపెట్టమని ఇది చరిత్ర మరువని నిజం అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు కౌశిక్ రెడ్డిపై కక్ష్యపూరి తంగా వ్యవహరించలేదని తన ప్రవర్తన వలన కేసు లు అవుతున్నాయని, కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ లో ఉన్న ప్పుడే టిఆర్ఎస్ పార్టీ కేసులు పెట్టారని గుర్తు చేశారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మహిళల ఆశీస్సుల తోనే ప్రభుత్వం నడుస్తుందని ప్రభుత్వం కూడా మహిళల కోసం సంక్షేమ పథకాలను అందిస్తూ వారికి బాసటగా నిలుస్తుందని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థు లను మీరు ఆశీర్వదించి గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. కార్యకర్తలకు కష్టం వస్తే కంటికి రెప్పలా కాపాడుకుంటామని కార్యకర్త సంక్షేమం కోసంప్రతినాయకుడుపనిచేయాలని సూచించారు.

***సీఎం రేవంత్ రెడ్డి అంటే కౌశిక్ రెడ్డికి భయం..***

సీఎం రేవంత్ రెడ్డి అంటే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి భయమని అందుకే సీఎం రిలీఫ్ ఫండ్ ఇచ్చే సమయంలో రేవంత్ రెడ్డి ఫోటో తీసి పంపిణీ చేస్తు న్నారని,ప్రోటోకాల్,ప్రోటోకాల్ అని చెప్పుకుంటూ తిరిగే కౌశిక్ రెడ్డికి సీఎం ఫోటో లేకుండా చెక్కుల పంపిణీ చేయడం ప్రోటోకాల్ ఆ అని ప్రశ్నిం చారు?.సమయానికి చెక్కులు ఇవ్వకుండా ప్రజల ను ఇబ్బంది పెడుతున్నాడని,వచ్చిన చెక్కులను ఎందుకు దాచిపెట్టుకుంటున్నాడనీ, ఏం నొప్పి వస్తుం దని ప్రశ్నించారు. లబ్ధిదారులను ఇబ్బంది పెట్టొద్దని చెక్కులు వచ్చిన వెంటనే అందజేయాలని అధికారులకు సూచించారు.

# గ్రామాల వారిగా మున్నూరు కులస్తుల లెక్కలను తామే తీసి బహిర్గతం చేస్తాం

**మాజీ మంత్రి ఎమ్మెల్యే గంగుల కమలాకర్**

**కరీంనగర్, జులై 18(నినాదం):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణనలో సంఖ్యాపరంగా మున్నూరు కాపు జనాబా లెక్కలలో స్పష్టత లేదని, అన్ని రంగా ల్లోనూ మున్నూరు కాపు కులస్తులు వెనుకబడిపో యారని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగు ల కమలాకర్ అన్నారు. కరీంనగర్లో శుక్రవారం మున్నూరు కాపు జిల్లా కమిటి ఆధ్వ ర్యంలో గ్రామ, పట్టణ అధ్యక్షుల విసృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గంగుల కమలాకర్ మాట్లాడుతూ, గ్రామాల వారిగా మున్నూరు కుల స్తుల లెక్కలను తామే తీసి బహిర్గతం చేస్తామన్నారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తం గా మున్నూరు కాపు కులస్తుల మీద దాడులు జరుగుతున్నాయన్నారు. మున్నూరు కాపు ప్రభుత్వం ఉద్యోగులపై కక్ష సాదింపు చర్యలతో ఎసిబి, దాడులు చేపడుతున్నారన్నారు. జైల్లో పెడుతున్నారని అన్నారు. మున్నూ రు కాపులు వెనుకబడిన కులానికి చెందినవారని పేర్కొన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో మున్నూ రు కాపు కులస్థులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మున్నూరుకాపు కులుస్థులు రాజకీయంగా మరింత ముందుకు దూసుకుపోవాలని రాజకీ యాలను ప్రక్షాళన చేసే స్థాయికి ఎదుగాలని పిలు పునిచ్చారు. పలువురు నాయకులు మాట్లాడుతూ,



స్థానిక ఎన్నికల్లో మున్నూరు కాపు కులస్థులు ఐక్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం, రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తం రావు పటేల్, మున్నూరు కాపు సం ఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరిశంకర్ , వర్కింగ్ ప్రెసిడెంట్ జెన్ వెంకట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బుక్క వేణుగోపాల్ జిల్లా గౌరవ అధ్య క్షులు గంగుల సుధాకర్ అధ్యక్ష కార్యదర్శులు జిల్లా అధ్యక్షులు బొమ్మ రాధా కిషన్, జిల్లా ప్రధాన కార్య దర్శి నలువాల రవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు కర్ర రాజ శేఖర్, పురుమళ్ళ శ్రీనివాస్, బొమ్మ రాత్రి రాజేశం, జర్నలిస్టు ఫోరం అధ్యక్షు లు శ్రీనివాస్, ప్రధా న కార్యదర్శి వెంకటరమణ, నియోజవర్గ కోఆర్డినేటర్ మడ్డపల్లి శ్రీనివాస్, గంప వెంకన్న, పొనుగంటి మల్లయ్య, గాజుల వెంకటేశ్వర్లు, నియోజకవర్గ ఇన్చార్జులు ముప్పిడి సునీల్, సత్తినేని శ్రీని వాస్, బొల్లం లింగమూర్తి, పుప్పాల రఘు, దామెరకొండ సంతోష్, బండి దీపక్, ప్రశాంత్, మున్నూరు కాపు ఎంపీటీసీఎల్ అసోసి యేషన్ ప్రెసిడెంట్, సెక్రటరీ, డాక్టర్స్ అసోసియే షన్ ప్రెసిడెంట్, సెక్రట రీ, అడ్వకేట్ ప్రెసి డెంట్, సెక్రటరీ, గ్రామ మండల పట్టణ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, మున్నూరు కాపు ప్రజాప్రతి నిధులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# బిజెపిలో వర్గ విభేదాలు లేవు...

**క్రమశిక్షణ కలిగిన పార్టీ భారతీయ జనతా పార్టీ**
**బిజెపి ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి**



**జమ్మికుంట, జులై 18 (నినాదం):** ఇల్లందకుంట మండల కేంద్రం లో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. మండల అధ్యక్షులు రమణారెడ్డి మాట్లాడుతూ పార్టీలో కొత్త పాత తేడా లేకుండా అందరినీ సమానంగా చూస్తూ 2021లో పార్టీలో చేరిన మాడ గౌతం రెడ్డికి హుజురాబాద్ నియోజకవర్గ కన్వీనర్ బాధ్యతలు అప్పగించింది. హుజురాబాద్ నియోజకవర్గంలో 2023 అసెంబ్లీ ఎన్నికలు మరియు 2024 పార్లమెంట్ ఎన్నికలు ఆయన అధ్యక్షతన జరిపించినప్పటికీ పార్టీలో గుర్తింపు లేదని, వర్గ విభేదాలు తీసుకొస్తూ పార్టీపై బురద చల్లడమే ధ్యేయంగా కొందరు కార్యకర్తలను తప్పుదారిలో తీసుకువెళ్తూ నేడు పార్టీ గుర్తించలేదని ప్రగల్భాలు పలకడం నీచమైన చర్య...అందరికి ఒక అవకాశం కల్పించాలని ఈటల రాజేందర్ గారు నియోజకవర్గ కన్వీనర్ ఇప్పించినప్పటికి నేడు కార్యకర్తల మధ్య చిచ్చు పెడుతూ, హుజురాబాద్ కార్యకర్తలను ఈటెల రాజేందర్ గారికి దూరం చేసే విధంగా వర్గ పోరుకు కారణమై రాజేందర్ గారికి వెన్ను పోటు పొడిచింది గౌతం రెడ్డి.తన స్వంత లాభం కోసం లేని వర్గపోరు తీసుకొచ్చి, కార్యకర్తలను గందరగోళానికి గురిచేసి పార్టీ అభిమానులను, రాజేందర్ గారి అభిమానులను మోసం చేసింది గౌతం రెడ్డి.కార్యకర్తలు ఇలాంటి వ్యక్తి చెప్పే అబద్దాలు నమ్మకుండా బీజేపీ పార్టీ బండి సంజయ్,ఈటెల రాజేందర్ ఆధ్వర్యంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నిక లపై దృష్టి సారించి ముందుకు వెళ్ళాల్సింది గా కోరుతున్నాం అన్నారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొత్త శ్రీనివాస్, అబ్బిడి తిరుపతి రెడ్డి, మురహరి గోపాల్, తాళ్ల పాపిరెడ్డి,ఉప్పు దుర్గయ్య,ఇంగ్లే రమేష్, కొక్కుల దేవేందర్, గురుకుంట్ల సంజీవ్, తిప్పరబోయిన సమ్మయ్య, మేకల మురళి, రాధారపు ఐలయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు

**బాల వికాస సంస్థ ఆధ్వర్యంలో**
# ఉచిత మెగా వైద్య శిబిరం

**మారిన ఆహారపు అలవాట్లతోనే ఆరోగ్య సమస్యలు**
**కార్తికేయ ఆసుపత్రి డాక్టర్లు ముక్క మౌనిక శరత్ బాబు**



**జమ్మికుంట, జూలై 18 (నినాదం):** రసాయన ఎరువులతో పండించిన పంటలు విచ్చలవిడిగా క్రిమిసంహారక మందుల వాడకం పెరిగిపోయిన ఈ తరుణంలో కనీసం స్వచ్ఛమైన గాలి, నీరు కూడా లభించడం దుర్భలమైపోయిందని కార్తికేయ ఆసుపత్రి వైద్యులు ముక్కా శరత్ బాబు, ముక్కా మౌనికలు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం రోజున ఇల్లంతకుంట మండలం కనగర్తి గ్రామంలో బాలవికాస ఆధ్వర్యంలో శ్రీ కార్తికేయ ఆసుపత్రి సౌజన్యంతో మెగా వైద్య శిబిరం జరిగింది. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ మారిన ఆహార అలవాట్లతో పాటు శారీరక శ్రమ చేయకపోవడం వల్ల ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ప్రతి ఒక్కరూ ప్రతినిత్యం యోగ, ఎక్సర్సైజులు విధిగా చేయడం అలవర్చుకోవాలని కోరారు. ప్రతి జబ్బుకు మందు ల పైనే ఆధారపడకుండా సహజసిద్ధంగా తగ్గించుకోవడానికి ప్రయత్నాలు చేయా లని తెలిపారు. ఈ సందర్భంగా బాలవికాస సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన మాట్లాడుతూ కుటుంబ సభ్యుల ఆరోగ్యాలు మహిళల చేతుల్లో ఉంటాయని మహిళలు చైతన్యవంతులై సాత్వికాహారం వండడం అలవర్చుకుంటే ఆరోగ్యకర మైన సమాజం ఆవిర్భవిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బాలవికాస సంస్థ ఉచితంగా పంపిణీ చేసిన కూరగాయల విత్తనాలతో ప్రకృతి సేద్యం చేసి లబ్ది పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలవికాస కోఆర్డినేటర్ సుమలత శ్రీ కార్తికేయ హాస్పిటల్ స్టాఫ్ రాము, అలేఖ్య, శృతి, కనగర్తి గ్రామ యువ నాయకుడు దరుగుల రాకేష్, గ్రామ పంచాయతీ సహాయకులు ఉప్పుల నారా యణరెడ్డి మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నేత్ర దాత మాడ జయలక్ష్మి చూపు సజీవం


**జయలక్ష్మి కుటుంబ సభ్యులను అభినందించిన సదాశయ ఫౌండేషన్**



**జమ్మికుంట, జూలై 18 (నినాదం):** ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మాడ జయలక్ష్మి నేత్రాలను వారి కుటుంబ సభ్యులు సదాశయ ఫౌండేషన్ సభ్యుల సహకారంతో ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ వారికి నేత్రదానం శుక్రవారం వారి సంస్మరణ సభను నిర్వహించి వారికి నివాళులు అర్పించి కుటుంబానికి అభినందనలు తెలిపిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు, గ్రామపెద్దలు.. జమ్మికుంట నివాసి మాడ జయలక్ష్మి సంస్మరణ సభను సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు యం.నర హరి ఆధ్వర్యంలో వారి నివాసంలో నిర్వహించినారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా హాజరైన సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ అవయవ శరీర నేత్ర దానాలపై అవగాహన కల్పించి జ్ఞాపికను కుమారుడు కోడలు మాడ రాజకుమార్ స్వప్న కూతుళ్లు అల్లుళ్లు చిదురాల భారతి నాగేందర్ బిజ్జాల వెంకటేశ్వర్లు నిర్మలలకు అందజేసి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నేత్రదానంపై పలువురికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు చనిపోయిన తర్వాత మన కండ్లు మరొకరికి చూపును ప్రసాదించడం ఎంతో అదృష్టమని చని పోయిన తర్వాత మన శరీరాన్ని బురద చేసినప్పుడు మన కళ్ళను ఇతరులకు దానం చేయడం వల్ల ఇద్దరు అందులకు చూపు ప్రసాదించడం పూర్వజన్మ సుకృతం అని ఈ అవకాశం ఒక మానవులకు మాత్రమే ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గర్రెపల్లి వెంకటేశ్వర్లు.ముస్త్యాల జగదీశ్వర్, ,చిటికేశి శివా నందయ్య, చిదురాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి

**కరీంనగర్, జులై 18(నినాదం)** కొత్తపెల్లి మండలం కమాన్ పూర్ గ్రామంలో కట్ల రమ, భూష సంపత్ కు చెక్కులు పంపిణీ చేసిన మండల అధ్యక్షులు పంజాల స్వామి గౌడ్ ఈ సందర్భంగా పంజాల స్వామి గౌడ్ మాట్లాడుతూ, సీఎం రిలీఫ్ ఫండ్ అనేది పేదలకు వరమని ఇందుకు సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్, సీఎం రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రెండేళ్ల పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలే

**-పీఆర్టీయూతోనే ఉపాధ్యాయ సమస్యలకు పరిష్కారం**
**జిల్లా అధ్యక్షుడు రేగూరి సుభాకర్ రెడ్డి**



**మహాముత్తారం, జూలై 18 (నినాదం):** గత రెండేళ్లగా ఉపాధ్యాయులకు ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్నజీపీ జిపిఎఫ్, సరెండర్ లీవ్, టిఎస్ జిఎల్ ఐ, మెడికల్, ఇతర పదవి విరమణ పొందిన వారి బిల్లులు అన్ని తక్షణమే విడుదల చేయాలని పిఆర్టియు జిల్లా అధ్యక్షులు రేగూరి సుభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. మహాముత్తారం మండలం ములుగుపల్లి ఉన్నత పాఠశాల మోడల్ స్కూల్ దొబ్బలపాడు స్తంభం పల్లి (పి పి )గిరిజన ఆశ్రమ పాఠశాల బోర్లగూడెం నిమ్మగూడెం యామన్ పల్లి కే జి బి వి మహాముత్తారం మీనాజీపేట ఉన్నత పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. మహాముత్తారం మండల అధ్యక్షుడు భుక్య రవి నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు రేగూరి సుభాకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కుసునపు కిరణ్ కుమార్ మాట్లాడుతూ సంఘ నిర్మాణం కొరకు ,రాష్ట్రంలో నెలకొన్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు పిఆర్టియు సంఘంలో సభ్యత్వం స్వీకరించాలని కోరారు. ఉపాధ్యాయులందరికీ వెంటనే క్యాష్ లెస్ హెల్త్ కార్డులను వచ్చేలా సంఘం కృషి చేస్తుందని తెలిపారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు వెంటనే సిపిఎస్ రద్దు అయ్యేలా ముఖ్యమంత్రిని కలిసి సిపిఎస్ రద్దుచేసి వారికి పాత పెన్షన్ వర్తింపజేసేలా రాష్ట్ర సంఘం కృషి చేస్తుందని, అదేవిధంగా మిగిలిన సిపిఎస్ ఉపాధ్యాయులకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో తెలిపిన విధంగా అందరికీ సీపీఎస్ విధానాన్ని రద్దుచేస్తూ ,పాత పెన్షన్ విధానాన్ని అమలయ్యేలా ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి కృషి చేస్తున్నారని వివరించారు. అంతేకాకుండా బదిలీలతో కూడిన పదోన్నతుల షెడ్యూల్ ను వెంటనే ప్రకటించాలని, తద్వారా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులను గెజిటెడ్ హెడ్మాస్టర్ పోస్టులను లను భర్తీ చేయాలని కోరారు. ఉద్యోగులకు హక్కుగా 6 నెలలకు ఒకసారి రావాల్సిన డీఏలు 5 పెండింగ్ లో ఉండడాన్ని తప్పు పడుతూ, పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను వెంటనే మంజూరు చేయాలని, రెండు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న పిఆర్సి ని , మంచి ఫిట్మెంట్ తో పిఆర్సి ప్రకటించి వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సభ్యత నమోదు కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అజ్మీరా రవీందర్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కామిడి సతీష్ రెడ్డి, కుసుమ కృష్ణ మోహన్,జిల్లా బాధ్యులు దాసరి రాజేంద్ర ప్రసాద,పోతుల రమేష్ హనుమంత్ , మండల బాధ్యులు కొంకల గీతారెడ్డి నాగరాజు,సుధాకర్ రెడ్డి, హనుమంతు భాస్కర్ అయోధ్య లతోపాటు వివిధ మండల ,జిల్లా ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేస్తాం






**రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**

**వరంగల్ బ్యూరో (నినాదం):** కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయ డమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. వరంగల్ ఎల్బీనగర్ లోని ఏ వన్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం పురపాలికల్లో ప్రతి ష్ఠాత్మకంగా చేపడుతున్న 100 రోజుల కార్యక్రమాల్లో భాగంగా బల్దియా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి సంబరా ల్లో రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ ముఖ్య అతిథిగా పాల్గొని, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదలతో కలసి కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 100 మహిళా స్వయం సహాయక సంఘాలకు మంజూరైన రూ. 2.41 కోట్ల వడ్డీలేని రుణాలు, 98 మహిళా స్వయం సహాయక సంఘాలకు మంజూరైన రూ.12.46 కోట్ల బ్యాంకు లింకేజీ చెక్కులు, 2690 లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితేనే కుటుంబాలతో పాటుగా రాష్ట్రం, దేశం కూడా అభివృద్ధి చెందుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ మహిళల పేరు మీద అన్ని పథకాలు అమలు చేయడం జరుగుతోందన్నారు. ప్రతి ఇంటికి ఇల్లాలే వెలుగని, ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు మహిళ లక్ష్మీ పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రూ. 10 లక్షలకు ఆరోగ్య శ్రీ పెంపు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, పేదల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్అందుతున్నాయన్నారు. ఉచిత బస్సు సౌకర్యం ద్వారా దేవాలయాలకు భక్తులు రావడం వల్ల దేవాదాయ శాఖకు రూ.176 కోట్ల ఆదాయం సమకూరిందన్నారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు, ఆర్టీసీ సంస్థకు అద్దె బస్సులు ఇప్పించడం, పెట్రోల్ పంపులు నిర్వహణ, ధాన్యం కొనుగోలు, రైస్ మిల్లుల ఏర్పాటు వంటి అనేక వ్యాపారాలు ఏర్పాటు ప్రభుత్వం చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అదేవిధంగా ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, పాఠశాలలకు ఏకరూప దుస్తులు కుట్టడం వంటి ఆర్థిక లబ్ధి కలిగించే పథకాలను కూడా అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. కోటి మంది మహిళలకు కోటీశ్వరులు చేయాలనే సదుద్దేశంతో సంవత్సరానికి 20 వేల కోట్ల రూపాయలు మహిళలకు వడ్డీ లేకుండా రుణాలు అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ లోని శిల్పారామం లో వేల కోట్ల విలువ చేసే స్థలాన్ని తెలంగాణ మహిళలకు అప్పగించి మహిళా శక్తి బజారును ఏర్పాటు చేయించినట్లు మంత్రి తెలిపారు. నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి మాట్లాడుతూ బల్దియా పరిధిలోని ప్రతి నియోజకవర్గంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేసి మహిళలను శిక్షణ ఇప్పించి వారికి టెక్స్టైల్ పార్క్ లో ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు. బల్దియా ఆధ్వర్యంలో శిక్షణ పొంది ధూప నైవేద్యం అగర్బత్తుల తయారీ ద్వారా, ఇందిరమ్మ క్యాంటీన్ల నిర్వహణ ద్వారా మహిళా సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం 17 రకాల వ్యాపారాలను గుర్తించి మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నం చేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు ఇటుకల సప్లై చేసే కాంట్రాక్టులను కూడా పొదుపు సంఘ మహిళలకు కట్టబెడుతున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబన కోసం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో కార్యాచరణలు అమలు చేస్తోందన్నారు. మహిళల అభివృద్ధి కోసం ఆర్టీసీ అద్దె బస్సులు కుట్టుమిషన్లు, పెట్రోల్ పంపులు ఎంటర్ప్రైజెస్, పాడి గేదెలు పెరటి కోళ్ళు, పౌల్ట్రీ మదర్ యూనిట్లు సంచార చేపల వ్యాపార కేంద్రాలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ధాన్యం కొనుగోలు కేంద్రాల స్థాపన వంటి అనేక సేవలను జిల్లాలో మహిళా సంఘాల ద్వారా అందజేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. అంతకుముందు విద్యార్థులచే ప్రదర్శించిన నృత్య రూపకాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి .అనంతరం మహిళ సంఘాల ద్వారా ఏర్పాటుచేసిన వివిధ రకాల చేనేత ఉత్పత్తులు, తినుబండారాలు తదితర స్టాల్స్ లను మంత్రి, మేయర్, కలెక్టర్ పరిశీలించారు. నగర మేయర్ గుండు సుధారాణి జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అదనపు కలెక్టర్ పాల్గొన్నారు.

## గోదాం నిర్మాణానికి స్థలం పరిశీలించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, జులై 18 (నినాదం):** ఏదుల మండల కేంద్రంలో నూతన వ్యవసాయ గోదాంల నిర్మాణానికి శుక్రవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి స్థల పరిశీలన చేశారు.పదివేల మెట్రిక్ టన్నులామర్థ్యం గల గోదాంల నిర్మాణం చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ గోదాంలా నిర్మాణం తో ఏదుల, గోపాల్ పేట్, రేవల్లి మండలంలోని రైతులలకు ఎంతగానో ఉపయోగం ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన భూ సేకరణను త్వరిత గతినపూర్తి చేయాలన్నారు.గోపాల్ పేట్ ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మంద సత్యశీలారెడ్డి, రేవల్లి మండల అధ్యక్షుడు పర్వతాలు, గోపాల్ పేట్, రేవల్లి, ఏదుల మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## జగదీశ్ అన్న జన్మదిన వేడుకలు



**సూర్యాపేట పాలకవీడు జూలై 18 (నినాదం ప్రతినిధి):** ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి ప్రదాత సూర్యాపేట నియోజకవర్గ హ్యాట్రిక్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి గారి జన్మదిన సందర్భంగా పాలకవీడు మండల కేంద్రం లో మండల పార్టీ అధ్యక్షులు క్రిష్టిపాటి అంజిరెడ్డి గారి అధ్యర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్బంగా మాట్లాడుతూ బి ఆర్ యస్ పార్టీ ప్రభుత్వం అధ్యర్యంలో జిల్లా ని అని రంగాలలో అభివృద్ధి పదంలో ముందు ఉంచిన వ్యక్తి కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేయలేక జగదీశ్వర్ రెడ్డి గారి పై వ్యక్తిగత దూషణలకు పాలుపడుతున్నకాంగ్రెస్ నాయకులు వచ్చే ఎన్నికల్లో అవినీతి కాంగ్రెస్ ప్రభుత్వనికి ప్రజలు తగిన బుద్ది చెప్తారు ఈ కార్యక్రమం లో మండల బి ఆర్ యస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## తాహసీల్దార్ సరోజ పావనిని సన్మానించిన టియుడబ్ల్యూజే నాయకులు




**మిర్యాలగూడ జూలై 18 ( నినాదం):** మాడ్గులపల్లి మండలం నూతన తాహశీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన సరోజ పావని ని శుక్రవారంతెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియే షన్ మండల కమిటీ అధ్యక్షు డు షేక్ రసూల్ ప్రధానకార్యదర్శి దర్శనం రాంబాబు లు మర్యాద పూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా తహశీల్దార్ సరోజ పావని ని శాలువా కప్పి సన్మానించి టియుడబ్ల్యూజే మెమోంటో ను అందజేశారు అనంతరం టియు డబ్ల్యూజే మండల అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ మండలంలో వివిధ పత్రికలలో విలేకరులుగా పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు పెండింగ్ లో ఉన్న ప్రభుత్వ ఇంటి స్థలాల సమస్యను పరిష్కరించి ఇంటి స్థలాలు అందించేందుకు కృషి చేయాలని కోరారు

## వర్షపు నీరు ఇంకిపోయేలా చర్యలు తీసుకోవాలి : తహసీల్దార్

**మిర్యాలగూడ జులై 18 (నినాదం):** వర్షపు నీరు నిల్వ ఉండకుండా భూమిలోకి ఇంకిపోయేలా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ బానోతు జవహర్ లాల్ పేర్కొన్నారు. శుక్రవారం దామరచర్ల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, గిరిజన బాలుర గురుకుల జూనియర్ కళాశాల లను శుక్రవారం ఆయన పరిశీలించారు. వంట గదుల నుండి వృధాగా పోయే నీరు నిల్వ ఉండి దుర్వాసనలు వస్తున్న ప్రదేశాలను పరిశీలించి యుద్ధ ప్రాతిపదికన ఇంకుడు గుంతలు నిర్మించాలని ఉపాధి హామీ అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారిని ఆదేశించారు. వర్షాకాలంలో నీరు పాఠశాల ఆవరణలో నిల్వ ఉండడం వలన ఈగలు దోమలు వ్యాప్తి చెంది విద్యార్థినులు అనారోగ్య భారీన పడే ప్రమాదం ఉందని త్వరగా ఇంకుడు గుంతలు నిర్మించి పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంచుటకు నిరంతరం శానిటేషన్ చేయాలని తెలిపారు. అనంతరం ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం మధ్యాహ్న భోజన ఆహార పదార్థాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆహార పదార్థాల తయారీ వద్ద పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. వారి వెంట మండల విద్యాధికారి బాలాజీ నాయక్ అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారి నాగేశ్వరరావు గ్రామ కార్యదర్శి వాసుదేవారెడ్డి,ఈసీ శంకర్, ప్రిన్సిపాల్ అరుణ,కవిత తదితరులు ఉన్నారు

## ఆత్మీయ సమ్మేళనం



**భూపాలపల్లి, జూలై 18, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ని ఇంజనీరింగ్ కమ్యూనిటీ హాల్ లో శుక్రవారం రెడ్డిగాండ్ల మహిళా సంఘం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెడ్డిగాండ్ల మహిళా సంఘం భవిష్యత్ కార్యాచరణ పై చర్చ జరిపారు. రాబోయే కాలంలో మహిళల ఆర్థిక అభివృద్ధి సాధ్యం పై పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల నాయకురాలు రత్నం భాగ్యలక్ష్మి, తోడే వసంత, రాణి బండం, లీల సింగిరెడ్డి, మహేశ్వరి బొమ్మని మహేశ్వరి, చినాల దీపిక, గంగిరెడ్డి సుజాత, తోడ విమల, గుడిసెల రాణి, జోష్న మహిళలు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

**దాడుల నియంత్రణకు కమిటీని నియమించాలి**
**కలెక్టర్‌కు టిడబ్ల్యూజెఫ్ వినతి**



**వరంగల్ బ్యూరో (నినాదం) :** వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్, హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టి .వి. రాజు గౌడ్, అంతడపుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ కు టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు జిల్లా కలెక్టర్ దృష్టికి వర్కింగ్ జర్నలిస్టులు వృత్తిలో అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. చాలా మంది జర్నలిస్టులు దాదాపు దారిద్ర్యరేఖకు దిగువన ఉండి ఈ వృత్తిని కొనసాగిస్తున్నారని అన్నారు. ప్రజా సమస్యలు, ప్రభుత్వ పథకాలు, వివిధ అభివృద్ధి పనులను కథనాల రూపంలో ప్రజల్లోకి తీసుకెళ్తూ జర్నలిస్టులు తమ వృత్తి ధర్మాన్ని నెరవేరుస్తున్నారని గుర్తుచేశారు. ఈ క్రమంలో తమ సమస్యలు, హక్కులను ప్రభుత్వ దృష్టికి, ముఖ్యంగా జిల్లా కలెక్టర్ స్థాయిలో పరిష్కరించాలని కోరారు. జిల్లాలో గత 20 ఏళ్ళు గా జర్నలిస్టులకు నివేషణ స్థలాలు ఇవ్వలేదని కేవలం రెండు జర్నలిస్టు సొసైటీలకు ప్రభుత్వం భూమి కేటాయించిందని అది కూడా అన్యాక్రాంతం అవుతుందని దాన్ని కాపాడాలని కలెక్టర్ని కోరారు. అలాగే గత 20 ఏళ్లుగా ఏ సొసైటీలో లేని జర్నలిస్టులకు కూడా నివేశన స్థలాలు అందజేయాలని ఇప్పటివరకు పూర్తయిన డబుల్ బెడ్రూమ్ ఇళ్లను వర్కింగ్ జర్నలిస్టులకు కేటాయించి వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులను అందజేయాలని, అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, జర్నలిస్టులపై దాడుల నియంత్రణకై జిల్లా స్థాయి కమిటీని నియమించాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టులపై దాడులకు పాల్పడుతున్న వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. స్పందించిన జిల్లా కలెక్టర్ ప్రభుత్వం గతంలో రెండు సొసైటీలకు కేటాయించిన భూమిని అన్యాక్రాంతం కాకుండా ఆర్డీవోలతో సమావేశం ఏర్పాటుచేసి కాపాడుతానని హామీ ఇచ్చారు. టీడబ్ల్యూజేఎఫ్ హనుమకొండ జిల్లా కోశాధికారి ఈసంపెల్లి రమేష్, సంయుక్త కార్యదర్శి ఈర్ల తిలక్, పశ్చిమ నియోజకవర్గం అధ్యక్షులు గిరెడ్డి అనిల్ రెడ్డి పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ప్రభుత్వం అండ : ఎమ్మెల్యే



**కోదాడ,జూలై 18(నినాదం):** జర్నలిస్టు కుటుంబాలకు కాం గ్రెస్ ప్రభుత్వ అండగా ఉంటుం దని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి హామీ ఇచ్చారు. సూర్యాపేట జి ల్లా కోదాడ పట్టణంలో నూత నంగా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడిగా ఎన్నికైన పిడమర్తి గాంధీని జిల్లా జర్నలిస్ట్ నాయకులు అంజన్ గౌడ్ తో కలిసి సన్మానించారు. జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలవాలని పేర్కొన్నారు. సమావేశం ఏర్పాటు చేసి జర్నలిస్ట్ సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పలువురు జర్నలిస్టు మిత్రులు పాల్గొన్నారు..

## నకిలీ పత్రాలు సృష్టించి కళ్యాణ లక్ష్మి చెక్కు డ్రా

**వివాహం 2009లో చెక్కు 2024లో ?**
**పెళ్లయి 16 సంవత్సరాలకు కల్యాణ లక్ష్మి చెక్కు?**

**కోదాడ(నినాదం):** నకిలీ పత్రాలు సృష్టించి కల్యాణ లక్ష్మి పేరిట చెక్కు డ్రా చేసిన సంఘటన సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలంలోని ఓ గ్రామంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మండలంలోని ఓ గ్రామానికి చెందిన వ్యక్తికి 2009లో వివాహం కాగా, 2024లో అయినట్లు నకిలీ ధ్రువపత్రాలు సృష్టించి కల్యాణలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకోవడంతో ఈ ఏడాది మేలో ఈ పథకం కింద చెక్కు తీసుకున్నట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కల్యాణలక్ష్మి పథకం లేదనీ, వివాహమైన 16 ఏళ్లకు చెక్కు రావడం ఏంటనీ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇదే గ్రామంలో దొడ్డిదారిన కల్యాణలక్ష్మి పేరిట పలువురు చెక్కులు స్వాహా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంలో అధికారుల ప్రమేయం ఉన్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడా కూడా అవినీతిని సహించటం లేదు. ప్రభుత్వ కార్యాలయాల్లో లంచాలు ప్రజలను ఇబ్బందికి గురిచేస్తే ఉపేక్షించలేకుండా చర్యలు తీసుకుంటుంది. ఈ క్రమంలోనే ఇటువంటి సంఘటనలు చోటు చేసుకోవడం పైన ప్రజలు అసహనం చేస్తున్నారు. ఇదే విషయమై కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ వివరణ అడగగా.... పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నామనీ , విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం

**-ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి**



**కోదాడ, జూలై 18 (నినాదం):** కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అన్నారు. శుక్రవారం కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజక వర్గ వ్యాప్తంగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసి మాట్లాడారు. పేదలకు పెద్ద ఆసరా సీఎం సహాయ నిధి అన్నారు. ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందన్నారు. 260 మంది లబ్ధిదారులకు రూ. 85,34,500 ల చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమం లో స్థానిక అధికారులు ఉన్నారు. మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ, కోదాడ మండల పార్టీ అధ్యక్షుడు తుమాటి వరప్రసాద్ రెడ్డి, తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ సామినేని ప్రమీల రమేష్, మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడవెల్లి బాల్రెడ్డి, సుందరి వెంకటేశ్వర్లు, తుమాటి నాగిరెడ్డి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు

**-డివిజన్లో 4171 నూతన కార్డులు**
**-కొత్తగా కుటుంబ సభ్యుల పేర్లు నమోదు కార్డులు 9201**



**కోదాడ,జూలై 18(నినాదం):** అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నూతన రేషన్ కార్డులను మంజూరు చేస్తుందని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు.కోదాడ పట్టణంలోని శ్రీరంగాపురం రోడ్డులో గల డేగ బాబు ఫంక్షన్ హాల్ నందు నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కోదాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఉత్తం పద్మావతి, జిల్లా కలెక్టర్ తేజస్నంద్ లాల్ తో కలిసి నూతన రేషన్ కార్డుల పంపిణీ జరిగింది, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూర్యాపేట జిల్లాలోనె సన్నబియ్యం పథకం ప్రారంభం, నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం సీఎం ఎ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ జిల్లాలోనే జరిపించారని కలెక్టర్ తేజస్ తెలిపారు. జిల్లాలో అర్హులైన పేదవారికి ఆహార భద్రత కల్పించి, ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, పేద ప్రజలు రేషన్ కార్డులు ఎప్పుడు వస్తాయో అని ఎదురు చూశారని, ఈరోజు ఆ శుభ సమయం వచ్చిందని తెలిపారు. కోదాడ డివిజన్లోని 6 మండలాల్లోని కోదాడ ,చిలుకూరు, అనంతగిరి, మునగాల, నడిగూడెం, మోతే, మండలాలలోని 174 చౌక దుకాణాలలో సన్న బియ్యం పంపిణీ జరుగుతుందిఅని తెలిపారు. కోదాడ డివిజన్లో నూతన రేషన్ కార్డులు 4171 అర్హులైన పేదవారికి రావడం జరిగిందని ,అలాగే కొత్త కుటుంబ సభ్యుల పేర్ల నమోదు అయినవి 9201 వచ్చినవని కలెక్టర్ తెలిపారు. ప్రజా పాలన ,మీసేవ కేంద్రాలలో వచ్చిన దరఖాస్తులను విచారణ జరిపి అర్హులైన వారికి ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం కోదాడ ఎమ్మెల్యే మాట్లాడుతూ ...12 సంవత్సరాలుగా రేషన్ కార్డుల కోసం ప్రజలు ఎదురు చూశారని గత ఏ ప్రభుత్వం రేషన్ కార్డు ఇవ్వలేదని గుర్తు చేశారు. తమ ప్రభుత్వం పేదలను ఆదుకోవాలని ఎల్లప్పుడూ కొత్త పథకాలను ప్రవేశపెడుతుందనిన్నారు.

## మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు



**మిర్యాలగూడ జులై 18 ( నినాదం)** మిర్యాలగూడ టౌన్ రెడ్డికాలనీలో గల పార్టీ కార్యాలయం, ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి ప్రదాత, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలను మిర్యాలగూడ నియోజకవర్గం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించుకున్నారు ఈ సంద ర్భంగా మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి భారీ కేకు ను కట్ చేసి భారాస ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలకు కేకు తినిపించి మాజీ మంత్రి జగదీష్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ జగదీష్ రెడ్డి నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో చిరకాలం ప్రజాసేవలో కొనసాగాలని మనస్ఫూర్తిగా అకాంక్షిస్తున్నా మని తెలిపారు.. తెలంగాణా రాష్ట్ర సాధనలో వారి పాత్ర చాల కిలకమైనదని , మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ మార్గదర్శకంలో పనిచేస్తూ ఉమ్మడి నల్లగొండ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించిన వారికీ మరొక్కసారి హృదయపూర్వక జన్మదిన శు భాకాంక్షలు తెలుపుతున్నామని చెప్పారు మాజీ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్, పార్టీ మిర్యాలగూడ నియోజకవర్గ యువ నాయకులు నల్లమోతు సిద్ధార్థ, వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, నల్లగొండ జిల్లా మాజీ రైతు బంధు అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, నాయకులు ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి, అన్నబీమోజు నాగార్జున చారి పాల్గొన్నారు.

## మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ధ్యేయం

**-ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**



**మిర్యాలగూడ జూలై 18 ( నినాదం)** మహిళలను కోటీశ్వరాలను చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శు క్రవారం స్థానిక ఎస్వీ గార్డెన్ లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు - 2025 మిర్యాలగూడ నియోజకవర్గ స్థాయి మహిళా సంఘ సమైక్యాల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ మహిళలు సాధికారత సాధించాలంటే పొదుపు ఎంతో ముఖ్యమని ఆయన తెలిపారు. శ్రీనిధి రుణాల చెక్కులను అందజేశారు. డిఆర్డిఏ పిడి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో మొత్తం మండల సమైక్య లు6మొత్తం గ్రామ సంఘాలు202.మొత్తం సంఘాల సంఖ్య4129.మొత్తం సంఘ సభ్యులకు48713 ఉన్నాయన్నారు. గత ఆర్థిక సంవత్సరం 2024- 25 మహిళా సంఘాలకు బ్యాంకు రుణాలు 2247 సంఘాలకు 182 కోట్ల రూపాయలు అందించడం జరిగింది. ఈ ఆర్థిక సంవత్సరం బ్యాంకు రుణాల టార్గెట్ 3911 సంఘాలకు 181 కోట్ల రూపాయలు నిర్దేశించడం జరిగింది. ఈ ఆర్థిక సంవత్సరం బ్యాంకు రుణాలు నాటికి మహిళా సంఘాలకు 408 సంఘాలకు 52 కోట్ల 77 లక్షల బ్యాంకు రుణాలు అందించడం జరిగింది. లోన్ బీమా పథకంలో లబ్ధి పొందిన 27 మంది సభ్యులకు 25 లక్షల 53 వేల రూపాయలు అందించాం ప్రమాద బీమా ద్వారా 4 గురి సభ్యులకు 40 లక్షల రూపాయలు అందించడం జరుగుతుంది. శ్రీనిధి రుణాలు గత ఆర్థిక సంవత్సరం 1040 మంది సంఘ సభ్యులకు 11 కోట్ల 54 లక్షల రూపాయలు అందించడం జరిగింది. స్త్రీ నిధి రుణాలు ఆర్థిక సంవత్సరం ఈరోజు నాటికి 160 సంఘాలకు 2 కోట్ల 31 లక్ష రూపాయలు మంజూరు చేయడం జరిగింది. వడ్డీ లేని రుణాలు వడ్డీ రాయితీ ఈరోజు 3629 సంఘాలకు 3 కోట్ల 14 లక్షలు రూపాయలు అదేవిధంగా ఈరోజు బ్యాంకు రుణాలు శ్రీనిది రుణాలు కింద 568 సంఘాలకు 54 కోట్ల 83 లక్షల రూపాయలు చెక్కు రూపంలో అందించడం జరుగు తుంది. మహిళా సంఘ సభ్యులకు అదనపు జీవనోపాధి కొరకు స్వయం ఉపాధికై ఎంటర్ప్రైజెస్ కింద గత ఆర్థిక సంవత్సరం 2167 మంది సభ్యులకి 31 కోట్ల 25 లక్షల రూపాయలు బ్యాంకు మరియు శ్రీని ధి రూపం లో ఇవ్వడం జరిగింది. కొత్త సంఘాల ఏర్పాటుబి 2410 సభ్యులతో 241 సంఘాలు ఏర్పాటు చేయడం జరిగింది మహిళా సమాఖ్యలో నాయకత్వ మార్పిడి 202 గ్రామ సంఘాలు 6 మండల సమైక్య నాయకత్వం విజయవంతం చేయడం జరిగింది.

# విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ




కమలాపూర్ జులై 18 (నినాదం న్యూస్) మండలం ఉప్పల్ గ్రామంలో ఉన్న బాలుర, బాలికల ఉన్నత పాఠశా లలో పదవ తరగతి చదువుతున్న బాల బాలికలకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్ల మెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ జన్మదినం పురస్కరించుకొని మోడీ గిఫ్ట్ అనే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పాఠశాల ఆవరణలో 38 సైకిళ్లు పంపి ణీ చేశారు. ఈ కార్యక్ర మంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి, పాఠశాలల ప్రదా నోపాధ్యాయులు ,ఉపాధ్యా యులు, బీజేపీ అధ్యక్షులు ర్యాకం శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యులు బండారి సుధాకర్ ,నాయకులు పసునూటి రానాప్రతాప్ తూర్పాటి భాస్కర్ , చిట్టీ సుందరయ్య పోతిరెడ్డి శంకర్ దండవేణి, శ్రీనివాస్, మేడిపల్లి రాజు, ర్యాకం సుధాకర్, పోలు లింగన్న, దండవేణి బిక్షపతి, బండారి శ్రీనివాస్ ,బచ్చలి అంజయ్య , బ్రహ్మం,పలువురు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## తేనీరు సేవించిన ఉపముఖ్యమంత్రి భట్టి

**చింతపల్లి, జూలై 18( నినాదం):** రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నాగార్జునసాగర్ నుంచి హైదరాబాదుకు వెళు తూ మార్గ మధ్యలో మండల కేంద్రంలోని శ్రీ సాయి రాఘవేంద్ర హోటల్లో శుక్రవారం తేనీరు సేవించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార పార్టీ ప్రతినిధి మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను శాలువాతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. తేనీరు సేవించిన అనంతరం ఉప ముఖ్యమంత్రి హైదరాబాద్కు బయలుదేరి వెళ్లారు. ఎంతో సాదాసీదాగా రోడ్డు పక్కన తేనీరు సేవించిన ఉపముఖ్యమంత్రిని స్థానిక ప్రజలు, పార్టీ నాయకులు అభినందించారు.

## విద్యార్థులకు రాత పుస్తకాలు పంపిణీ



**నూతనకల్ జూలై 18(నినాదం):** నూతనకల్ లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ తాళ్లసింగారం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమం శుక్రవారం లయన్ తండు సత్యనారాయణ కుమారుడు తండు మహేష్ జ్ఞాపకార్థం 25 వేల ఆర్థిక సహకారంతో రాత పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దాత మాట్లాడుతూ విద్యకు పునాది పాఠశాల స్థాయిలోనే సక్రమంగా అందేలా చూడాలని, క్రమశిక్షణతో విద్యా భ్యాసం చేసి మీరు నలుగురికి సహాయం చేసే విధంగా ఉండాలని కోరారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి నాగం సుధీర్ రెడ్డి, కోశాధికారి బయ్య రవీందర్, కోఆర్డినేటర్ నారాయణరెడ్డి, షేక్ నాగుల్ మీరా, క్లబ్ అడ్మినిస్ట్రేటర్ పాల్గొన్నారు.

## పీహెచ్‌సీ వైద్యాధికారిణిగా పుష్పలత



**కోదాడ/అనంతగిరి, జూలై 18(నినాదం):** అనంతగిరి మండల వైద్యాధికారిణిగా పుష్పలత శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సూర్యాపేట జిల్లా మునగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ గా విధులు నిర్వహిస్తూ బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మండలంలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తామన్నారు .వైద్యశాఖ సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందుల కొరత లేకుండా చూస్తామన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆమెను పలువురు సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఏదుల, రేవల్లి రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, జూలై 18 (నినాదం)** రూ.25 కోట్లతో నిర్మించనున్న రేవల్లి, అనంతపురం, ఏదుల, తీగలపల్లి రోడ్డును వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శుక్రవారం పరిశీలించారు.ఈ రోడ్డు నిర్మాణంతో నాగర్ కర్నూల్, వనపర్తి నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాలకు రవాణా సౌకర్యం సులభతరం అవుతుందని ఆయన పేర్కొన్నారు. పలు గ్రామాలను అనుసంధానం చేస్తూ నిర్మించే ఈ రహదారి గ్రామీణ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన అన్నారు. వీలైనంత త్వరగా రహదారి నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో గోపాల్ పేట్ ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మంద సత్యశీలారెడ్డి, రేవల్లి మండల అధ్యక్షుడు పర్వతాలు, ఏదుల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆత్మీయ సమ్మేళనం

**భూపాలపల్లి, జూలై 18, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఇంజనీరింగ్ కమ్యూనిటీ హాల్ లో శుక్రవారం రెడ్డిగాండ్ల మహిళా సంఘం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెడ్డిగాండ్ల మహిళా సంఘం భవిష్యత్ కార్యాచరణ పై చర్చ జరిపారు. రాబోయే కాలంలో మహిళల ఆర్థిక అభివృద్ధి సాధ్యం పై పలువురు మాట్లాడారు. మహిళా సంఘాల నాయకురాలు రత్నం భాగ్యలక్ష్మి, తోడే వసంత, రాణి బండం, లీల సింగిరెడ్డి, మహేశ్వరి బొమ్మని మహేశ్వరి పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**-అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి**



**ఆసిఫాబాద్, జూలై 18 (నినాదం న్యూస్):** ప్రభుత్వ ఆసుపత్రులు, సామాజిక, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వివిధ అనారోగ్య సమస్యలపై వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శుక్రవారం జిల్లాలోని జైనూర్ మండల కేంద్రంలో గల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, అవుట్ పేషంట్ విభాగం, మందుల నిల్వలు, సదుపాయాలు, ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ అనారోగ్య సమస్యలపై ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా వైద్యులు, సిబ్బంది చర్యలు తీసుకోవాలని తెలిపారు. సకాలం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. అనంతరం మండలంలోని పవర్ గూడలో గల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి పాఠశాల పరిసరాలు, తరగతి గదులు, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి గదులు, పిల్లలకు అందిస్తున్న భోజనం నాణ్యత, పరిసరాలను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా బాలింతలు, గర్భిణులు, కిశోర బాలికలు, పిల్లల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఆరోగ్య కేంద్రం పరిధిలోని గర్భిణులకు వివరాలు నమోదు చేసుకునే విధంగా అవగాహన కల్పించడంతోపాటు సమయానుసారంగా అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించుకుని సరైన పౌష్టికాహారం తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. శారీరక, మానసిక ఎదుగుదల లోపం గల పిల్లలను గుర్తించి వారు సాధారణ స్థితికి వచ్చే విధంగా అవసరమైన మందులు, పౌష్టిక ఆహారం అందించాలని తెలిపారు. అనంతరం బూసిమెట్ట శిబిరాన్ని సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో అవినీతి అధికారులు

**మంచిర్యాల, బెల్లంపల్లిలో దాడులు**

**ఏసీబీ అదుపులో ఇద్దరు అసిస్టెంట్ లేబర్ అధికారులు**





**మంచిర్యాల ప్రతినిధి, జూలై 18, (నినాదం):** మంచిర్యాల జిల్లాలో ఏసీబీ దాడులు కలకలం రేపాయి. ఒకే రోజు ఏసీబీ అధికారులకు ఇద్దరు అధికారులు చిక్కారు. ఒకే రోజు రెండు చోట్ల ఏసీబీ దాడులు నిర్వహించారు. రెండు వేర్వేరు ఘటనల్లో ఇద్దరు అధికారులు లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. ఈ ఇద్దరూ కూడా అసిస్టెంట్ లేబర్ అధికారులు కావడం ఒక్కసారిగా జిల్లాలో కలకలం రేపింది. ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ..మంచిర్యాలలో అసిస్టెంట్ లేబర్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న రామ్మోహన్ ను ఓ బాధితుడు ఆశ్రయించాడు. బాధిత తమ్ముడు లేబర్ కార్డు కలిగి ఉండి మృతి చెందాడు. లేబర్ కార్డు ఉండడంతో రూ.6.30 లక్షలు రావాల్సి ఉంది. దీనికోసం బాధితుడిని అధికారి రూ. 1.50 లక్ష డిమాండ్ చేశాడు. చివరికి రూ. 50 వేలకు ఒప్పుకున్నాడు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. శుక్రవారం అధికారి ఇంట్లో బాధితుడి నుంచి అసిస్టెంట్ లేబర్ అధికారి రామ్మోహన్ రూ. 50 వేలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. లిబెల్లంపల్లిలో... బెల్లంపల్లి సహాయ కార్మిక అధికారి కార్యాలయం పై కూడా ఏసీబీ అధికారులు దాడులు చేశారు. అసిస్టెంట్ లేబర్ అధికారి సుకన్య ఓ మహిళ భర్త చనిపోవడంతో అధికారిని ఆశ్రయించింది. భర్తకు లేబర్ కార్డు ఉండడంతో ఆమెకు రూ. 1.30 లక్ష రావాల్సి ఉండగా రూ. 50 వేలు డిమాండ్ చేసింది. రూ.30 వేలకు ఒప్పుకుంది. శుక్రవారం బెల్లంపల్లిలో అసిస్టెంట్ లేబర్ అధికారి సుకన్య తన అసిస్టెంట్ ను బయటకు పంపించి రూ.30 వేలు తీసుకురావాలని పేర్కొంది. దీంతో బాధితురాలు రూ. 30 వేలు అధికారి అసిస్టెంట్ లంచం తీసుకుంటుడగా ఏసీబీ అధికారులు ఆమెను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. దీంతో ఆమెతోపాటు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సుకన్యను అదుపులో తీసుకొన్నారు.

# జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో బాలికలకు అవగాహన







**కరీంనగర్, (నినాదం):** జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, కరీంనగర్ (డీఎస్ఎల్ఏ)ఆధ్వర్యంలో ఎన్ఏఎల్ఎస్ఏ(సిహెచ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీస్ టు చిల్డ్రన్) న్యాయ సేవల పథకం కింద సప్తగిరి కాలనీ, కరీంనగర్ లోని %ఖ+దీఎ% బాలికల పాఠశాలలో చట్టపరమైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తలుగా న్యాయవాదులు రంగయ్య, చంద్రప్రకాశ్ రెడ్డి, మరియు పారాలీగల్ వాలంటీర్ సంజయ్ కుమార్ హాజరై విద్యార్థులకు చట్టంపై వివిధ అంశాల్లో అవగాహన కల్పించారు. బాలికలకు చట్టపరమైన అవగాహన యొక్క ప్రాముఖ్యత, జువెనైల్ జస్టిస్ చట్టం,పీఓసీఎస్ఓ చట్టం, విద్య హక్కు చట్టం, బాల కార్మిక నిషేధ చట్టం వంటి బాలల హక్కులను పరిరక్షించే ముఖ్య చట్టాల గురించి వివరించారు. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ (డీఎస్ఎల్ఏ) యొక్క పాత్ర అందుబాటులో ఉన్న బాలమిత్ర న్యాయ సేవలు, బాలలపై దాడులు, దుర్వినియోగం, హక్కుల హరణ వంటి సమస్యలపై ఎలా ఫిర్యాదు చేయాలి మరియు న్యాయ సహాయం ఎలా పొందాలి అనే అంశాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు ఎంతో సమాచారం అందించి చట్టపరంగా చైతన్యవంతులుగా తయారుకావడంలో తోడ్పడుతుందని పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు తెలిపారు.

## ఖేలో ఇండియా ఖోఖో సెంటర్‌ను సందర్శించిన

# ఢిల్లీ డిప్యూటీ డైరెక్టర్ ప్రదీప్ కుమార్



**సుల్తానాబాద్, జూలై 18 (నినాదం):** ఖేలో ఇండియా ఖో ఖో సెంటర్ ను స్పోర్ట్స్ అథా రిటీ ఆఫ్ ఇండియా డిప్యూటీ డైరెక్టర్ ప్రదీప్ కు మార్ సందర్శించారు. శుక్రవారం సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ క ళాశాల మైదానంలో ఖేలో ఇండియా ఖో ఖో సెం టర్ కోచ్ గెల్లు మధుకర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఖో ఖో శిక్షణ శిబిరాన్ని సందర్శించి, జిల్లా, రాష్ట్ర స్థాయి, జాతీయస్థాయి పోటీల్లో ప్ర తిభ చాటే విధంగా క్రీడాకారులను తయారు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండ ల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య, డి వై ఎస్ ఓ సురేష్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముత్యాల రవీం దర్, హైస్కూల్ ప్రిన్సిపాల్ రత్నాకర్ రెడ్డి, సీనియ ర్ పి డి అంత శంకరయ్య గౌడ్, కాంగ్రెస్ శ్రేణుడు కుమార్ కిషోర్, అథ్లెటిక్ కోచ్ పవన్, కరీంనగర్ డివైఎస్ఓ ఉట్కూరి శ్రీనివాస్ గౌడ్, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రహరీకి రైలింగ్ ఏర్పాటు చేయాలి



**మంథని జూలై 18 (నినాదం)** బొక్కల వాగు ప్రహరీ గోడ నిర్మించిన అనంతరం ఇరిగేషన్ అధికారులు ఏర్పాటు చేయకపోవడం ఇద్దరు యువకులు పొరపాటున వాళ్లు పై కూర్చుని అదుపుతప్పి పడిపోవడం జరిగిందని, వెంటనే అధికారులు స్పందించి ప్రహరీ గోడకు రైలింగ్ ఏర్పాటు చేయాలని మంథని బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు సబ్బాని సంతోష్ పేర్కొన్నారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు సబ్బాని సంతోష్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు బొక్కల వాగు ప్రహరీ గోడను పర్యవేక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ అధికారులు వెంటనే స్పందించి రైలింగ్ నిర్మాణం చేపట్టాలని వారు కోరారు . ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శ్రావణ్ కుమార్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# సకల సౌకర్యాలతో నూతన డిగ్రీ కళాశాల భవనానికి నిర్మాణానికి కృషి

**విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించడమే మా లక్ష్యం**

**100% ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి**

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు**



**సుల్తానాబాద్, జూలై 18(నినాదం):** విద్యార్థుల సంఖ్య 300పెంచితే త్వరలో సకల సౌ కర్యాలతో ఐదు ఎకరాల విస్తీర్ణంలో నూతన డిగ్రీ కళాశాల నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యేచింతకుంటవిజయ రమణారా వు హామీ ఇచ్చారు. సుల్తానాబాద్ ప్రజల చిరకాల స్వప్నం నెరవేరిందని, చాలా సంతోషంగా ఉందని అన్నారు.శుక్రవారం సుల్తానాబాద్ మున్సిపల్ కేం ద్రంలో పాత జెండా వద్ద బాలికల మహాత్మ జ్యోతి బా పూలే బాలికల డిగ్రీ కళాశాల నూతన భవనా న్ని స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల భవి ష్యత్తుకు బంగారు బాటలు వేసేలా ప్రభుత్వ కళా శాలను ప్రోత్సహిస్తున్నామని 2023 సంవత్సరం లో ప్రారంభించిన ఈ కళాశాలలో మొదటి సంవ త్సరమే 92 శాతం ఉత్తీర్ణత సాధించిందని రాను న్న రోజుల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయినీలు కృషి చేయాలని అన్నారు. గతంలో కళాశాల పాఠశాలలో ఉండడంతో విద్యార్థుల కు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రిన్సిపాల్ తమ దృష్టికి తీసుకురాగా తక్షణమే స్పందించి అ న్ని వసతులతో ఉన్న ఈ భవనాన్ని ఎంచుకొని ప్రారంభించుకోవడంజరిగిందని అన్నారు.రానున్న విద్యా సంవత్సరానికి ఇప్పుడు ఉన్న విద్యార్థుల సంఖ్య కంటే ఎక్కువగా 300 మంది విద్యార్థినిలు ఉండేలా కృషి చేయాలని తద్వారా జిల్లా మంత్రి శ్రీధర్ బాబు, మంత్రి పొన్నం ప్రభాకర్ సహాయంతో రానున్న రోజుల్లో అధునాతన సౌకర్యాలు ఉండే విధంగా 5 ఎకరాల స్థలాన్ని పరిశీలించి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సహా యంతో అధునాతన సౌ కర్యాలు ఉన్న నూతన బిల్డింగ్ నిర్మించేందుకు కృ షి చేస్తానని అన్నారు. విద్యార్థులకు వారం రోజు ల్లోనే గీజర్ సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. గత పాలకులు విద్యార్థుల భవిష్యత్తు ను విస్మరించారనిప్రస్తుతంముఖ్యమంత్రి విద్యార్థుల భవిష్యతే లక్ష్యంగా పాలన కొనసాగిస్తున్నారని విద్యార్థులకురుచికరమైనభోజనాన్ని అందించేందుకు మెస్ చార్జీలను పెంచారని పేర్కొన్నారు. 140 కోట్ల జనాభా ఉన్న దేశమనదని మన దేశం లో ఉన్న విద్యార్థులు రానున్న రోజుల్లో క్రీడల్లో సై తం రాణించాలని గోల్ మెడల్ సాధించేలా క్రీడాకా రులను తయారు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. వేణు, జిల్లా గ్రంథా లయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్. ఆర్టీ వో బి.గింగయ్య, మార్కెట్ చైర్మన్ మినుపాల ప్ర కాష్ రావు,గురుకులాల రీజినల్ కోఆర్డినేటర్ అం జనీకుమారి, ప్రిన్సిపాల్ వనజ, సింగిల్ విండో చైర్మ న్ శ్రీగిరి శ్రీనివాస్, మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్, మున్సిపల్ మాజీ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమ తా కృష్ణ, తహసిల్దార్ బషీర్, మున్సిపల్ కమిషన ర్ టి.రమేష్, ఎంపీడీవో దివ్యదర్శన్ రావు, కాంగ్రె స్ పార్టీ నాయకులు గాజుల రాజమల్లు,వేగోళం అ బ్బయ్య గౌడ్, సాయిరి మహేందర్,దామోదర్ రా వు, ముస్త్యాల రవీందర్, కుమార్ కిషోర్, సత్యం, భూపతిపూర్ జేబీపీవిద్యాలయంప్రిన్సిపాల్ రాజేశం, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మాజీ కౌన్సిలర్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సేవలు అందించడమే లయన్స్ క్లబ్ లక్ష్యం

**లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జూపల్లి**



**సుల్తానాబాద్, జూలై 18(నినాదం):** పేద ప్రజలకు సేవలు అందించడమే లయన్స్ క్లబ్ లక్ష్యమని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జూపల్లి తిరు మలరావు స్పష్టం చేశారు.శుక్రవారంసుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని పూసాల జెడ్పిఉన్నత పా ఠశాలలో వలస నీలయ్య సహకారంతో పదవతర గతి విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగానోటుబు క్కులతో పాటుపాఠ్య పుస్తకాలను లయన్స్ క్లబ్ ప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా క్లబ్ వారు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశా లలో చదివితే ప్రతి విద్యార్థికి బంగారు భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. ఉన్నత చదువులు చదివి మండల స్థాయిలో మొదటి ర్యాంకు సాధించి, పా ఠశాల పేరు నిలపాలని అన్నారు.అనంతరం హె చ్ఎం శ్రీనివాస్మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమనికొనియాడారు.విద్యార్థులకు నోటుబుక్కులు అందజేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా చీఫ్ కో-ఆర్డినేటర్ వలస నీలయ్య, జిల్లా హంగర్ రిలీఫ్ కో-ఆర్డి నేటర్ మాటేటి శ్రీనివాస్, క్లబ్ ఉపాధ్యక్షు లు పూసాల సాంబమూర్తి, కార్యదర్శి ఎరబెల్లి సు ధీర్ రావు, పాఠశాల ప్రధానోపా ధ్యాయులు శ్రీని వాస్ అధ్యాపకులు సతీష్, స్వర్ణలత, సారయ్య లతో పాటు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**-ఏఎస్పీ చిత్తరంజన్**



**ఆసిఫాబాద్, జూలై 18 (నినాదం న్యూస్):** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఏఎస్పీ చిత్తరంజన్ అన్నారు. పోలిస్ మిత్ర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రెబ్బెన మండలంలోని గోలేటీ భీమ్మన్న మైదానంలో వాలీబాల్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు చెడు అలవాట్లతో యువత తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని.. మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ.. క్రీడలతో పాటు చదువుపై దృష్టి సారించి.. ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. అంతకుముందు క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించి విద్యార్థులతో కాసేపు ఆయన వాలీబాల్ ఆడారు. ఈ కార్యక్రమంలో సీఐ బుద్దేస్వామి. ఎస్ఐ చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

## చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు

**-చెన్నూర్ రూరల్ సీఐ బన్సీలాల్**



**చెన్నూర్ జూలై 18 (నినాదం న్యూస్):** కోటపల్లి మరియు నీల్వాయి మండల పరిధిలో గల గ్రామాలలో చట్టాన్ని అతిక్రమించి శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని చెన్నూర్ రూరల్ సీఐ బన్సీలాల్ తెలిపారు కోటపల్లి, నీల్వాయి మండలాల పరిధిలో ఎవరైనా చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడిన, ఉద్దేశ్య పూర్వకంగా శాంతి భద్రతలకు విఘాతం కల్గించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొనబడుతాయి. అదేవిధంగా అక్రమ ఇసుక రవాణా, పి డి ఎస్ రైస్ రవాణా, గుడుంబా రవాణా చేయడం, గంజాయి అమ్మకం మరియు సేవించడం వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకోవడమే గాక వారిపై పీడీ యాక్ట్ కేసులు కూడా నమోదు చేయబడును. అదేవిదంగా చట్టాన్ని అతిక్రమించి గొడవలకు పాల్పడడం మరియు ఉదేశ్య పూర్వకంగా శాంతి భద్రతలకు విఘాతం కల్గించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడమేగాక అటువంటి ప్రవర్తన కలిగిన వారిపై రౌడీ షీట్స్ కూడా ఓపెన్ చేయబడుతాయి కావున ప్రతి ఒక్కరు చట్టానికి లోబడి వుంటూ పోలీస్ వారికి సహకరించాల్సిందిగా చెన్నూర్ రూరల్ సీఐ బన్సీలాల్, కోటపల్లి, నీల్వాయి ఎస్ ఐ లు రాజేందర్, శ్యామ్ పటేల్ తెలిపారు...

# జడ్పిటిసిగా ఆశీర్వదించండి



**సుల్తానాబాద్, జూలై 18 (నినాదం):** నలుగురికి సేవ చేయాలనే ఆశయంతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సుల్తానా బాద్ జిల్లా పరి షత్ సభ్యుని గావస్తున్నాననిబీసీసంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్ సుల్తానాబాద్ మండల ప్రజలనుకోరారు.అనంత రం ఆయన మాట్లాడుతూ, తాను గత 20 సంవత్సరాల సుదీర్ఘ కాలంగా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేశానని చెప్పారు. నిరుపేద విద్యా ర్థిని విద్యార్థుల చదువుల కోసం, ఆర్థిక సహాయం చేయడమే కాకుండా, ఎంతోమంది నిరుపేద మహి ళల వివాహానికి ఆర్థిక సహాయం అందజేసి ఆదు కున్నానన్నారు. ఆపద ఎక్కడ ఉంటే తాళ్లపల్లి మ నోజ్ గౌడ్ అక్కడ ఉంటాడని స్పష్టం చేశారు. రా నున్న సుల్తానాబాద్ మండల బీసీ రిజర్వు స్థానం నుండి బిఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో ఉంటున్నాన ని, మహిళలు, యువత, తనకు మద్దతు తెలిపి జిల్లా పరిషత్ సభ్యునిగా అధిక మెజార్టీతో గెలి పించాలని తాళ్లపల్లి మనోజ్ గౌడ్ మండల ప్రజల ను అభ్యర్థించారు. సుల్తానాబాద్ మండలం అన్ని గ్రామాలలో తాను సామాజిక సేవ కార్యక్రమాలు చేశానని ఆయన అన్నారు. తాళ్లపల్లి ఆగయ్య ఫౌండేషన్ ఏర్పాటు చేసి, 1000 కి పైగా సామాజి క సేవ కార్యక్రమాలు చేసినట్లు మనోజ్ గౌడ్ తెలి పారు. తనను గెలిపిస్తే మండలంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.

# ఆధార్ అపడేషన్ కోసం ప్రత్యేక క్యాంపు ఏర్పాటు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష**



**పెద్దపల్లి, జూలై 18(నినాదం):** ఆగస్టు 5 నుంచి 8 వరకు కలెక్టరేట్ లో ఆధార్ అప్ డేషన్ కోసం ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.నూతనంగా ఆధార్ కార్డు పొందేందుకు మీసేవ ద్వారా అడ్రస్ తో జారీ చేసిన బర్త్ సర్టిఫికెట్ , తల్లి లేదా తండ్రి అప్ డేట్ చేసిన ఆధార్ కార్డు ఉండాలని అన్నారు.ఆధార్ కార్డులో అడ్రస్ మార్పు కోసం ఓటర్ ఐడి లేదా పాస్ పోర్ట్ లేదా నివాస సర్టిఫికెట్,బ్యాంకు పుస్తకం,పోస్టల్ బుక్ తో సహా అటెస్టడ్ దరఖాస్తు ఫారం ఉండాలని కలెక్టర్ తెలిపారు.ఆధార్ కార్డులు పేరు స్పెల్లింగ్ పొరపాట్ల సవరణకు ఓటర్ ఐడి లేదా పాస్ పోర్ట్ లేదా ప్యాన్ కార్డు లేదా ఎస్.ఎస్.సి మార్కుల మెమో లేదా డ్రైవింగ్ లైసెన్స్ లేదా మైనర్ ఐతే బర్త్ సర్టిఫికెట్ ఉండాలని,పెళ్లి తర్వాత పేరు మార్పు కోసం సబ్ రిజిస్టర్ జారీ చేసిన మ్యారేజ్ సర్టిఫికెట్,పెళ్లి ఫోటో, ఇతర గుర్తింపు కార్డులు ఉండాలని, పూర్తిగా పేరు మార్పు కోసం గెజిటెడ్ చేసి ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఆధార్ కార్డు లో డేట్ అఫ్ బర్త్ కరెక్షన్ కోసం బర్త్ సర్టిఫికెట్,21 సంవత్సరాల పైబడిన వారికి ఫోటో తో కూడిన మార్కుల మెమో లేదా ఇండియన్ పాస్పోర్ట్ ఉండాలని అన్నారు.ఆధార్ కార్డు బయోమెట్రిక్ అప్డేట్ కోసం బయట 100 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని,ప్రస్తుతం ఈ క్యాంపులో అవసరం లేదని అన్నారు.కలెక్టరేట్ లో ఏర్పాటుచేసే ఆధార్ అప్డేట్ క్యాంపు ను అవసరమైన ప్రజలు,ఉద్యోగులు వినియోగించుకో వాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# గర్జిస్తున్న గ్రామ సింహాలు

**పలు కాలనీవాసులపై దాడి**

**కేవలం పోచమ్మ వాడలో ఒక్క రోజులోనే సుమారు ఆరుగురిపై దాడి**



**మంథని జూలై 18 (నినాదం):** మంథని మున్సిపల్ పరిధిలోని పోచమ్మ వాడలో వీధి కుక్కల దాడికి సుమారు ఆరుగురు వ్యక్తులు బలి అయ్యారు.శుక్రవారం సాయంత్రం పోచమ్మ వీధి లో కుక్కలు సామాన్య ప్రజలపై దాడి చేయడంతో కాలనీ వాసులు భయభ్రాంతులకు గురవుతున్నారు. కుక్కల బెడదను నియంత్రించాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో ఈ రకమైన పరిస్థితులు నెలకొన్నాయని వాపోతున్నారు.మంథని మున్సిపల్ పరిధిలోని ఏ వీధిలో చూసినా సుమారు 20 నుంచి 30 శునకాలు యదేచ్ఛగా తిరుగుతూన్నాయి. ఇప్పటికే ఒకపక్క కోతులతో సతమతమవుతున్న మంథని ప్రజానీకానికి కుక్కల రూపంలో మరో కొత్త సమస్య వచ్చి పడినట్లు అయ్యింది. సీజనల్ వాదులు వచ్చే కాలం కావడం దీనికి తోడు ఉన్నట్టుండి వీధి కుక్కలు దాడి చేస్తుండడంతో ప్రమాదం ఏ రూపంలో వస్తుందని అంచనా వేయలేకపోతు న్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి కుక్కల బెడదలు లేకుండా చేయాలని సామాన్య ప్రజలు కోరుతున్నారు.

# ప్రాణం తీసిన ఇసుక ట్రాక్టర్

**మృతుడు పెద్దపల్లి ఏసిపి తండ్రి**



**మంచిర్యాల ప్రతినిధి, జూలై 18(నినాదం):** ఇసుక ట్రాక్టర్ ఓ వ్యక్తి ప్రాణం తీసింది. పాత మంచిర్యాలలో ఈ సంఘటన చోటు చేసుకుంది. జైపూర్ మండలం రసూల్ పల్లెకు చెందిన గజ్జి ఐలయ్య (85) సింగరేణి విశ్రాంతి కార్మికుడు. శుక్రవారం పని నిమిత్తం ద్విచక్ర వాహనంపై హాజీపూర్ కు వెళ్లాడు. తిరిగి ఇంటికి ద్విచక్ర వాహనంపై వస్తుండగా పాత మంచిర్యాల వద్ద ఇసుక ట్రాక్టర్ డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా నడిపి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టాడు. ఎంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు పెద్దపెల్లి ఏసిపి గా విధులు నిర్వహిస్తున్న కృష్ణ తండ్రి. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



**మహాముత్తారం జులై 18, (నినాదం):** ప్రభుత్వ పాఠశాలల్లోని నాణెమైన విద్య అందుతుందని మహాముత్తారం ఎంఈఓ మండల రవీందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మండలంలోని గొల్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉపాధ్యాయుల సహకారంతో టై బెల్టుల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఒత్తిడి లేని స్వేచ్ఛపూరిత విద్యా విధానం జరుగుతుందని, విద్యార్థుల మానసిక వికాసానికి ఎంతగానో తోడ్పడుతుందని తెలిపారు. తల్లిదండ్రుల పిల్లలను ప్రైవేట్ పాఠశాలల్లో చేర్చి ఫీజులు వృధా చేసుకుంటున్నారని అందులో కేవలం బట్టీ విధానం మాత్రమే సాగుతుందని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల ద్వారా నాణ్యమైన ఉపాధ్యాయులతో గుణాత్మక, ఒత్తిడి లేని విద్యా విధానం విద్యార్థులకు అందించబడుతుందని విద్యార్థులకు మానసిక వికాసం, క్రీడలు,కృత్యాధార విధానం జరిగి మానసిక, శారీరక అభివృద్ధి జరుగుతుందని తెలియజేశారు. ప్రధానోపాధ్యాయులు బుచ్చిరాములు, ఉపాధ్యాయులు మౌనిక,కుసుమ సురేష్, ఆరె రాకేష్ రెడ్డి, శ్రీనివాస్, నెహ్రూ నాయక్ అంగన్వాడి టీచర్ సరిత పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను అందించి ఆదుకోండి



**మంథని, జూలై 18 (నినాదం):** ఇప్పటికి వరకు ప్రభుత్వం నుండి నాకు ఎలాంటి సహాయం అందలేదని, ట్రై సైకిల్ తో పాటు రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు, వికలాంగుల పెన్షన్ ఇప్పించి ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని మంథని మండలం నాగారం గ్రామానికి చెందిన దివ్యాంగుడు కన్నూరి ఓదెలు వేడుకుంటున్నాడు.ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయం అందక దిక్కు తోచని స్థితిలో మంథని అంబేద్కర్ ప్రధాన చౌరస్తాతో పాటు పట్టణంలో బిక్షటన చేస్తూ ఓదెలు దుర్భర జీవనా న్ని కొనసాగిస్తున్నట్లు తెలిపాడు. నాగారం గ్రామానికి చెందిన కన్నూరి ఓదెలు ఓ ప్రమాదంలో తన కుడి కాలును కోల్పోయాడు. దింతో దిక్కు తోచని స్థితిలో ఉన్న ఓదెలు రోజు వారి జీవనం కొరకు బిక్షటన చేసుకుంటూన్నాడు.వృద్ధురాలు అయిన తన తల్లి వద్ద ఉంటూ జీవనాన్ని కొనసాగిస్తున్నాడు. తన దీనస్థితిని చూసి దాతలు కూడా ముందుకు వచ్చి సహాయం చేయాలనీ కోరుతున్నాడు.

నినాదం



### హైడ్రో ఎలక్ట్రికల్ పవర్ ప్రాజెక్టులలోని అన్ని యూనిట్లు

# వినియోగంలోకి తీసుకురావాలి

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క**



**నల్లగొండ ప్రతినిధి జులై 18 ( నినాదం):** రాష్ట్రంలోని అన్ని హైడ్రో ఎలక్ట్రికల్ పవర్ ప్రాజెక్టుల లోని అన్ని యూనిట్లు వినియోగంలోకి తీసుకురావాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన నల్గొండ జిల్లా, నాగార్జునసాగర్ జెన్కో పవర్ హౌస్ లో రాష్ట్రంలోని హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్టులపై పై సమీక్ష నిర్వహించారు .ముందుగా అధికారులు అన్ని అధికారులు హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. ఆయా పవర్ ప్రాజెక్టుల వారిగా ప్రస్తుత పరిస్థితిని వివరించారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి అధికారులకు వివిధ అంశాలపై దిశ నిర్దేశం చేస్తూ .పవర్ ప్రాజెక్టు యూనిట్లు ఆలస్యం కాకుండా చూసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం ఉండవద్దని, ఇందుకొక క్యాలెండర్ ను రూపొందించాలని, ఏ ప్రాజెక్టు ఎప్పుడు పూర్తవుతుందో దాని ప్రకారం ప్రతి వారం సమీక్షించాలని, ముందు నుండే సమీక్షలు నిర్వహించాలని చెప్పారు. ప్రతి సంవత్సరం పవర్ కు డిమాండ్ పెరుగుతున్నదని, సంవత్సర కాలంలోనే 2000 మెగావాట్ల పవర్ డిమాండ్ పెరిగిందని, పెరుగుతున్న పవర్ డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని పవర్ ను ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రపంచంలో వస్తున్న నూతన సాంకేతికతపై సిబ్బందికి అప్డేట్ అయ్యే విధంగా శిక్షణ ఇవ్వాలని, దీనిపై అధ్యయనం చేసి పెరుగుతున్న పవర్ డిమాండ్ ను దృష్టిలో ఉంచు కొని అప్డేట్ అయ్యేలా చూడాలన్నారు. ఇందుకు పీరియాడికల్ సమీక్షలు నిర్వహించాలని, రాష్ట్రంలో ఉన్న జెన్కో సిబ్బంది సీఎండి మొదలుకొని కింది స్థాయి వరకు కొత్త టెక్నాలజీ పై మూడు రోజులపాటు రెసిడెన్షియల్ శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భవిష్యత్తులో రెన్యూవబుల్ ఎనర్జీ పై దృష్టి సారించాలని, ప్రపంచవ్యాప్తంగా రెన్యువబుల్ ఎనర్జీకి వెళ్తున్న దృష్ట్యా దీనిపై దృష్టి సారించాలన్నారు. గడచిన సంవత్సరం కాలంలో జెన్కో సిబ్బంది ఒక పద్ధతి ప్రకారం పనిచేయడం వల్ల ఎలాంటి బ్రేక్ డౌన్లు, విద్యుత్ కోతలు లేకుండా ఇందుకుగాను ఆయన శాఖలోని అధికారులు, సిబ్బందిని అభినందించారు. విద్యుత్ ఉత్పత్తి సరఫరాలో ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతిదీ విద్యుత్ పైన ఆధారపడి ఉన్నదని, రాష్ట్ర స్థూల ఉత్పత్తి విద్యుత్ పైన ఆధారపడిందని తెలిపారు. వారి వెంట రాష్ట్ర జెన్కో సిఎండి డాక్టర్ హరీష్ .జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, నాగార్జునసాగర్, మిర్యాలగూడ, దేవరకొండ శాసన సభ్యులు జైవీర్ రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి, బాలు నాయక్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ అదనపు కలెక్టర్లు జే. శ్రీనివాస్, నారాయణ అమిత్, హైడల్ డైరెక్టర్ పి. బాలరాజు, సిఇ నారాయణ, ఎస్ఈ లు వెంకటరమణ, ఓ అండ్ ఎం డి ఎస్ ఈ రఘురాం, సివిల్ ఎస్ ఈ డి .రామకృష్ణారెడ్డి, సి ఈ మంగేష్ కుమార్, ఈ ఉపేందర్ తదితరులు ఈ సమీక్షకు హాజరయ్యారు.



### కమలదళంలో

# ఈటల కాక!?

**కాషాయ పార్టీలో మొదలైన అసమ్మతి రాగం**

**మాజీ మంత్రి వర్గాన్ని పక్కన పెడుతున్నారా!**

**ఈటల బీజేపీ నేత కాదా?**

**రాజేందర్ వర్గాన్ని నాయకులు విస్మరిస్తున్నది నిజం కాదా...?**

**ఈటల ఫోటో లేకుండా "స్థానిక" గెలుపు సాధ్యమా..?**

**జమ్మికుంట, జులై 18 (నినాదం):** హుజురాబాద్ నియోజకవర్గ కాషాయ పార్టీలో అసమ్మతి రాగం మొదలైంది. ఈటల రాజేందర్ అనుచరులను పార్టీకి దూరం పెడుతూ.. కొంత మంది నేతలు తమ ఇష్టానుసారం ప్రవర్తిస్తున్నారని గత కొద్దిరోజులుగా ఈటల రాజేందర్ అభిమానులు, నాయ కులు కార్యకర్తలు తమ ఆవేదనను కేంద్ర మంత్రి బండి సంజయ్ దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ, స్థానిక నేతల్లో ఎలాంటి మార్పు రాలేదు. ఇదే విషయాన్ని మల్కాజి గిరి పార్లమెంటు సభ్యులు, మాజీ మంత్రి ఈటల రాజేందర్ దృష్టికి తీసుకువెళ్తే..అందరం కలిసి పని చేయాలని విభేదాలు వద్దని తన కార్యకర్తలకు, నాయకులకు సూచించారు. దీంతో ఇన్ని రోజులు ఆయన మాట మీద నిలబడి తమ పనులు తాము చేసుకుంటూ వచ్చారు. కానీ, ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికలు వస్తునందున ఈ ఎన్నికల్లో ఈటల వర్గీయులకు టికెట్స్ రావడం కష్టమే అని వారు అనుమానం వ్యక్తం చేస్తూ.. నియోజకవర్గం లోని మండల కేంద్రాలలో ఈటల రాజేందర్ వర్గీయులు సమావేశాలు నిర్వహించుకొని.. రెండు రోజుల్లో శామీర్ పే టకు బయలుదేరి వెళ్లడానికి సర్వం సిద్ధం చేసుకున్నట్లు స్థానికంగా జోరుగా చర్చ జరుగుతున్నది. క్రమశిక్షణకు మారుపేరుగా ఉన్న బీజేపీ లో ఒక వర్గం మరొక వర్గాన్ని దూరంగా ఉంచుతూ.. వారిని పార్టీకి దూరం చేసే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారని ఈటల రాజేందర్ వర్గీయులు ఆరోపణలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా, పార్టీలో మొదటి నుండి కాషాయం జెండా మోసిన నాయకులను సైతం ఒక వర్గం వారు పార్టీ కార్యక్రమాలకు పిలవడం లేదని బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ దృష్టికి ఈ సమస్యలు వెళుతున్నాయా? లేక ఆయన దృష్టికి పోకుండా స్థానిక నేతలు అడ్డుకుంటున్నారా? అనేది తెలియదు. ఏది ఏమైనా దేశవ్యాప్తంగా బీజేపీ గాలి వీస్తున్న ఈ తరుణంలో హుజురాబాద్ నియోజకవర్గం లో మాత్రం విభేదాలు తారస్థాయికి చేరుకున్నాయి. ఇవి ఇలాగే కొనసాగితే నియోజకవర్గం లో ఒక్క వార్డు మెంబర్ గా కూడా బీజేపీ నేతలు గెలుచుకునే అవకాశాలు తక్కువగా ఉంటాయని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ఈటల రాజేందర్ ఫోటో లేకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి గెలిచే సత్తా ఎంతమందికి ఉందని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

**బలమే ఈటల బలగం...**

ఎంతోమందికి రాజకీయంగా ఎదగడానికి సహకరించిన ఈటల రాజేందర్ మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో హుజురాబాద్ ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి చెందగా, మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులుగా పోటీ చేసి అక్కడ గెలిచి పార్లమెంటుకు వెళ్లారు. ఈటెల రాజేందర్ అడపాదడపా నియోజకవర్గం లోని కొన్ని కార్యక్రమాలకు హాజరవుతున్నప్పటికీ ఆయన మీద అభిమానం మాత్రం స్థానిక ప్రజలకు తగ్గలేదు. ఈటల రాజేందర్ ఎప్పుడు నియోజకవర్గానికి వచ్చిన స్వచ్ఛందంగా ప్రజలు కదిలి వెళ్లి ఆయనకు స్వాగతం పలకడం కనిపిస్తుంది. ఉప ఎన్నికల సమయంలో అప్పటి రాష్ట్ర క్యాబినెట్ మొత్తం హుజరాబాద్ నియోజకవర్గం లో తిరిగి ఈటల రాజేందర్ ఓటమికి ప్రయత్నం చేసిన అనే గెలుపును ఎవరు ఆపలేకపోయారు అది ఈటల రాజేందర్ చరిష్మా. తాను ఎక్కడ ఉన్నా హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలు నా గుండెల్లో ఉంటారని ఎన్నో సందర్భాల్లో ఆయన గుర్తు చేశారు. తన రాజకీయ ప్రస్థానానికి హుజురాబాద్ నియోజకవర్గం నాంది పలికిందని, భవిష్యత్తులో తన సేవలను ఇక్కడ అందిస్తానని ఆయన పలుమార్లు తెలిపారు. ఈటల రాజేందర్ అనుచరులుగా ముద్రలు వేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో తమకు టికెట్లు ఇవ్వకుండా కొంతమంది అడ్డుపడుతున్నారని, తమకు న్యాయం జరగకపోతే తమ దారి మేము చూసుకుంటామని స్థానిక ఈటల అనుచరులు నాయకులు బహిరంగంగానే చెప్తున్నారు. ఈటల స్పందిస్తే తప్ప.. ఈ సమస్యకు పరిష్కారం కనబడటం లేదు. ఇప్పటికే హుజురాబాద్ నియోజకవర్గం కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి తన పదవికి పార్టీకి రాజీనామా చేసి సంచలనం సృష్టించారు. ఇదే దారిలో మరికొంతమంది నేతలు ఉన్నట్లు సమాచారం.

# లోతట్టు ప్రాంతాల్లో జాగ్రత్తలు తీసుకోండి: డిప్యూటీ మేయర్

**హైదరాబాద్‌లో భారీ వర్షాలు – జిహెచ్ఎంసి అప్రమత్తంగా పనిచేయాలి**

**హైదరాబాద్, (నినాదం):** నగరంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో, గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి జిహెచ్ఎంసి అధికారులకు ముఖ్య సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "జిహెచ్ఎంసి ఎమర్జెన్సీ మాన్సూన్ టీములు పూర్తిగా అప్రమత్తంగా ఉండాలి. ప్రతి ప్రాంతంలో నియమిత బృందాలు చురుకుగా స్పందిస్తూ, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కంట్రోల్ రూమ్ ద్వారా 24 గంటలు అందుబాటులో ఉండాలి," అని ఆదేశించారు. అలాగే, మ్యాన్ హోల్స్, నీటిలో మునిగిపోయే ప్రాంతాలు వంటి ప్రమాదకర ప్రాంతాలకు జాగ్రత్తగా బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలకు కూడా అవసరం లేనిపక్షంలో బయటికి వెళ్లకుండా, విద్యుత్ స్తంభాలు మరియు నీటి ప్రవాహ ప్రాంతాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు."ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండటం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చు," అని డిప్యూటీ మేయర్ పేర్కొన్నారు.



# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**కుషాయిగూడ ఇన్‌స్పెక్టర్ సూచన**

**హైదరాబాద్, (నినాదం):** సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కుషాయిగూడ ఇన్‌స్పెక్టర్ భాస్కర్ రెడ్డి సూచించారు. హైదరాబాద్ చర్లపల్లి డివిజన్ పరిధిలోని చక్రీపురం సంక్షేమ సంఘం, కుషాయిగూడ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో కాలనీవాసులకు సైబర్ నేరాలపై శుక్రవారం నాడు అవగాహన కల్పించారు.




NINADAM CINEMA



### నువ్వుంటే చాలే..

# ఎక్కేసిందిగా..

ఉస్తాద్ రామ్ పోతినేని హీరోగా మహేష్ బాబు పి డైరెక్షన్ లో వస్తున్న సినిమా ఆంధ్రా కింగ్ తాలూకా. మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమాకు వివేక్ అండ్ మెర్విన్ మ్యూజిక్ అందిస్తున్నారు. సినిమాలో రామ్ సరసన భాగ్య శ్రీ బోర్స్ హీరోయిన్ గా నటిస్తుంది. ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ సాంగ్ ఆ నువ్వుంటే చాలే రిలీజైంది. ఆంధ్రా కింగ్ తాలూకా బయోపిక్ ఆఫ్ ఏ ఫ్యాన్ అంటూ ఒక క్రేజీ లవ్ స్టోరీ తో వస్తున్నాడు రామ్. ఈ సినిమాలో ఫస్ట్ సాంగ్ గా నువ్వుంటే చాలేని రిలీజ్ చేశారు. యూత్ ఆడియన్స్ హృదయాలను మెలిపెట్టేలా నువ్వుంటే చాలే అంటూ ప్రేయసి కోసం ప్రేమికుడు పాడే పాటే ఇది. వివేక్, మెర్విన్ అద్భుతమైన మెడీగా ఈ సాంగ్ ఇచ్చారు. ఐతే ఈ సాంగ్ కి రెండు క్రేజీ థింగ్స్ ఏంటంటే ఈ సాంగ్ కు లిరిక్స్ ని హీరో రామ్ ఇచ్చాడు. రామ్ లో ఇంత మంచి రైటర్ ఉన్నాడా అనిపించేలా ఈ సాంగ్ ఉంది. ఇక ఈ సాంగ్ ని కోలీవుడ్ సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుద్ రవిచందర్ ఆలపించాడు. తన కంపోజింగ్ లోనే కాదు వేరే వాళ్ల కంపోజిషన్ లో కూడా అనిరుద్ పాటలు పాడతాడు. ఈ క్రమంలో రామ్ కోసం ఆంధ్రా కింగ్ తాలూకా లో నువ్వుంటే చాలే సాంగ్ పాడారు. రామ్ లిరిక్స్, అనిరుద్ వోకల్స్ ఒక సాంగ్ కి ఇంతకన్నా ఏం కావాలి అనిపించేలా చేశారు. ఒక మంచి ఫీల్ గుడ్ సాంగ్ గా.. ప్రేమికుల హృదయాలను మెప్పించేలా ఈ సాంగ్ ఉంది. ఇక సాంగ్ లో రిలీజ్ చేసిన కొన్ని క్లిప్స్ చూస్తుంటే రామ్, భాగ్య శ్రీ జోడీ కూడా అదిరిపోయేలా ఉంది. ఆంధ్రా కింగ్ తాలూకా సినిమా ఒక లవ్ స్టోరీగా వస్తుంది. ఈ సినిమా విషయంలో రామ్ ఫ్యాన్స్ చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నారు. ఐతే మొదటి సాంగ్ గా వచ్చిన నువ్వుంటే చాలే వింటే సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. త్వరలో రిలీజ్ కాబోతున్న ఈ సినిమా రామ్ కి కచ్చితంగా సూపర్ హిట్ ఇచ్చేలా ఉంది. రామ్, భాగ్య శ్రీ కెమిస్ట్రీ సినిమాకు హైలెట్ అయ్యేలా ఉండగా వివేక్, మెర్విన్ మ్యూజిక్ కూడా సినిమాను నెక్స్ట్ లెవెల్ కి తీసుకెళ్లేలా ఉంది.




# సప్తలోకాలను దాటుకుంటూ పోయాం

చిరంజీవి కథానాయకుడిగా వశిష్ఠ దర్శకత్వంలో రూపొందుతున్న సోషియో ఫాంటసీ ఫిల్మ్ విశ్వంభర సినిమా స్టోరీపై ఇప్పటికే ఎన్నోసార్లు రూమర్స్ వచ్చాయి. తాజాగా వాటికి చెక్ పెడుతూ దర్శకుడు వశిష్ఠ దీని స్టోరీ లైన్ చెప్పేశారు. మనకు మొత్తం 14 లోకాలు ఉన్నాయి. పైన7, కింద7 ఉంటాయి. ఇప్పటి వరకూ ఈ 14 లోకాలను ఎవరికి తోచినవిధంగా వాళ్లు చూపించారు. యమలోకం, స్వర్గ, పాతాళ లోకం.. ఇలా అన్నిటినీ చూశాం. విశ్వంభరలో నేను వీటన్నిటినీ దాటి పైకి వెళ్లా. బ్రహ్మదేవుడు ఉండే సత్యలోకాన్ని ఇందులో చూపించా. ఈ 14 లోకాలకు అదే బేస్. హీరో డైరెక్ట్‌గా ఆ లోకానికి ఎలా వెళ్తాడు? హీరోయిన్‌ను ఎలా తిరిగి తెచ్చుకుంటాడు? 'అనేదే ఈ సినిమా కథ అని దర్శకుడు వివరించారు. ప్రస్తుతం ఈ విషయాన్ని చిరు అభిమానులతో పాటు సినీ ప్రియులు షేర్ చేస్తున్నారు. వాస్తవ ప్రపంచాన్ని తలపించేలా సెట్స్ వేసినట్లు గతంలోనే దర్శకుడు ఓ సందర్భంలో చెప్పారు. ఇప్పుడు కథను వివరించారు. దీంతో ఈ సినిమా విడుదల కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. ప్రపంచంలోనే టాప్ వీఎఫ్ఎక్స్ కంపెనీలు దీనికోసం పనిచేస్తున్నాయి. ప్రపంచస్థాయి విజువల్ ఎఫెక్ట్స్ అందించాలన్నదే తపనతో పనిచేస్తున్నట్లు- వశిష్ఠ ఇప్పటికే తెలిపారు. వీఎఫ్ఎక్స్ సాయంతో సరికొత్త ప్రపంచాన్ని వెండితెరపై ఆవిష్కరించామని చిరంజీవిని ఇప్పటి వరకూ చూడని పాత్రలో చూస్తారని అన్నారు. పాన్ ఇండియా స్థాయిలో రానున్న ఈ సినిమాలో చిరంజీవి సరసన త్రిష, ఆషికా నటిస్తున్న విషయం తెలిసిందే. అయితే వీరిద్దరితో పాటు- నాగిని సీరియల్‌తో ఆకట్టుకున్న నటి మౌనీరాయ్‌తోనూ చిరు స్టెపులు వేయనున్నట్లు సమాచారం. చిరంజీవి సూపర్ హిట్ సినిమా 'ఖైదీ'లోని రగులుతోంది మొగలిపొద.. పాట రీమేక్‌కు నాగినితో కలిసి చిరు మరోసారి మెస్మరైజ్ చేయనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ విషయంపై అధికారిక ప్రకటన కోసం ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు.



### 8న విడుదలవుతున్న

# బకాసుర రెస్టారెంట్

తెలుగు సినీ ప్రియులకు ఈ ఆగస్టు 8న 'బకాసుర రెస్టారెంట్' పేరుతో ఓ ప్రత్యేక విందు సిద్ధమవుతోంది. ఈ సినిమా చూసిన ప్రతి ఒక్కరికీ మంచి విందు భోజనం ఆరగించిన అనుభూతి కలుగుతుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. తన నటన, డైలాగ్ డెలివరీతో ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు పొందిన క్యారెక్టర్ ఆర్టిస్ట్, కమెడియన్ ప్రవీణ్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న ఈ చిత్రంలో వైవా హర్ష – టైటిల్ రోల్‌లో నటిస్తున్నారు. కృష్ణభగవాన్, షైనింగ్ ఫణి (బమ్‌చిక్ బంటి), కేజీఎఫ్ గరుడ రామ్, శ్రీకాంత్ అయ్యంగార్, ఉప్పెన జయకృష్ణ, వివేక్ దండు, అమర్, రామ్‌పటాస్, రమ్య ప్రియ, ప్రాచీ ఠాకూర్, జబర్దస్త్ అప్పారావు తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

### రామాయణంలో

# సీతగా సాయిపల్లవి

**గ్లామర్ పాత్రలకు దూరంగా ఉన్నందునే ఎంపిక**



భారతీయ పురాణేతిహాసం రామాయణం దశాబ్దాలుగా ఇటు వెండితెరపై, అటు బుల్లితెరపై ప్రేక్షకుల్ని అలరిస్తూనే ఉంది. ఇప్పటికే తెలుగుతో పాటు– వివిధ భారతీయ భాషల్లో రామాయణగాథ పలుమార్లు దృశ్యమానం అయిన విషయం తెలిసిందే. తాజాగా నితేశ్ తివారీ దర్శకత్వంలో 'రామాయణ' పేరుతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ చిత్రంలో సీతారాముల పాత్రల్లో సాయిపల్లవి, రణబీర్‌కపూర్ నటిస్తున్నారు. రావణాసురుడిగా కన్నడ అగ్ర నటుడు యష్ కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని రెండు భాగాలుగా తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే తొలిభాగానికి సంబంధించిన యాభైశాతం చిత్రీకరణ పూర్తయింది. పౌరాణిక ఇతిహాసాన్ని అత్యాధునిక టె–క్నాలజీతో తెరపైకి తీసుకురాబోతున్నారు మేకర్స్. 2026 దీపావళి కానుకగా తొలి పార్ట్ విడుదల చేయనున్నారు. ఇండియన్ సినిమా హిస్టరీలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ 'రామాయణ' ఇప్పటికే అన్ని వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ పౌరాణిక చిత్రంలోని పాత్రల ఎంపిక, –టె–క్నికల్ టీ–మ్, విజన్ అన్ని కలిపి గ్రాండ్ లెవల్లో రూపొందుతోంది. ఇప్పటికే రిలీజ్ అయిన చిన్న గ్లింప్స్ సినిమాపై భారీ అంచనాలను క్రియేట్ చేశాయి. ఇటీ–వల చిత్ర యూనిట్ కీలక విషయాలు వెల్లడిరచింది. ఇందులో ముఖ్యంగా రణ్‌బీర్ కపూర్ మరియు సాయిపల్లవి ఎంపికపై ఆసక్తికర విషయాలు తెలియజేశారు. రణ్‌బీర్‌ను రాముడిగా తీసుకోవడం వెనుక కారణం ఆయనలో ఉన్న అద్భుత నటనా నైపుణ్యం, సహజమైన ప్రశాంతత, ఆత్మవిశ్వాసం. రాముడి పాత్రక ఆయన సరిపోయాడని మేకర్స్ తెలిపారు. సాయిపల్లవిని సీతాదేవిగా ఎంపిక చేయడం వెనుక కారణం ఏంటంటే ఆమె గ్లామర్ పాత్రలకి దూరంగా ఉండటం, అందం కోసం ఎలాంటి సర్జరీలు చేయించుకోకపోవడం వంటి కారణాలే ప్రధానమని చెప్పారు. కృత్రిమ అందంకన్నా సహజత్వమే పెద్దదని, ఆమె రూపం ఆ పాత్రను నమ్మదగినదిగా చేస్తుందని పేర్కొన్నారు. రెండు పార్ట్‌లుగా రూపొందుతున్న రామాయణ మొదటి భాగం 2026లో దీపావళి సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. 'రామాయణ' కోసం దేశం మొత్తం ఎదురు చూస్తోంది. పాత్రల ఎంపిక, కథా నిర్మాణం, టెక్నికల్ డిపార్ట్‌మెంట్ పై భారీ నమ్మకం నెలకొంది.

### గ్రామీణ నేపథ్యంతో వచ్చిన... కొత్తపల్లిలో ఒకప్పుడు మూవీ

అప్పుడప్పుడూ పరిమిత వ్యయంతో రూపొందుతున్న సినిమాలూ విడుదలై అదృష్టాన్ని పరీక్షించుకుంటూ ఉంటాయి. వినూత్నమైన కథలే వీటి బలం. ఆ తరహాలో పరిమిత వ్యయంతో రూపొందిన సినిమానే 'కొత్తపల్లిలో ఒకప్పుడు'. 'కేరాఫ్ కంచరపాలెం', 'ఉమా మహేశ్వర ఉగ్రరూపస్య' సినిమాల నిర్మాణం వెనక ఉన్న ప్రవీణ పరుచూరి... మెగాఫోన్ చేతపట్టి ఈ సినిమాని తెరకెక్కించారు. రామకృష్ణ (మనోజ్ చం) ఇంటర్ వరకూ చదువుకున్న కుర్రాడు. కొత్తపల్లిలో అందరికీ వడ్డీలకు అప్పులు ఇచ్చే అప్పన్న (రవీంద్ర విజయ్) దగ్గర సహాయకుడిగా పనిచేస్తుంటాడు. ప్రత్యేకంగా రికార్డింగ్ డాన్స్ స్టూడియో కూడా ఉంటుంది. ఊరి పెద్ద అయిన రెడ్డి (బెనర్జీ) మనవరాలు సావిత్రి (మౌని) అంటే రామకృష్ణకు ఇష్టం. తన ప్రేమకి సాయం చేయాలని... తామిద్దరినీ కలపాలని సావిత్రి స్నేహితురాలైన అందం అలియాస్ ఆదిలక్ష్మి (ఉషా బోనె)ని కోరతాడు. ఆ విషయం గురించే ఊళ్లోని గడ్డి వాము దగ్గర కలిసి మాట్లాడుతుండగా కథ అడ్డం తిరుగుతుంది. రామకృష్ణకీ, అందంకీ మధ్య సంబంధం ఉందని, ఇద్దరికీ పెళ్లి చేయాలని పంచాయతీ తీర్మానం చేస్తుంది.




అందంతో పెళ్లికి ఏమాత్రం ఇష్టపడని రామకృష్ణ ఏం చేశాడు? తాను ప్రేమించింది సావిత్రినని చెప్పాడా, లేదా? రామకృష్ణకి ఈ విషయంలో సాయం చేసేందుకు వచ్చిన వ్యక్తి ఎవరు? వడ్డీలకి అప్పులు ఇస్తూ జలగలా పీల్చిన అప్పన్న ఊరి జనాలకి దేవుడు ఎలా అయ్యాడు? తదితర విషయాలు తెలియాల సమాహారంగా కథ నడుస్తుంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741